RNI No. APTEL/2008/23088

తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:159 FRIDAY,NOVEMBER 20,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :159 శుక్రవారం, నవంబర్ 20, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

గొప్ప రోడ్లే దేశాలను ధనిక దేశాలుగా మారుస్తాయి..
రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం సహకరించాలి సీఎం రేవంత్ రెడ్డి



తెలంగాణ పత్రిక ప్రతినిధి దేశంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆందోళన వ్యక్తం చేశారు. ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ ప్రారంభ కార్యక్రమంలో ఈ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో రహదారులతో పాటు ఇతర మౌలిక వసతులకు ప్రాధాన్యం ఇస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. 2047 వరకు రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఎకనామీగా చేయాలని ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు. హైదరాబాద్ హెచ్ఐసీసీలో ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ సదస్సును కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రారంభించారు. 'కనెక్టింగ్ రోడ్స్ క్రియేటింగ్ టుమారో' ఇతివృత్తంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. డిసెంబరు 7, 8, 9 తేదీల్లో ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నామని సీఎం పేర్కొన్నారు.

- మిగతా2లో



స్వరం మారుతున్నది..
ఆ గులాబీ రాజకీయ స్వరం మారుతున్నది

అధికార పక్షంపై కేటీఆర్ మాటల తూటాలు, వ్యూహాత్మక అడుగులు.. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయామే లక్ష్యంగా తెలంగాణ భవన్‌లో చేరికలు..

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్

రాష్ట్ర రాజకీయాల్లో తిరిగి పట్టు సాధించేందుకు, రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని విజయ తీరాలకు చేర్చేందుకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అనుసరిస్తున్న తాజా వ్యూహాలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. మూడేళ్ల కాంగ్రెస్ పాలన వైఫల్యాలను ఎండగడుతూ, క్షేత్ర స్థాయిలో పార్టీని బలోపేతం చేసే దిశగా ఆయన అడుగులు వేస్తున్నారు.

- మిగతా2లో



కరెంట్ బిల్లుల గందరగోళానికి చెక్..
స్మార్ట్' బాటలో విద్యుత్ శాఖ..!

జీడిమెట్లలో విజయవంతమైన పైలట్ ప్రాజెక్ట్..
ఆన్‌లైన్‌లోనే రీడింగ్, నేరుగా ఫోన్‌కే బిల్లులు..

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్

ప్రతిరోజూ ఇంట్లో లైట్లు, ఫ్యాన్లు, వాషింగ్ మెషిన్, హీటర్, బోరు మోటారు ఇలా ఏది నడవాలన్నా కరెంట్ తప్పనిసరి. అయితే, మనం రోజుకు ఎంత విద్యుత్ వాడుతున్నామనే లెక్క సాధారణంగా ఎవరికీ తెలియదు. ఒక నెలలో బిల్లు ఎక్కువగా రావడం, మరో నెలలో తక్కువగా రావడంతో వినియోగదారుల్లో ఎన్నో అనుమానాలు తలెత్తుతుంటాయి. ఈ సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కారంగా దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ

- మిగతా2లో

కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం చేసింది బీఆర్ఎస్.
టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్..



- మేం అధికారంలోకి వచ్చిన తర్వాతే టన్నెల్ పనులు మొదలుపెట్టాం - ఇబ్బడిముబ్బడిగా అప్పులు తెచ్చి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారు.

తెలంగాణ పత్రిక ప్రతినిధి

కృష్ణా నదీ జలాల విషయంలో తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం చేసింది గత బీఆర్ఎస్ ప్రభుత్వమే నని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తీవ్రస్థాయిలో విమర్శించారు.

- మిగతా2లో

బీఆర్ఎస్ కంచుకోటలో సీఎం రేవంత్ పంజా..
సిద్దిపేట వేదికగా తీవ్ర విమర్శలు..!

2029 నాటికి హరీశ్‌రావు కారు దిగడం ఖాయం.. బీజేపీతో టచ్‌లో ఉన్నారంటూ ముఖ్యమంత్రి సంచలన ఆరోపణలు..



తెలంగాణ పత్రిక ప్రతినిధి సిద్దిపేట జిల్లా మాజీ మంత్రి హరీశ్‌రావు సొంత ఇలాకా సిద్దిపేట గడ్డపై నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ అగ్రనేతలపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.

- మిగతా2లో



17 వేల అండాలను కాపాడండి.. 51 మందికి సర్కారు ఆస్పత్రిలో చికిత్స అందించండి: హైకోర్టు ఆదేశం..

అక్రమ అండాల సేకరణ ముఠా వ్యవహారంలో హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. రోగుల చికిత్సకు ఆటంకం కలగకుండా, నిల్వ ఉన్న అండాలను కాపాడాలని ఆదేశించింది..

తెలంగాణ పత్రిక ప్రతినిధి

డబ్బు ఆశచూపి మహిళల నుంచి అక్రమంగా అండాలు సేకరిస్తున్న ముఠా వెనుక మరో భారీ దందా వెలుగులోకి వచ్చింది. ఇతర రాష్ట్రాల నుంచి మహిళలను తీసుకొచ్చి అండాలు సేకరించడమే కాకుండా, వాటిని ఉపయోగించి సంతానం లేని దంపతులకు అక్రమంగా ఐవీఎఫ్ చికిత్స నిర్వహిస్తున్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఇందుకో సం దంపతుల నుంచి భారీగా డబ్బులు వసూలు చేసినట్లు గుర్తించారు.

2లో

చలికాలం తగు జాగ్రత్తలు తీసుకుంటేనే ఆరోగ్యం

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్:

రాష్ట్రవ్యాప్తంగా రోజురోజుకూ చలి తీవ్రత పెరుగుతోంది. ఎల్?నినో ప్రభావం ఉన్నప్పటికీ రాత్రిపూట ఉష్ణోగ్రతలు క్రమంగా పడిపోతున్నాయి. రానున్న రోజుల్లో చలి మరింత ముప్పేపే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. ఈ నేపథ్యంలో శ్వాసకోశ వ్యాధులు, అలర్జీలు, చర్మ సంబంధిత రుగ్మతలు ప్రబలే ప్రమాదముంది. ముఖ్యంగా వృద్ధులు, చిన్న పిల్లలపై చలి ప్రభావం అధికంగా ఉంటుందని, జలుబు, దగ్గు, గొంతు నొప్పి, ఫ్లూ జ్వరం వంటి సమస్యలు చుట్టుముట్టే అవకాశం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.ఇప్పటికే ఆస్తమా, సీవోడీపీ, అలర్జీలు, న్యుమోనియా వంటి దీర్ఘకాలిక సమస్యలతో బాధపడేవారికి ఈ కాలం మరింత ఇబ్బందికరంగా మారుతుంది. ఉస్మానియా, గాంధీ, నిలోఫర్, ఫీవర్

2లో

అక్రమ మ్యుటేషన్ల నెట్‌వర్క్‌పై సీఐడీ ఉక్కుపాదం..
ఇప్పటికే 9 మంది అరెస్ట్..?

2 మరిన్ని అక్రమాలపై సీఐడీకి రెవెన్యూ అధికారుల ఫిర్యాదులు

రాష్ట్రవ్యాప్తంగా దర్యాప్తును వేగవంతం చేసిన అధికారులు



అడుగంటుతున్న మంజీరా.. మరో రెండు నెలల వరకే నీరు.! మిషన్ భగీరథకు తాగునీటి గండం..?



తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్

మంజీరా నదిలో నీటి నిల్వలు వేగంగా అడుగంటుతుండటంతో మిషన్ భగీరథ పథకానికి తాగునీటి కష్టాలు పొంచి ఉన్నాయి. ప్రస్తుతం నవంబర్ నెలలోనే జలాశయాల్లో నీటిమట్టం తగ్గుముఖం పట్టగా, మరో రెండు నెలలు

2లో

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్

స్వరం మారుతున్నది.. ఆ గులాబీ రాజకీయ స్వరం మారుతున్నది

రాష్ట్ర రాజకీయాల్లో తిరిగి పట్టు సాధించేందుకు, రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని విజయతీరాలకు చేర్చేందుకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అనుసరిస్తున్న తాజా వ్యూహాలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. మూడేళ్ల కాంగ్రెస్ పాలన వైఫల్యాలను ఎండగడుతూ, క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసే దిశగా ఆయన అడుగులు వేస్తున్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో భూపాలపల్లి నియోజకవర్గ చేరికల సభ మరియు మీడియా సమావేశంలో కేటీఆర్ చేసిన ప్రసంగంతో గులాబీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. మళ్లీ అధికారంలోకి రావడమే ఏకైక లక్ష్యంగా పార్టీ అడుగులు వేస్తోందని, ఇందుకు అనుగుణంగానే బీఆర్ఎస్ రాజకీయ స్వరంలో స్పష్టమైన మార్పు కనిపిస్తోందని ఆ పార్టీ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

అధికార పక్షంపై కేటీఆర్ మాటల తూటాలు

ప్రభుత్వ విధానాలను ఎండగట్టడంలో కేటీఆర్ తన విమర్శలకు మరింత పదును పెట్టారు. మరో పది రోజులు గడిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సరిగ్గా మూడేళ్లు పూర్తవుతుందని గుర్తుచేస్తూ, రాష్ట్రంలో పరిస్థితి అధ్వాన్నంగా మారిందని ఆరోపించారు. అధికార పార్టీలో ఇరవై శాతం కమీషన్ ఇవ్వనిదే పనులు జరగడం లేదని స్వయంగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలే బహిరంగంగా చెబుతున్నారని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వ్యాఖ్యలను ఆయన ప్రస్తావించారు. ప్రభుత్వం అభివృద్ధి పనులకు నిధులు ఇవ్వకపోవడంతో కాంగ్రెస్ ఎమ్మెల్యేలే ప్రపంచ బ్యాంకుకు అర్జీలు పెట్టుకునే దుస్థితి వచ్చిందని ఎద్దేవా చేశారు. డబ్బులు పంచితే ప్రజలు మళ్లీ తమకే ఓటు వేస్తారనే భ్రమలో కాంగ్రెస్ నేతలు ఉన్నారని, మళ్లీ రాష్ట్రంలో గులాబీ జెండా ఎగురుతుందని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి రాగానే కాంగ్రెస్ నాయకులు తిన్న అవినీతి సొమ్మును కక్కిస్తామని, ఎవరినీ వదిలిపెట్టబోమని హెచ్చరించారు.

మేడిగడ్డ కుట్ర, సాగునీటి హక్కులపై నిలదీత:

గత ఎన్నికలకు ముందు కేసీఆర్‌ను బద్నామ్ చేయాలనే కుట్రతోనే కాంగ్రెస్ నేతలు మేడిగడ్డ బ్యారేజీని బాంబులు పెట్టి పేల్చారని కేటీఆర్ సంచలన ఆరోపణ చేశారు. బీజేపీ కూడా కాంగ్రెస్‌తో చేతులు కలిపి, సరైన పర్యవేక్షణ లేకుండానే ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చి డ్రామాలాడిందని విమర్శించారు. నాలుగు వేల కోట్ల రూపాయలతో నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీకి ప్రభుత్వంపై పైసా భారం లేకుండా ఉచితంగా మరమ్మతులు చేస్తామని నిర్మాణ సంస్థ ముందుకు వచ్చినా ప్రభుత్వం పట్టించుకోలేదని అన్నారు. ఇప్పుడు మరమ్మతుల పేరుతో నాలుగు వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దోచుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే పెన్షన్‌ను నాలుగు వేల రూపాయలకు పెంచుతామని హామీ ఇచ్చిన కాంగ్రెస్, మూడేళ్లు కావస్తున్నా ఆ హామీని నిలబెట్టుకోలేదని నిలదీశారు. కృష్ణా నదీ జలాలు, నాగార్జున సాగర్ నీటిని ఆంధ్రప్రదేశ్ అక్రమంగా తరలించుకుపోతుంటే తెలంగాణ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని, రాష్ట్ర సాగునీటి హక్కులను కాపాడటంలో విఫలమైందని మండిపడ్డారు.

ఢిల్లీ పార్టీలకు గులాములు.. తెలంగాణ ఆత్మగౌరవమే ఎజెండా:

కాంగ్రెస్, బీజేపీ నాయకులు తెలంగాణ ప్రయోజనాల కోసం ప్రశ్నించకుండా ఢిల్లీ అధిష్ఠానాలకు బాడీగార్డుల్లా, గులాముల్లా వ్యవహరిస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. బీజేపీ నేత రామచంద్రరావు అమిత్ షా కాళ్లకు మొక్కడాన్ని ఆయన ఆక్షేపించారు. సామాన్యుడు వచ్చినా అధికారులంతా కలిసేలా సచివాలయం, కలెక్టరేట్లలో సౌకర్యాలు కల్పించిన నాయకుడు కేసీఆర్ అని గుర్తుచేశారు. కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో పునరాలోచన, పశ్చాత్తాపం, తిరుగుబాటు మొదలయ్యాయని, రాబోయే రోజుల్లో ప్రజలే టార్చ్‌లైట్లు వేసుకుని మరీ బీఆర్ఎస్ నేతలను వెతుక్కుంటూ వస్తారని వ్యాఖ్యానించారు. తాను ముఖ్యమంత్రి అభ్యర్థిని కాదని, బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే తిరిగి కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని కేటీఆర్ స్పష్టం చేయడం ద్వారా క్యాడర్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపారు. బీజేపీతో ఎలాంటి పొత్తు ఉండబోదని తేల్చిచెబుతూ, రాష్ట్రంలో పోటీ ప్రధానంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్యే ఉంటుందని పేర్కొన్నారు.

తెలంగాణ భవన్‌కు క్యూ.. జోరందుకున్న చేరికలు:

పార్టీలో చేరికలు మళ్లీ ఊపందుకోవడం బీఆర్ఎస్ శ్రేణుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతోంది. జయశంకర్ భూపాలపల్లి నియోజకవర్గంతో పాటు ఆదిలాబాద్, దేవరకొండ తదితర ప్రాంతాల నుంచి కాంగ్రెస్, బీజేపీలకు చెందిన పలువురు స్థానిక నేతలు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. క్షేత్రస్థాయిలో మారుతున్న సమీకరణాలకు ఈ చేరికలే నిదర్శనమని, పార్టీలో చేరిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని కేటీఆర్ భరోసా ఇచ్చారు.

ప్రత్యర్థి పార్టీల కౌంటర్ విశ్లేషణ:

అయితే, కేటీఆర్ విమర్శలు, బీఆర్ఎస్ చేరికలపై అధికార కాంగ్రెస్ సహా ఇతర ప్రత్యర్థి పార్టీలు తీవ్రంగా స్పందిస్తున్నాయి. నాగార్జున సాగర్ నీటి మళ్లింపు అంశంపై తాము ఇప్పటికే కృష్ణా నదీ యాజమాన్య బోర్డుకు ఫిర్యాదు చేసి పనులను అడ్డుకున్నామని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతిని కప్పిపుచ్చుకునేందుకే కేటీఆర్ నిరాధార ఆరోపణలు చేస్తున్నారని, కేవలం మాటల దాడితో, స్థానిక స్థాయి చేరికలతో ప్రజల విశ్వాసాన్ని తిరిగి పొందడం సాధ్యం కాదని అధికార వర్గ నేతలు విమర్శిస్తున్నారు. పార్టీ ఉనికిని కాపాడుకునేందుకే బీఆర్ఎస్ నేతలు హడావుడి చేస్తున్నారని ప్రత్యర్థులు వ్యాఖ్యానిస్తుండగా, క్షేత్రస్థాయిలో ఈ వ్యూహాలు ఎంతవరకు ఫలితాలనిస్తాయో రాబోయే ఎన్నికలే తేల్చనున్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

కరెంట్ బిల్లుల గందరగోళానికి చెక్.. స్మార్ట్' బాటలో విద్యుత్ శాఖ..!

ప్రతిరోజూ ఇంట్లో లైట్లు, ఫ్యాన్లు, వాషింగ్ మెషిన్, హీటర్, బోరు మోటారు ఇలా ఏది నడవాలన్నా కరెంట్ తప్పనిసరి. అయితే, మనం రోజుకు ఎంత విద్యుత్ వాడుతున్నామనే లెక్క సాధారణంగా ఎవరికీ తెలియదు. ఒక నెలలో బిల్లు ఎక్కువగా రావడం, మరో నెలలో తక్కువగా రావడంతో వినియోగదారుల్లో ఎన్నో అనుమానాలు తలెత్తుతుంటాయి. ఈ సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కారంగా దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎస్పీడీసీఎల్) 'స్మార్ట్ గ్రిడ్' ప్రాజెక్టును ప్రయోగాత్మకంగా అమలు చేస్తోంది.

రూ. 41.82 కోట్లతో పైలట్ ప్రాజెక్ట్:

వినియోగదారులకు పారదర్శకమైన, నాణ్యమైన విద్యుత్ సేవలు అందించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం స్మార్ట్ గ్రిడ్ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా రాష్ట్రానికి రూ. 41.82 కోట్లు మంజూరు చేసింది. ఈసీఐఎల్ (జుజ×ూ) సంస్థతో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు ఎస్పీడీసీఎల్ పనులు చేపట్టి, 2019 నుంచి హైదరాబాద్‌లోని జీడిమెట్ల పరిధిలో దీనిని ప్రయోగాత్మకంగా అమలు చేస్తోంది. ప్రస్తుతం ఇక్కడ 8,331 స్మార్ట్ మీటర్లు పూర్తిస్థాయిలో పనిచేస్తున్నాయి.

ఆటోమేటిక్ రీడింగ్.. నేరుగా ఫోన్‌కే బిల్లు:

సాధారణ మీటర్ల మాదిరిగా సిబ్బంది ఇంటికి వచ్చి రీడింగ్ తీయాల్సిన అవసరం స్మార్ట్ మీటర్లలో ఉండదు. విద్యుత్ వినియోగ వివరాలు ఆటోమేటిక్‌గా ఆన్‌లైన్ సర్వర్‌కు చేరుతాయి. దీనివల్ల మాన్యువల్ రీడింగ్‌లో జరిగే పొరపాట్లు, అంచనా బిల్లుల సమస్యలు పూర్తిగా తొలగిపోతాయి. ప్రతి నెలా మొదటి వారంలోనే 8,300కు పైగా సర్వీసులకు ఒకేసారి ఎస్ఎంఎస్ (గ్రామీ), ఈ-మెయిల్ ద్వారా బిల్లు వివరాలు అందుతాయి. ఈ బిల్లులు ఏడాది పాటు ఆన్‌లైన్‌లో పీడీఎఫ్ (గ్రాణభీ) రూపంలో అందుబాటులో ఉంటాయి.

ప్రత్యేక యాప్.. వినియోగదారుల హర్షం

వినియోగదారుల సౌకర్యార్థం అధికారులు ప్రత్యేక మొబైల్ యాప్‌ను కూడా అందుబాటులోకి తెచ్చారు. దీని ద్వారా రోజువారీగా ఎన్ని యూనిట్ల కరెంట్ ఖర్చవుతుందో ఎప్పటికప్పుడు చూసుకోవచ్చు. పాత విధానంలో బిల్లు కట్టడానికి ఆఫీసుల చుట్టూ తిరగాల్సి వచ్చేదని, ఇప్పుడు స్మార్ట్ మీటర్ల వల్ల బిల్లింగ్‌లో పారదర్శకత పెరిగిందని జీడిమెట్ల వినియోగదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాజెక్టుకు మంచి స్పందన రావడంతో త్వరలో దీనిని ఇతర ప్రాంతాలకు విస్తరించేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

బాక్స్ ఐటమ్ సాధారణ మీటర్ స్మార్ట్ మీటర్ తేడా ఏంటి?

రీడింగ్: సాధారణ మీటర్‌లో సిబ్బంది ఇంటికి వచ్చి రీడింగ్ తీయాలి. స్మార్ట్ మీటర్‌లో రీడింగ్ ఆటోమేటిక్‌గా ఆన్‌లైన్‌లో నమోదవుతుంది.
సమాచారం: సాధారణ మీటర్‌లో నెల ముగిసే వరకు ఎన్ని యూనిట్లు కాలుతున్నాయో తెలియదు. స్మార్ట్ మీటర్‌లో యాప్ ద్వారా ప్రతిరోజూ వినియోగాన్ని తెలుసుకోవచ్చు.
బిల్లింగ్: సాధారణ మీటర్‌లో అంచనా బిల్లుల సమస్య ఉంటుంది. స్మార్ట్ మీటర్‌లో కచ్చితమైన బిల్లు నేరుగా ఫోన్‌కు మెసేజ్ రూపంలో వస్తుంది.

17 వేల అండాలను కాపాడండి.. 51 మందికి సర్కారు ఆస్పత్రిలో చికిత్స అందించండి: హైకోర్టు ఆదేశం

డబ్బు ఆశచూపి మహిళల నుంచి అక్రమంగా అండాలు సేకరిస్తున్న ముఠా వెనుక మరో భారీ దందా వెలుగులోకి వచ్చింది. ఇతర రాష్ట్రాల నుంచి మహిళలను తీసుకొచ్చి అండాలు సేకరించడమే కాకుండా, వాటిని ఉపయోగించి సంతానం లేని దంపతులకు అక్రమంగా ఐవీఎఫ్ చికిత్స నిర్వహిస్తున్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఇందుకోసం దంపతుల నుంచి భారీగా డబ్బులు వసూలు చేసినట్లు గుర్తించారు. ఈ వ్యవహారంలో ఒయాసిస్ ఫెర్టిలిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గేదెల దుర్గ రావు, అమిత్ శర్మ కీలకంగా వ్యవహరించినట్లు పోలీసులు గుర్తించారు. మరోవైపు ఈ అక్రమ దందాలో మరికొన్ని ప్రముఖ ఐవీఎఫ్ కేంద్రాలు, వైద్యుల పాత్రపైనా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఈ కేసులో నిందితుల కస్టడీ విచారణలో భాగంగా కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఇతర రాష్ట్రాల మహిళలకు డబ్బు ఆశచూపి హైదరాబాద్‌కు తీసుకొచ్చి బేగంపేట, సరూర్‌నగర్ ప్రాంతాల్లోని హాస్టళ్లలో ఉంచుతున్నట్లు పోలీసులు గుర్తించారు. అనంతరం అండాశయాల నుంచి ఎక్కువ అండాలు విడుదలయ్యేలా హార్మోన్ ఇంజెక్షన్లు ఇచ్చి బంజారాహిల్స్‌లోని ఒయాసిస్ ఫెర్టిలిటీ కేంద్రానికి తరలిస్తున్నట్లు తేల్చారు. అక్కడి నుంచి వేర్వేరు ప్రాంతాల్లోని ఏఆర్టీ కేంద్రాలకు తీసుకెళ్లి అండాలు సేకరిస్తున్నట్లు గుర్తించారు. కొందరు మహిళల నుంచి పదేపదే అండాలు సేకరించినట్లు దర్యాప్తులో వెల్లడైంది.

ఐవీఎఫ్ ద్వారా భారీగా డబ్బు వసూలు

మరోవైపు ఈ అండాలను ఉపయోగించి తెలంగాణలోని వివిధ ప్రాంతాలకు చెందిన సంతానం లేని దంపతులకు అక్రమంగా ఐవీఎఫ్ ప్రక్రియ నిర్వహించి భారీగా డబ్బులు వసూలు చేసినట్లు తేలింది. ఇందుకోసం నాలుగు రాష్ట్రాల్లో తొమ్మిది మందితో నెట్‌వర్క్ ఏర్పాటు చేసుకొని మహిళలను తీసుకొచ్చిన వారికి అండాల సంఖ్య ఆధారంగా డబ్బులు చెల్లిస్తున్నట్లు గుర్తించారు. ఈ వ్యవహారంలో సద్గురు హెల్త్‌కేర్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన ఒయాసిస్ ఫెర్టిలిటీ కేంద్రాల పాత్ర కీలకంగా ఉన్నట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. ఈ వ్యవహారంలో సద్గురు హెల్త్‌కేర్ ఎండీ డాక్టర్ గేదెల దుర్గ రావుపై పోలీసులు నాలుగు కేసులు నమోదు చేశారు. మియాపూర్, జూబ్లీహిల్స్, మలక్‌పేట, మహంకాళి పోలీస్‌స్టేషన్లలో కేసులు నమోదుకాగా, ప్రస్తుతం ఆమె పరారీలో ఉన్నారు. మరోవైపు మియాపూర్‌లోని సద్గురు ఏఆర్టీ కేంద్రంలో 2026 జనవరి నుంచి అక్టోబరు వరకు 66 మంది మహిళల నుంచి అండాలు సేకరించినట్లు తనిఖీల్లో బయటపడింది. అయితే నిర్వాహకులు మాత్రం 47 మందికి సంబంధించిన రికార్డులే అందించారు. మిగిలిన రికార్డులు ధ్వంసం చేశారా అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. సరూర్‌నగర్ కేసులో హబ్సిగూడలోని పద్మజ ఫెర్టిలిటీ కేంద్రం నిర్వాహకురాలు డాక్టర్ పద్మజను కూడా నిందితురాలిగా చేర్చారు. ఈ కేంద్రంలోనూ అండాలు సేకరించినట్లు గుర్తించారు. నర్మద ఫెర్టిలిటీ కేంద్రం పేరు కూడా నిందితుల వాంగ్మూలాల్లో ప్రస్తావనకు వచ్చింది. ఇప్పటికే సద్గురు హెల్త్‌కేర్‌కు చెందిన పలు ఏఆర్టీ కేంద్రాల్లో తనిఖీలు చేసి రికార్డులు స్వాధీనం చేసుకున్న అధికారులు నకిలీ గుర్తింపు పత్రాలు, రికార్డుల తారుమారు అంశాలపైనా దృష్టిసారించారు.

ఫెర్టిలిటీ కేంద్రాల్లో ఉన్నవారి కోసం ప్రత్యేక కమిటీ

కృత్రిమ గర్భధారణ కోసం సద్గురు హెల్త్‌కేర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలోని ఒయాసిస్ ఫెర్టిలిటీ కేంద్రాల్లో ఉన్నవారి పర్యవేక్షణకు వైద్యులతో ఓ కమిటీని ఏర్పాటు చేయాలని వైద్య, కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్, జిల్లా వైద్యాధికారులకు బుధవారం హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కమిటీ పర్యవేక్షణలో ఆస్పత్రిలో ఉన్న 51 మందిని సమీపంలోని ప్రభుత్వ ఐవీఎఫ్ కేంద్రాలకు తరలించి చికిత్స కొనసాగించాలని ఆదేశించింది. అంతేగాకుండా అక్కడ నిల్వ చేసిన అండాల భద్రతకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించింది. అక్రమ అండాల సేకరణ కేసులో దర్యాప్తు పేరుతో డాక్టర్లను అక్రమంగా అదుపులోకి తీసుకొని ఆస్పత్రి విధుల్లో జోక్యం చేసుకోవడాన్ని సవాలు చేస్తూ హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని సద్గురు హెల్త్‌కేర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై జస్టిస్ ఎన్.వి. శ్రవణ్‌కుమార్ బుధవారం విచారణ చేపట్టారు. పిటిషనర్ తరఫు సీనియర్ న్యాయవాది డి. చంద్రశేఖర్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ అండాలకు సంబంధించి తాము కేవలం కస్టోడియన్లు మాత్రమేనని, అందులో తమకు ఎలాంటి పాత్రలేదన్నారు. అక్కడ 17,156 అండాలున్నాయని, వాటికి తగిన గ్యాస్‌ను సరఫరా చేస్తూ రక్షణ కల్పించాల్సి ఉందన్నారు. అంతేగాకుండా ప్రస్తుతం 51 మంది పిల్లల కోసం ఎదురుచూస్తున్నారని, ఇప్పటికే కొన్ని సైకిళ్లు పూర్తయ్యాయని, వాటిని కొనసాగించకపోతే వారు ఇబ్బందులెదుర్కొంటారన్నారు. డాక్టర్లను చికిత్స అందించడానికి అనుమతించాలని కోరారు. ప్రభుత్వ న్యాయవాది మహేశ్‌రాజే వాదనలు వినిపించారు. డాక్టర్లు అయినా వారు నిందితులేనని, దర్యాప్తును ఎదుర్కోవాల్సిందేనని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. నవంబరు 16న టాస్క్‌ఫోర్స్ పోలీసులు అండాలను నాశనం చేసినవారిని గుర్తించారన్నారని తెలిపారు. ఒయాసిస్ ఫెర్టిలిటీ పేరుతో నిర్వహిస్తున్న సంతాన సాఫల్య కేంద్రాలపై, సీపెట్ బ్యాంకు కార్యకలాపాలపై 8 కేసులు నమోదయ్యాయని కోర్టుకు తెలిపారు. ఫిర్యాదుల ఆధారంగా కేసు దర్యాప్తు కొనసాగుతోందని, ఈ దశలో ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు జారీచేయవద్దని విజ్ఞప్తి చేశారు. వాదనలను విన్న న్యాయమూర్తి నిపుణులతో కమిటీ ఏర్పాటు చేసి, ప్రస్తుతం ఫెర్టిలిటీ కేంద్రాల్లో ఉన్నవారిని ప్రభుత్వ ఆస్పత్రులకు తరలించి చికిత్స కొనసాగించాలని ఆదేశించారు. అండాల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని కమిటీకి సూచించారు. పోలీసుల దర్యాప్తునకు ఆస్పత్రి వర్గాలు, డాక్టర్లు సహకరించాలని ఆదేశించారు. పిటిషనర్ ఆరోపణలపై పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ విచారణను 2 వారాలకు వాయిదా వేసింది.

నమోదవుతున్న కేసులపై వివరణ ఇవ్వాలన్న హైకోర్టు

అండాల అక్రమ సేకరణకు సంబంధించి హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా వైద్యాధికారుల ఫిర్యాదు మేరకు డాక్టర్ గేదెల దుర్గ రావుపై వివిధ పోలీసు స్టేషన్లలో నమోదవుతున్న కేసులన్నింటినీ కలపడంపై వివరణ ఇవ్వాలంటూ ప్రభుత్వానికి హైకోర్టు బుధవారం నోటీసులు జారీ చేసింది. పలు పోలీసు స్టేషన్లలో నమోదవుతున్న కేసులను కలపాలని కోరుతూ డాక్టర్ గేదెల దుర్గ రావు దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ టి. మాధవీదేవి విచారణ చేపట్టారు. కౌంటర్లు దాఖలు చేయడానికి గడువు కావాలని ప్రభుత్వ న్యాయవాది మహేశ్‌రాజే కోరారు. ప్రతివాదులైన పోలీసు కమిషనర్లు, ఎస్‌హెచ్‌వోలకు, జిల్లా వైద్యాధికారులకు నోటీసులు జారీ చేస్తూ విచారణను ఈనెల 26కు వాయిదా వేశారు.

అడుగంటుతున్న మంజీరా.. మరో రెండు నెలల వరకే నీరు.! మిషన్ భగీరథకు తాగునీటి గండం

మంజీరా నదిలో నీటి నిల్వలు వేగంగా అడుగంటుతుండటంతో మిషన్ భగీరథ పథకానికి తాగునీటి కష్టాలు పొంచి ఉన్నాయి. ప్రస్తుతం నవంబర్ నెలలోనే జలాశయాల్లో నీటిమట్టం తగ్గుముఖం పట్టగా, మరో రెండు నెలలు అంటే జనవరి నాటికే నీటి నిల్వలు పూర్తిగా అడుగంటే ప్రమాదం ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది. రానున్న రోజుల్లో తాగునీటి సరఫరాపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని అధికార వర్గాలు అంచనా వేస్తున్నాయి. వర్షాకాలం ముగిసిన వెంటనే నీటి నిల్వలు వేగంగా తగ్గుతుండటంతో రాష్ట్రంలోని పలు నీటి సరఫరా వ్యవస్థల్లో పరిమిత నిల్వలే మిగిలాయి. ఉమ్మడి మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాల్లోని కీలక జలాశయాలు క్రమంగా డెడ్ స్టోరేజీ స్థాయికి చేరుకుంటున్నాయి. దీంతో హైదరాబాద్ సహా పరిసర ప్రాంతాలకు తాగునీటి సరఫరాపై ఆందోళన నెలకొంది. మిషన్ భగీరథ ద్వారా గ్రామీణ తెలంగాణలో సుమారు 2.1 కోట్ల మందికి, పట్టణ స్థానిక సంస్థల్లో 65 నుంచి 70 లక్షల మందికి తాగునీరు అందుతోంది. కృష్ణా, గోదావరి బేసిన్లలోని 36 జలాశయాలపై ఈ పథకం ఆధారపడి ఉంది. అయితే కొన్ని జలాశయాల్లోని నీరు జనవరి వరకు మాత్రమే సరిపోయే పరిస్థితి నెలకొంది. సింగూరు జలాశయంలో సాధారణ సరఫరాకు కేవలం 22 రోజులకు సరిపడా నీరే ఉందని అధికారిక గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. జలాశయాలు పూర్తిగా డెడ్ స్టోరేజీకి చేరితే ప్రత్యామ్నాయ నీటి వనరులను సమకూర్చుకోవడం కష్టతరమని అధికారులు భావిస్తున్నారు. చలికాలంలోనే నీటి నిల్వలు ఈ స్థాయిలో పడిపోతుండటంతో, జనవరి దాటితే నీటి ఎద్దడి మరింత తీవ్రమవుతుందని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఇబ్బందులు ఎక్కువగా ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే ముందస్తు ప్రణాళికతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం చేసింది బీఆర్ఎస్. టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

కృష్ణా నదీ జలాల విషయంలో తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం చేసింది గత బీఆర్ఎస్ ప్రభుత్వమేనని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తీవ్రస్థాయిలో విమర్శించారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పాలకులు కృష్ణా జలాల వాటాను కాపాడటంలో పూర్తిగా విఫలమయ్యారని ఆయన మండిపడ్డారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే నిలిచిపోయిన టన్నెల్ పనులను తిరిగి ప్రారంభించామని స్పష్టం చేశారు. పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ నేతలు ఇబ్బడిముబ్బడిగా అప్పులు తెచ్చి, తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు...

అక్రమ మ్యుటేషన్ల నెట్‌వర్క్‌పై సీఐడీ ఉక్కుపాదం.. ఇప్పటికే 9 మంది అరెస్ట్

రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపుతున్న అక్రమ భూ మ్యుటేషన్ల నెట్‌వర్క్‌పై నేర పరిశోధన విభాగం (సీఐడీ) విచారణను ముమ్మరం చేసింది. ఈ కుంభకోణంతో సంబంధం ఉన్నట్లు భావిస్తున్న 9 మంది నిందితులను అధికారులు ఇప్పటికే అరెస్ట్ చేశారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో అక్రమ పద్ధతుల్లో భూముల మ్యుటేషన్లు జరిగినట్లు గుర్తించిన రెవెన్యూ అధికారులు, ఈ వ్యవహారంపై సీఐడీకి మరిన్ని ఫిర్యాదులు అందజేశారు. ఈ ఫిర్యాదుల ఆధారంగా అక్రమ మ్యుటేషన్ల నెట్‌వర్క్ వెనుక ఉన్న సూత్రధారులను, వారికి సహకరించిన వారిని పట్టుకునేందుకు సీఐడీ బృందాలు లోతైన దర్యాప్తు కొనసాగిస్తున్నాయి..

చలికాలం తగు జాగ్రత్తలు తీసుకుంటేనే ఆరోగ్యం

రాష్ట్రవ్యాప్తంగా రోజురోజుకూ చలి తీవ్రత పెరుగుతోంది. ఎల్?నినో ప్రభావం ఉన్నప్పటికీ రాత్రిపూట ఉష్ణోగ్రతలు క్రమంగా పడిపోతున్నాయి. రానున్న రోజుల్లో చలి మరింత ముప్పేపే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. ఈ నేపథ్యంలో శ్వాసకోశ వ్యాధులు, అలర్జీలు, చర్మ సంబంధిత రుగ్మతలు ప్రబలే ప్రమాదముంది. ముఖ్యంగా వృద్ధులు, చిన్న పిల్లలపై చలి ప్రభావం అధికంగా ఉంటుందని, జలుబు, దగ్గు, గొంతు నొప్పి, ఫ్లూ జ్వరం వంటి సమస్యలు చుట్టుముట్టే అవకాశం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.ఇఇప్పటికే ఆస్తమా, సీవోడీపీ, అలర్జీలు, న్యుమోనియా వంటి దీర్ఘకాలిక సమస్యలతో బాధపడేవారికి ఈ కాలం మరింత ఇబ్బందికరంగా మారుతుంది. ఉస్మానియా, గాంధీ, నిలోఫర్, ఫీవర్ ఆసుపత్రులకు వస్తున్న రోగులలో చాలా మంది వైరల్ సంబంధిత సమస్యలతోనే వస్తున్నారు. అయితే, తగిన జాగ్రత్తలు పాటించడం ద్వారా ఈ వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చని ప్రభుత్వ వైద్యులు సూచిస్తున్నారు. చర్మ సంరక్షణ ఇలా.. శీతాకాలంలో పొడి చర్మం ప్రధాన సమస్యగా మారుతుంది. దీనివల్ల ఒంటిపై దురద, దద్దుర్లు, పుండ్లు ఏర్పడుతుంటాయి. పిల్లల నుంచి పెద్దల వరకు ఈ సమస్య సాధారణమే. కాళ్లు, చేతులకు ఆయిల్?తో కూడిన మాయిశ్చరైజర్లు లేదా వెన్నను ఉపయోగించాలి. ముఖానికి మాత్రం వాటర్? బేస్డ్? మాయిశ్చరైజర్‌లను వాడాలి. మరీ వేడిగా లేదా మరీ చల్లగా ఉండే నీటితో స్నానం చేయకూడదు. షుగర్, థైరాయిడ్ వంటి సమస్యలు ఉన్నవారికి చర్మ సమస్యలు వస్తే ఆలస్యం చేయకుండా వెంటనే చర్మ వైద్యులను సంప్రదించాలి.

ఉదయపు నడకకు స్వస్తి పలకాలి

ఎలాంటి రక్షణ లేకుండా చలిలో బయటకు వెళితే 'బెల్స్?పాల్సీ' వచ్చే ప్రమాదముంది. ముఖ్యంగా 50-60 ఏళ్లు పైబడిన వారు మరింత అప్రమత్తంగా ఉండాలి. చల్లని గాలి చెవుల ద్వారా ప్రవేశించి నాడులను ప్రభావితం చేయడం వల్ల ముఖం ఒక వైపునకు లాగేసినట్లు అయ్యే ప్రమాదం ఉంది. ఈ కాలంలో ఉదయం 5 నుంచి 7 గంటల మధ్య చలిలో నడవడం వంటి వ్యాయామాలను మానుకోవడమే ఉత్తమం.

పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ అవసరం

చల్లని వాతావరణం చిన్న పిల్లలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. జలుబు, దగ్గు, జ్వరం, గొంతునొప్పి, ఒళ్లు నొప్పులు వంటివి వేధిస్తాయి. ఒకవేళ 5 నుంచి 6 రోజుల తర్వాత కూడా జ్వరం తగ్గకపోవడం, ఆయాసం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఉంటే దానిని న్యుమోనియాగా భావించాలి. ఈ కాలంలో తక్కువ బరువు ఉన్న, నెలలు నిండని శిశువులలో 'హైపోథెర్మియా' (ఒళ్లు చల్లబడటం) ప్రధాన సమస్యగా మారుతుంది. కాబట్టి చంటి పిల్లలను ఎల్లప్పుడూ వెచ్చని వాతావరణంలో ఉంచాలని నిపుణులు సూచిస్తున్నారు.

వేడి వేడి ఆహారమే శ్రీరామరక్ష

శీతాకాలంలో ఆహారపు అలవాట్లలో తగిన మార్పులు చేసుకోవడం మంచ

తలకొండపల్లి మండల కేంద్రంలో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు





కల్వకుర్తి నవంబర్ 19 తెలంగాణ పత్రిక

తలకొండపల్లి మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగారావుపల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ప్రధాని,భారతరత్న ఇందిరా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి,పూలు చల్లి ఘనంగా నివాళులర్పించారు.ఆమె దేశానికి చేసిన సేవలను,దేశ అభివృద్ధికి,పేదల సంక్షేమానికి చేసిన కృషిని నాయకులు ఈ సందర్భంగా స్మరించుకున్నారు.అనంతరం మండల అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...ఇందిరా గాంధీ చూపిన ధైర్యం,నాయకత్వ పటిమ,దేశభక్తి నేటి యువతకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు.దేశ ఐక్యత,సమగ్రత కోసం ఆమె చేసిన త్యాగం ఎప్పటికీ మరువలేమని,పేదల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు,బ్యాంకుల జాతీయీకరణ,హరిత విప్లవం,గరీబీ హఠావో నినాదంతో పేదరిక నిర్మూలనకు చేసిన కృషి వంటి నిర్ణయాలు దేశాన్ని ముందుకు తీసుకెళ్లాయని పేర్కొన్నారు. మహిళా సాధికారతకు,దేశ రక్షణకు,అంతరిక్ష, శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధికి ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు.ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ కాంగ్రెస్ పార్టీ ప్రజాసేవలో కొనసాగుతుందని,ప్రతి కార్యకర్త ఇందిరా గాంధీ చూపిన మార్గంలో నడుస్తూ పేదలకు అండగా నిలవాలని తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు.ప్రజల సమస్యల పరిష్కారం కోసం,మండల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రముఖులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ సెల్ నాయకులు దోమ మోహన్ రెడ్డి,ఏఎంసీ డైరెక్టర్లు మిట్టపల్లి అంజయ్య గుప్తా,అజీమ్,సీనియర్ నాయకులు మిన్నాల డేవిడ్,మాజీ సర్పంచ్ బండి రఘుపతి,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డిగ్రీ కృష్ణ,సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్,పబ్బతి వెంకటయ్య, చెన్నకేశవులు, రాఘవేందర్, రాజేందర్ రమేష్, సంజీవ, శ్రీను, నరేష్, గణేష్ తదితరులు ఉన్నారు.

అఖండ జ్యోతిని విజయవంతం చేయాలి:ఈఓ లక్ష్మి ప్రసన్న

-అఖండ జ్యోతి ప్రచార రథం ప్రారంభం

పాలకుర్తి,నవంబర్ 19(తెలంగాణ పత్రిక):ం

కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీసోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ఈ నెల24న మంగళవారం నిర్వహించే అఖండజ్యోతి దర్శనం కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ ఈఓ భాగం లక్ష్మీ ప్రసన్న కోరారు. గురువారం దేవస్థానం ఆవరణంలో అఖండ జ్యోతి ప్రచార రథాన్ని అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. అనంతరం ఈఓ కార్యాలయంలో ఈఓ లక్ష్మీ ప్రసన్న మాట్లాడారు. శబరిమలై మకర జ్యోతిని పోలిన విధంగా క్షీరాద్రి శిఖరమైన పాలకుర్తి





శ్రీసోమేశ్వర క్షేత్రంలో దక్షిణ భారతదేశంలో మూడో అతిపెద్ద అఖండజ్యోతి దర్శనానికి వచ్చే భక్తు లకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఈవో తెలిపారు. అఖండ జ్యోతికి అవసరమైన నూనె, వత్తులు, కర్పూరాన్ని ప్రతీ ఇంటి నుంచి భక్తులు ప్రచార రథంలో అందజేయాలని తెలిపారు. ప్రచార రథాల ద్వారా ఉమ్మడి వరంగల్, నల్లగొండ జిల్లాలో అఖండ జ్యోతి విజయవంతం కోసం ప్రచారం నిర్వహిస్తున్నట్లు ఈవో ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో అర్చకులు డివిఆర్ శర్మ, మత్తగజం నాగరాజు, ఆలయ సిబ్బంది రాములు, రమేష్, భక్తులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా భరోసా

-ఆత్మకూరులో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం

-ఇంటింటికీ వెళ్లి పథకంపై అవగాహన కల్పించిన కాంగ్రెస్ నాయకులు

ఆత్మకూరు, నవంబర్ 19 (తెలంగాణ పత్రిక):

రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ఆత్మకూరు మండల కేంద్రంలో గురువారం ప్రారంభించారు. పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న వ్యక్తికి అనుకోని ప్రమాదం లేదా మరేదైనా దురదృష్టకర సంఘటన జరిగితే ఆ కుటుంబం ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులకు గురై దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటుంది. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలు ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ఆర్థికంగా కుంగిపోకుండా ఆదుకోవాలనే సదుద్దేశంతో రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల జీవిత బీమా సౌకర్యం కల్పించే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించారని కాంగ్రెస్ నాయకులు వివరించారు. ఈ సందర్భంగా ఆత్మకూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, సర్పంచులు, సమన్వయ కమిటీ సభ్యులు, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, వార్డు సభ్యులు, పీఏసీఎస్ చైర్మన్, డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రజలకు పథకం ఉద్దేశం, ప్రయోజనాలను వివరించారు. ప్రతి కుటుంబానికి జీవిత బీమా కల్పించడం ద్వారా ఆపద సమయంలో బాధిత కుటుంబానికి ఆర్థిక అండగా నిలవడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని తెలియజేస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రజల సంక్షేమం, పేద కుటుంబాల భవిష్యత్తుకు భరోసా కల్పించే దిశగా ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని అర్హులైన ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని నాయకులు కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో కృషి చేస్తున్నాయని తెలిపారు.





జిల్లా స్థాయి క్విజ్‌లో రాఘవ ప్రతిభ

-ప్రథమ స్థానంతో కళాశాలకు గుర్తింపు.. కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం

ఆత్మకూరు, నవంబర్ 19 (తెలంగాణ పత్రిక):

భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్విజ్ పోటీల్లో ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రథమ సంవత్సరం ఎంపీసీ విద్యార్థి పి. రాఘవ ప్రథమ స్థానాన్ని సాధించి ప్రతిభ చాటాడు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నాడు. గురువారం కళాశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కవిత, అధ్యాపక బృందం రాఘవను ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తే ఉన్నత విజయాలు సాధించవచ్చని అన్నారు. రాఘవ సాధించిన విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. విద్యార్థులను పోటీలకు ప్రోత్సహించి, ప్రత్యేక చొరవ చూపిన జంతుశాస్త్ర అధ్యాపకులు జి. మల్లయ్యను ఈ సందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.





ఫలించిన ప్రభుత్వ విప్ విజయరమణా రావు కృషి

-పెద్దపల్లి నియోజకవర్గానికి మరో రెండు నూతన సింగిల్ విండో సొసైటీలు..

-రైతన్నలకు మరింత మౌలిక సదుపాయాలు కల్పనే లక్ష్యంగా ప్రభుత్వ విప్..

పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 19 (తెలంగాణ పత్రిక)

పెద్దపల్లి నియోజకవర్గం ఓదెల మండలం పోత్కపల్లి సింగిల్ విండో పరిధిలో నూతనంగా కొలనూరు సింగిల్ విండో సొసైటీ పెద్దపల్లి మండలం అప్పన్నపేట ఁ పెద్దపల్లి సింగిల్ విండో సొసైటీల పరిధిలో తుర్కలమద్దికుంట నూతన సొసైటీగా ఏర్పడిందని ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్పొరేషన్ మెమో నంబర్ 8983 ద్వారా నూతన సింగిల్ విండో సొసైటీల ఏర్పాటుకు ఉత్తర్వులు జారీ చేసిందని రైతులకు మరింత సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేస్తుందని ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు స్పష్టం చేశారు. నూతన సింగిల్ విండో సొసైటీల ఏర్పాటుకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కి ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణ రావు పెద్దపల్లి నియోజకవర్గ రైతన్నల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.నూతన సింగిల్ విండో సొసైటీల కల్పనను కృషి చేసిన ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు కి నియోజకవర్గ రైతులు, ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు





ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తెలంగాణ రక్షణసేన మేనిఫెస్టో ప్రచారం

-ముకుందాపురంలో గడపగడపకు వెళ్లి పథకాలపై అవగాహన కల్పించిన సోడెం వెంకట్



తెలంగాణ పత్రిక దమ్మపేట, నవంబర్ 19

అశ్వారావుపేట నియోజకవర్గంలో తెలంగాణ రక్షణసేన మేనిఫెస్టోపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు విస్తృతంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా దమ్మపేట మండలంలోని ముకుందాపురం గ్రామంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ సోడెం వెంకట్ ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సోడెం వెంకట్ గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను నేరుగా కలుసుకున్నారు. వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ, విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయం, సామాజిక న్యాయం వంటి కీలక అంశాలపై మేనిఫెస్టోలో పొందుపరిచిన విధానాలను వివరించారు.

భూలక్ష్మి పథకంతో ప్రజలకు కలిగే ప్రయోజనాలు

మేనిఫెస్టోలో ప్రతిపాదించిన భూలక్ష్మి పథకం ద్వారా ప్రజలకు కలిగే ప్రయోజనాలను ప్రత్యేకంగా వివరించారు. అలాగే పంచజన్య పథకాల ప్రాధాన్యతను తెలియజేస్తూ, ప్రజల అవసరాలు, ఆకాంక్షలకు అనుగుణంగా రూపొందించిన అంశాలను వివరించారు.

ప్రతి ఇంటికీ మేనిఫెస్టోను చేరవేయడమే లక్ష్యం

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకోవడమే ఈ ప్రచార కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని సోడెం వెంకట్ తెలిపారు. మేనిఫెస్టోలోని అంశాలను ప్రతి కుటుంబానికి చేరవేసేలా నియోజకవర్గంలోని గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజల నుంచి వస్తున్న సూచనలు, అభిప్రాయాలను స్వీకరిస్తూ ప్రచారాన్ని ముందుకు తీసుకెళ్తున్నట్లు తెలిపారు.

తలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయానికి ప్రింటర్ బహూకరణ

-సొంత వ్యయంతో అందజేసిన పడకల్ సర్పంచ్ డోకూరి సునీతా ప్రభాకర్ రెడ్డి



కల్వకుర్తి నవంబర్ 19 తెలంగాణ పత్రిక

తలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయానికి పడకల్ గ్రామ సర్పంచ్ డోకిరి సునీతా ప్రభాకర్ రెడ్డి తమ సొంత వ్యయంతో దాదాపు రూ. 25 వేలు విలువ చేసే ప్రింటర్‌ను అందజేశారు.ఎంపీడీవో సీతారామమ్మకు ప్రింటర్‌ను అందజేసి, కార్యాలయ అవసరాలకు ఉపయోగపడాలని కోరారు.ఈ సందర్భంగా ఎంపీడీవో సీతారామమ్మ మాట్లాడుతూ, మండల పరిషత్ కార్యాలయంలో రోజువారీ పనులు, దరఖాస్తులు, రికార్డుల నిర్వహణకు ప్రింటర్ అవసరం ఎంతగానో ఉండేదని, సర్పంచ్ ముందుకు వచ్చి సొంత ఖర్చుతో అందజేయడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి ఈ ప్రింటర్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.మండల పరిషత్ కార్యాలయానికి వచ్చే ప్రజలకు, సిబ్బందికి ఇబ్బంది లేకుండా ఉండాలనే ఉద్దేశంతోనే తన సొంత వ్యయంతో ప్రింటర్ అందజేశానని, భవిష్యత్తులో కూడా మండల అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి తన వంతు సహకారం అందిస్తానని సర్పంచ్ డోకరి సునీత ప్రభాకర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్, వార్డు సభ్యులు జోగు విజయ్, బురిగల్ల రమేష్, ఎండి వాజీద్, నాయకులు జనిగే నరసింహ, చౌటి జగన్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభోత్సవం ఆహ్వానంలి

-రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం

కల్వకుర్తి నవంబర్ 19 తెలంగాణ పత్రిక



తలకొండపల్లి మండలంలోని పడకల్ గ్రామ పంచాయతీని పైలట్ గ్రామంగా ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా రేపు అనగా 20-11-2026 శుక్రవారం ఉదయం 10:00 గంటలకు పడకల్ గ్రామ పంచాయతీలో పథకం ప్రారంభోత్సవం మరియు ప్రత్యేక నమోదు శిబిరం నిర్వహించబడును. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు .కావున తలకొండపల్లి మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ సినియర్ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ నాయకులు మహిళా సంఘాం నాయకులు యువజన నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానుల అందరూ అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాము తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లింగారావుపల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బలం

జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు కేశవపట్నం పాఠశాల విద్యార్థి దుర్గం ఆది దుర్గ



కరీంనగర్ నవంబర్ 19 తెలంగాణ పత్రిక

జాతీయస్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొననున్న గ్రామీణ ప్రాంత ఆణిముత్యం కరీంనగర్ జిల్లా కేశవపట్నం ఉన్నత పాఠశాలకు చెందిన దుర్గం ఆది దుర్గ అండర్ 14 బాలికల విభాగంలో జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 13 నుండి 15 వరకు సంగారెడ్డి జిల్లా దౌలతాబాద్ లో జరిగిన రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 23 నుండి 27 వరకు మహారాష్ట్రలోని షిరిడీలో జరిగే జాతీయస్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొంటుంది. గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థి జాతీయస్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొనేలా అహర్నిశలు కృషిచేసిన ఫిజికల్ డైరెక్టర్ భక్తు రాజ్ కుమార్ ను పలువురు అభినందించారు. జాతీయస్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొనుటకు వాలీబాల్ లో ప్రత్యేక శిక్షణ ఇచ్చిన తన వాలీబాల్ గురువు భక్తురాజ్ కుమార్ కు రుణపడి ఉంటానని దుర్గం ఆది దుర్గ తెలిపారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన ఆది దుర్గ ను ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ ఎల్ బన్సీలాల్ ఉమ్మడి జిల్లా వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి గిన్నె లక్ష్మణ్ పేట టిఎస్ అధ్యక్ష కార్యదర్శులు బాబు శ్రీనివాస్ ఆడెపు శ్రీనివాస్ డిజిపేట అధ్యక్ష కార్యదర్శులు అంతటి శంకరయ్య చిరుత శ్రీనివాస్ హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆఫ్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి జిట్టబోయిన శ్రీను ముదిరాజ్ సీనియర్ ఫిజికల్ డైరెక్టర్లు సంపత్ రావు కొమురాజు కృష్ణ అంతడుపుల శ్రీనివాస్ అనుప రెడ్డి వీర్పాల్ రెడ్డి మహేష్ శ్రీనివాస్ అశోక్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుభాష్ ఉపాధ్యాయులు అభినందించారు.

బింగి లలిత కు 2.50 లక్షల ఎల్వోసి ఇచ్చిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్



బీరుపూర్, నవంబర్ 19 (తెలంగాణ పత్రిక):

బీర్పూర్ మండల కేంద్రానికి చెందిన బింగి లలిత అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకునేందుకు ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని స్థానిక నాయకులు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే లలితకు నిమ్స్ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.2 లక్షల 50 వేల ఎల్వోసీని మంజూరు చేయించి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లలిత కుటుంబ సభ్యులకు ఎల్వోసీ మంజూరు పత్రాన్ని అందజేశారు. ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం తరపున సహకారం అందిస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజంగి నందయ్య సర్పంచ్ ఎలమట్ల హరీష్ నాయకులు శ్రీనివాసరావు దిల్లీ రామారావు నలువాల సురేష్ సర్పంచ్ మేకల శేఖర్ తదితరులు ఉన్నారు.

పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కలిసిన భీమారం మండల కాంగ్రెస్ నాయకులు

భీమారం, నవంబర్ 19, తెలంగాణ పత్రిక:



హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ ను మర్యాద పూర్వకంగా కలిసి భీమారం మండల సమగ్ర అభివృద్ధి కోసం అవసరమైన నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం అందజేసిన కాం
గ్రెస్ నాయకులు ఉష్కమల్ల పున్నం చందు. అదేవిధంగా మండలంలోని ప్రధాన విద్యాసంస్థ అయిన పి ఎమ్ ఎస్ హెచ్ ఆర్ ఐ జెడ్ పి హెచ్ ఎస్ భీమారం పాఠశాల ప్రస్తుతం ఉన్న అధ్వాన పరిస్థితులను ఎంపీ దృష్టికి తీసుకెళ్లి, పాఠశాల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేయడం జరిగిందని అనంతరం ఈ విజ్ఞప్తిపై సానుకూలంగా ఎంపీ త్వరలోనే పాఠశాలను స్వయంగా సందర్శించి, అక్కడి సమస్యలను పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో దాంపూర్ సర్పంచ్ చెగొండ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవుల సురేష్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు అన్నమోళ్ల అశోక్, మంచాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కొండగట్టు అంజనేయ స్వామి చందనోత్సవాల సందర్భంగా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు

- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

-నవంబర్ 20 నుంచి డిసెంబర్ 29 వరకు

భద్రత ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ

జగిత్యాల, నవంబరు 19 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా కొండగట్టు శ్రీ అంజనేయ స్వామి ఆలయంలో నిర్వహించనున్న చందనోత్సవాల సందర్భంగా నవంబర్ 20వ తేదీ నుంచి డిసెంబర్ 29 వ తేదీ వరకు పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సంబంధిత పోలీస్ ఇతర శాఖల అధికారులతో కలిసి కొండగట్టు ఆలయ పరిసర ప్రాంతాలను సందర్శించి బందోబస్తు ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా చేపట్టాల్సిన భద్రత చర్యలు ట్రాఫిక్ నియంత్రణ వాహనాల పార్కింగ్ భక్తుల రాకపోకలు క్యూలైన్ల నిర్వహణ తదితర అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ చందనోత్సవాలకు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు కొండగట్టుకు వచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు ప్రణాళికతో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భక్తులు ప్రశాంతమైన వాతావరణంలో స్వామివారిని



దర్శించుకుని సురక్షితంగా తిరిగి వెళ్లేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.

భక్తుల భద్రతకు ప్రాధాన్యత:

ఆలయ పరిసర ప్రాంతాల్లో నిరంతరం నిఘా ఉంచాలని రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. మహిళలు వృద్ధులు చిన్నపిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. భక్తులు తమ విలువైన వస్తువులు వ్యక్తిగత సామగ్రి విషయంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి:

ఆలయానికి వచ్చే భక్తుల వాహనాల రాకపోకల వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండ ముందస్తు చర్యలు చేపట్టాలని వాహనాలను నిర్దేశించిన పార్కింగ్



ప్రదేశాల్లోనే నిలిపేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రధాన రహదారులు ఆలయానికి వెళ్లే మార్గాల్లో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రత్యేక సిబ్బందిని నియమించాలని తెలిపారు.

సమన్వయంతో విధులు నిర్వహించాలి:

బందోబస్తు విధుల్లో పాల్గొనే ప్రతి పోలీస్ అధికారి సిబ్బంది తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని భక్తులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని ఎస్పీ సూచించారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఎదురైతే వెంటనే స్పందించేలా సిబ్బంది సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఎస్పి వెంట డిఎస్పి పురుషోత్తంరెడ్డి మల్యాల సిఐ రాజ్ కుమార్ ఎస్ఐలు సందీప్ నరేష్ ఈఓ అంజనా రెడ్డి సిబ్బంది ఉన్నారు.

మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలు నివాళులు అర్పించిన

-జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల, నవంబర్ 19 (తెలంగాణ పత్రిక):



జగిత్యాల జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద భారత మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఆమె విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ సమగ్రత సమైక్యత అభివృద్ధి కోసం ఇందిరాగాంధీ చేసిన సేవలను స్మరించుకున్నారు. దేశ చరిత్రలో ఆమె సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం అమలు చేయడం జరుగుతుందని అన్నారు. పేద మధ్యతరగతి ప్రజలు పక్షాన ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలిపారు. ఇందిరాగాంధీ హయాంలో నిర్మించిన ప్రాజెక్ట్ లు కెనాల్ వ్యవస్తతో వ్యవసాయ రంగం అభివృద్ధి చెందించి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో అనేక కార్యాలయాలు ఇందిరా హయంలోనే ఏర్పాటు చేసినవే అని అన్నారు. జగిత్యాల పట్టణంలో 31 వేల కుటుంబాలకు రేపటి నుంచి ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం కానుందని అన్నారు. జగిత్యాల పట్టణ అభివృద్ధి కి నిరంతరం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజంగి నందయ్య జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ సమిండ్ల వాణిశ్రీనివాస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు సతీష్, ఏఎంసీ చైర్మన్ గడ్డం నారాయణ రెడ్డి మాజీ మున్సిపల్ ఛైర్మన్లు గిరి నాగభూషణం అడువల జ్యోతి లక్ష్మణ్ పాక్స్ చైర్మన్ కోలుగురి దామోదర్ రావ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెల్ల రవీందర్ బోగోజి ముఖేష్ కన్నా సారంగాపూర్ సర్పంచ్ల ఫోరం కన్వీనర్ సొల్లు సురేందర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రామాంజనేయ కాలనీలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించిన సబ్ డివిజన్ పోలీసులు







భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక నవంబర్ 19

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు గురువారం తెల్లవారుజామున చుంచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రామాంజనేయ కాలనీలో కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసులు కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో సుమారు 100 ఇళ్లను తనిఖీ చేయగా, 54 ద్విచక్ర వాహనాలు, 08 ఆటోలను తనిఖీ చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన 45 వాహనాలపై జరిమానాలు విధించగా, 15 వాహనాలకు సంబంధించి జరిమానాలు వసూలు చేశారు. సరైన ధ్రువపత్రాలు లేని 11 వాహనాలను పోలీస్ స్టేషన్‌లో అదుపులో ఉంచారు. అదేవిధంగా అక్రమ మద్యం కు సంబంధించి 04 కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ కాలనీ వాసులతో సమావేశమై మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, యువతపై వాటి ప్రభావం గురించి వివరించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వాటి విక్రయాలు, వినియోగానికి సంబంధించిన సమాచారం పోలీసులకు తెలియజేయాలని సూచించారు. అలాగే మంత్రాలు, చేతబడి వంటి మూఢనమ్మకాలను నమ్మి మోసపోవద్దని, వాటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని అలవర్చుకోవాలని అవగాహన కల్పించారు. రహదారి భద్రతలో భాగంగా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని లింకులను క్లిక్ చేయవద్దని, ఓటీపీ, బ్యాంకు వివరాలను ఇతరులతో పంచుకోవద్దని తెలిపారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. కాలనీలోని ప్రతి ఇంటి వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా నేరాల నియంత్రణకు, ప్రజల భద్రతకు దోహదపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు లక్ష్మి, వెంకటేశ్వర్లు, యాసీన్, ఇంద్రసేనారెడ్డి, జితేందర్, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆదివాసి యువకుని హతమార్చిన నిందితులను కఠినంగా శిక్షించాలి

-ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

-కర్ర గుట్టలపై ఉన్న భూములను ఆదివాసీలకు అప్పగించాలి

-ఆదివాసి సంక్షేమ పరిషత్. ములుగు జిల్లా అధ్యక్షులు కణితి. శేషారావు డిమాండ్ చేశారు

వెంకటాపురం.(నూగురు) నవంబర్ 19 తెలంగాణ పత్రిక:



వెంకటాపురం మండలం బోధపురం గ్రామంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ తెల్లం ఆనంద్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షులు కనితి శేషారావు. మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసుల పై దాడులు హత్యలు ఎక్కువవు తున్నాయని భద్రాచలం లాడ్జిలో తెల్లం. శరత్ కుమార్. ని హత్య చేసిన వారిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి శిక్షించాలని కనితి శేషా రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఆదివాసుల పై గిరిజనేత రులు హత్యలు చేస్తున్న హత్య చేసిన వారినీ శిక్షించ కుండా పాలక ప్రభుత్వాలు నిమ్మ కు నీరె త్తిన ట్టుగా వ్యవహరిస్తు హత్య చేసిన వారిని కాపాడుతున్నారని ఆయన విమర్శించారు .పాలక ప్రభుత్వాలు ఆదివాసుల కోసం వారి చట్టాలు హక్కుల అమలు కోసం కృషి చేస్తున్నామని మాయమాటలు చెప్పి ఎన్నికల్లో ఓట్లు దండుకుంటున్నారు కానీ ఆదివాసులపై దాడులు హత్యలు జరగకుండా అరి కట్టట్లేదని ఆయన మండిపడ్డారు. ఏజెన్సీ ప్రాంతంలో 5వ షెడ్యూల్ భూభాగంలో ఆదివాసులకు ప్రత్యేక మినీ రాజ్యాంగం కల్పించి మీ ప్రాంతంలో మీరే పరిపాలించు కున్నట్టుకు జనవరి 26 1950 సం స్వయం పాలన చేసుకోవడానికి ప్రత్యేక హక్కులు కల్పించిన ఎల్.టి.ఆర్. 1/70 పిసా అటవీ హక్కుల చట్టాలు ఉన్న ఏజెన్సీ ప్రాంతంలో మైదాన ప్రాంతం నుండి గిరిజనే తురులు వలస వచ్చి ప్రభుత్వ భూముల ను ఆదివాసి పట్టా భూములను అమాయకత్వాన్ని చూసి దౌర్జన్యంగా రాజకీయ పార్టీల అండతో రెవిన్యూ అధికారులతో కుమ్మక్కై ఆక్రమించి ప్రభుత్వ భూములకు రిజిస్ట్రేషన్ లేనటువంటి ఎల్ టి ఆర్. 1/70 చట్టం ఉన్నఇక్కడ పట్టాలు చేయడానికి డబ్బులు ఇచ్చి అక్రమ దొంగ పట్టాలు గిరిజనేతరులు చేసుకున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అటువంటి అక్రమ పట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు వాజేడు వెంకటాపురం మండలాల భూభాగమైన కర్రీ గుట్టల పై గతంలో అక్కడ ఆదివాసులు నివసించి నప్పుడు పాముునూరు జెల్ల డోలి ముకు నూరు షలిమల తడపల గ్రామాల్లో ఆదివాసిలు ఉన్నప్పుడు వారు వ్యవసాయం చేస్తున్న భూములకు ఆనాడు ప్రభుత్వం యజమాని భూమి హక్కు పట్టా లు హక్కులు కల్పించిన ఆ భూములకు నేడు రీ సర్వే చేసి ఆదివాసులకు వ్యవసాయం చేసుకోవడానికి ఆదివాసీల కు అప్పగించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఆయన డిమాండ్ చేశారు ఈ సమావేశంలో తెల్లం ఆనంద్ కుమార్. సపక.సాయికుమార్ కోర్స నాగేంద్ర బాబు పూనెం రామారావు సోడి ప్రశాంత్ సోడి బాలకృష్ణ పూనెం నరసింహారావు సోడి పెద్ద ప్రశాంత్ చందు తదితరులు పాల్గొన్నారు.

అశ్వాపురం ఆలయాల్లో చోరీ కేసును ఛేదించిన పోలీసులు

-ముగ్గురు నిందితుల అరెస్ట్.

-రూ. 7.54 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలు స్వాధీనం.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక నవంబర్ 19



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓం శక్తి ఆలయం, సాయిబాబా ఆలయాల్లో జరిగిన చోరీ కేసును పోలీసులు ఛేదించి ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి చోరీకి గురైన బంగారు, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు భద్రాచలం డిఎస్పి / ఇన్‌చార్జ్ మణుగూరు డిఎస్పి అరుణ్ కుమార్ తెలిపారు. ఈ నెల 12, 13 తేదీల మధ్య అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఆలయాల తాళాలు పగలగొట్టి అమ్మవారి మెడలోని మూడు బంగారు పుస్తెల తాళ్లను (105 గ్రాములు), వెండి కిరీటాలు, చేతులు, పాదాలు, శఠగోపం తదితర వెండి వస్తువులను దొంగిలించారు. మొత్తం 7 కిలోల 900 గ్రాముల వెండి వస్తువులతో పాటు బంగారు ఆభరణాల విలువ సుమారు రూ.7,54,000 ఉంటుందని ఆలయ సూపర్‌వైజర్ రామకృష్ణన్ సురేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అశ్వాపురం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు, డిఎస్పి పర్యవేక్షణలో సిసిఎస్ బృందం, అశ్వాపురం పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా విశ్వసనీయ సమాచారం మేరకు గురువారం ఉదయం గొల్లగూడెం శివారులోని సీతారామ కెనాల్ బ్రిడ్జి వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో వారు అశ్వాపురంలోని ఓం శక్తి, సాయిబాబా ఆలయాల్లో చోరీకి పాల్పడినట్లు అంగీకరించారు. వారి వద్ద నుంచి చోరీకి గురైన బంగారు, వెండి ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకుని ముగ్గురిని అరెస్ట్ చేశారు. అరెస్టయిన నిందితులు షేక్ జానీ ఏ జానీ షరీఫ్ -- నవభారత్, పాల్వంచ (స్వస్థలం: రెడ్డిపాలెం, బూర్గంపహాడ్ మండలం); సప్కా కాంతారావు -- కమ్మరిగూడెం గ్రామం, వేలేరుపాడు మండలం, ఏలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్; ఊర లింగయ్య -- కొత్తపేట గ్రామం, కేతపల్లి మండలం, నల్గొండ జిల్లా. విచారణలో భాగంగా నిందితుల గత నేర చరిత్రను పరిశీలించగా, షేక్ జానీపై 11, సప్కా కాంతారావుపై 14, ఊర లింగయ్యపై 8 చోరీ కేసులు ఉన్నట్లు వెల్లడైంది. అరెస్టు చేసిన నిందితులను న్యాయస్థానంలో హాజరు పరచనున్నట్లు డిఎస్పి అరుణ్ కుమార్ తెలిపారు. ఈ కేసును త్వరితగతిన ఛేదించి నిందితులను అరెస్ట్ చేసి చోరీ సొత్తును రికవరీ చేసిన అశ్వాపురం పోలీస్ సిబ్బంది, సిసిఎస్ బృందాన్ని డిఎస్పి ప్రత్యేకంగా అభినందించారు.

ఇందిరాగాంధీ సేవలు ఆదర్శనీయం : మేడిపల్లి సత్యం



కరీంనగర్ జిల్లా నవంబర్ 19 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

భారత దేశ అభివృద్ధికి ఎంతగానో కృషి చేసిన మాజీ ప్రధాని ఇందిరా గాంధీ చేసిన సేవలు ఎంతో ఆదర్శనీయమనీ చొప్పదండి ఎమ్మెల్యే కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం కొనియాడారు గురువారం నగరంలోని ఇందిరా చౌక్ వద్ద నిర్వహించిన ఇందిరా గాంధీ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని ఆమెకు ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం తను మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న మహిళలకు ఇందిరమ్మ కుటుంబ భీమా పథకం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించే కరపత్రాలను విడుదల చేశారు ఇది పేద ప్రజలకు ఎంతో దోహదపడుతుందని పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఆయన పేర్కొన్నారు ఈరోజు జరిగిన కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం, పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అంజన్ కుమార్, కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, నగర కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళులు

-పేదల సంక్షేమమే ఇందిరమ్మకు నిజమైన నివాళి
:- గరిసెల సురేందర్ ముదిరాజ్

మేడ్చల్ తెలంగాణ పత్రిక 19





గుండ్ల పోచంపల్లి డివిజన్ పరిధిలోని భారతదేశ మాజీ ప్రధానమంత్రి, ఉక్కు మహిళ, పేదల పెన్నిధి స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా గుండ్ల పోచంపల్లి డివిజన్ పరిధిలో ఘనంగా నివాళులర్పించారు. గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ అధికార ప్రతినిధి, మాజీ సర్పంచ్ గరిసెల సురేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గరిసెల సురేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ దేశ అభివృద్ధికి, పేదల సంక్షేమానికి ఇందిరా గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆమె చూపిన మార్గంలో పయనిస్తూ, పేదల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తుందని తెలిపారు. అదేవిధంగా గౌడవల్లి శివాజీ చౌరస్తాలో ఇందిరా గాంధీ విగ్రహానికి రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు గోగుల సరిత, గరిసెల సురేందర్ ముదిరాజ్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ సర్పంచులు బండారి నరేందర్ ముదిరాజ్, బేరి ఈశ్వర్, మాజీ కోఆప్షన్ సభ్యులు డి. గోపాల్, డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బొజ్జ ఆదిలక్ష్మి, జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి మరిల మ్మ, యువ జన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీరంగవరం నవీన్ ముదిరాజ్, కండ్లకోయ మాజీ ఉపసర్పంచ్ చిల్ల వెంకటేష్ ముదిరాజ్, జిల్లా ఓబీసీ నాయకులు సాయిపేట సురేష్, ఎన్టియుసి జిల్లా మాజీ అధ్యక్షుడు కావేరి శేఖర్ ముదిరాజ్, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు సాయి ముదిరాజ్, మాజీ ఎంపీటీసీ పులిగిల్ల రాజేశ్వర్, హరిశంకర్, ఎల్. వినోద్ గౌడ్, గువ్వ శ్రీనివాస్, ప్రదీప్ ముదిరాజ్, అమరం సురేష్ రెడ్డి, దొడ్ల మోహన్ ముదిరాజ్, పూజారి వేణుగోపాల్, వీరస్వామి, సత్తూరి వెంకటేష్ ముదిరాజ్, కృష్ణారెడ్డి, నాగభూషణం చారి తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇందిరా గాంధీ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవలో ముందుకు సాగుతామని నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

జెపల్లి గ్రామంలో లబ్ధిదారురాలికి రూ.23 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



తెలంగాణ పత్రిక చారకొండ, నవంబర్ 19:

నాగర్‌కర్నూల్ జిల్లా చారకొండ మండలం జెపల్లి గ్రామంలోని దొడ్లపల్లికి చెందిన దూళ్ళ సంధ్యకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన రూ.23,000 చెక్కును కల్వకుర్తి ఎమ్మెల్యే శ్రీ కసిరెడ్డి నారాయణ రెడ్డి గారి సహకారంతో పంపిణీ చేశారు.ఆపదలో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థికంగా అండగా నిలుస్తోందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనారోగ్య సమస్యలతో పాటు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఈ నిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరుకు సహకరించిన ఎమ్మెల్యే శ్రీ కసిరెడ్డి నారాయణ రెడ్డి గారికి లబ్ధిదారురాలి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జెపల్లి సర్పంచ్ అమినా అశోక్ రాథోడ్, వార్డు సభ్యులు వరికుప్పల నరేష్, మాజీ ఉపసర్పంచ్ మాధవరెడ్డి, గొడ్డేటి సత్యం, వరికుప్పల తిరుపతయ్య, కాటిక దిలీప్, మినుగుల అల్లాజీ, కుంచపు అల్లాజీ, గంటికోట రాములు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల జీవితాల్లో వెలుగు నింపడమే లక్ష్యం





(తెలంగాణ పత్రిక)19/11/26 జోగులాంబ గద్వాల్ జిల్లా ప్రతినిధి

సంక్షేమమే ఇందిరమ్మ రాజ్యం. ....కాంగ్రెస్ ప్రభుత్వంప్రజా పాలనలో పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే, తెలంగాణముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి లక్ష్యం.....ఎర్రవల్లి మండలం లోని పుటాన్ దొడ్డి రైతు వేదిక కేంద్రంలోని నూతన పెన్షన్ లబ్ధిదారులకు పత్రాలు మంజూరు పత్రాల కార్యక్రమం....ఐకాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ కార్యదర్శి మరియు అలంపూర్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ , ఎస్,ఏ,సంపత్ కుమార్ ఆదేశాల మేరకు మండలంలోని లబ్ధిదారులందరకు పింఛన్ పత్రాలు అందజేయడం జరిగినది, పేదవారి ముఖంలో చిరునవ్వు చూడడమే మా ప్రజా సేవకు నిజమైన గుర్తింపు..... అధికార పదవి కోసం కాదు,,, ప్రజలకు సేవ చేయడం కోసమే, పేద ప్రజలకు అండగా నిలుస్తూ, వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ఎర్రవల్లి మండలంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కట్టుబడి ఉంటున్నారు, ఇటి కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు, ఎర్రవల్లి మండల సింగల్ చైర్మన్ ,బోయ మధు నాయుడు , ఎర్రవల్లి మండల్ఎంపీడీవో మహేష్ , సింగిల్ విండోవైస్ చైర్మన్ శ్యామ్ సుందర్ రావు , ఎర్రవలి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ,నర్సిరెడ్డి , మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు ,వేముల రాజు, మాజీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ వెంకటేష్ యాదవ్ , జింకలపల్లి సర్పంచ్, మదిలేటి , కొండేరు, సోమనాద్రి, కోదండపురం శ్రీనివాస్ రెడ్డి , కొండేరు వెంకటేశ్ యాదవ్ , కొండేరు, బీచ్పల్లి , శాసనుల్ బీసన్న, ఉప సర్పంచ్ రాజు, సర్పంచులు , పంచాయతీ సెక్రెటరీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు,

ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే నవీన్ యాదవ్







హైదరాబాద్, నవంబర్ 19 (జూబ్లీహిల్స్ తెలంగాణ పత్రిక)

భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి, భారతరత్న, స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ ఘనంగా నివాళులర్పించారు. రహమత్ నగర్ డివిజన్ ఎస్పీఆర్ హిల్స్‌లోని ఇందిరాగాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, దేశానికి ఇందిరాగాంధీ అందించిన సేవలను స్మరించుకున్నారు. దేశ ఐక్యత, సమగ్రత కోసం ఆమె చేసిన కృషి, దేశ అభివృద్ధి కోసం ఆమె తీసుకున్న సాహసోపేత నిర్ణయాలు, ప్రజాసేవలో ఆమె చూపిన నాయకత్వం నేటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భవాని శంకర్ రహమత్ నగర్ డివిజన్ అధ్యక్షుడు గ్యార నాగరాజు కార్మిక నగర్ డివిజన్ అధ్యక్షురాలు అండలమ్మ నాగార్జున రెడ్డి తీన్‌సారి మహేష్ అంతయ్య విజయ్ పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వెల్జాల్ లో ఘనంగా ఇందిరా గాంధీ 109వ జయంతి వేడుకలు



కల్వకుర్తి నవంబర్ 19 తెలంగాణ పత్రిక

తలకొండపల్లి మండలం, లివెల్జాల్ గ్రామంలో భారత మాజీ ప్రధాని, ఇందిరా గాంధీ 109వ జయంతి వేడుకలు గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం నాయకులు మాట్లాడుతూ, దేశ సమగ్రతకు, బ్యాంకుల జాతీయ కరణ, హరిత విప్లవం ,పేదరిక నిర్మూలనకు ఇందిరా గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆమె ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సి వెంకట్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ లు బి నర్సింలు, అజీజ్, నాయకులు పి అశోక్ బాబు, చర్ల కృష్ణారెడ్డి, ఎండి ఆరిఫ్ , ఎం అశోక్, వద్దే రాజు, పులిజాల విష్ణు, చింత కాయల లక్ష్మణ్,బి. రవి కుమార్, ఏ కృష్ణయ్య గౌడ్ , నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

చంద్రాయన్‌పల్లిలో కొత్త పింఛన్ లబ్ధిదారులకు పింఛన్ బాండుల పంపిణీ

-ప్రజా సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం ముందంజ: సర్పంచ్ శంకర్ ముదిరాజ్



తెలంగాణ పత్రిక చారకొండ, నవంబర్ 19:

నాగర్‌కర్నూల్ జిల్లా చారకొండ మండలం చంద్రాయన్‌పల్లి గ్రామంలో నూతన పింఛన్ లబ్ధిదారులకు పింఛన్ బాండులను సర్పంచ్ చిలికేశ్వరం శంకర్ ముదిరాజ్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో కొత్త పింఛన్ల కోసం ఎదురుచూసిన అర్హులైన లబ్ధిదారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో కొత్త పింఛన్లు మంజూరు కావడం సంతోషకరమన్నారు. ప్రజలకు ఉపయోగపడే సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు. సన్నబియ్యం పంపిణీ, ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు వంటి పథకాల ద్వారా ప్రజల అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రజలు ఈ సంక్షేమ పథకాలను గుర్తించి, రాబోయే రోజుల్లో కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని ఆయన కోరారు. ప్రజా సంక్షేమానికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డికి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాధగోని సాంబయ్య గౌడ్, ఉపసర్పంచ్ డేరంగుల వెంకటయ్య, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, నూతన పింఛన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఇందిరాగాంధీ జయంతి



ముధోల్:19నవంబర్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం 109 వ ఇందిరాగాంధీ జయం తి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ముందుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరాగాంధీ చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి కేక్ కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టుకున్నారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడు తూ దేశ తొలి మహిళా ప్రధాన మంత్రి, ఉక్కు మహిళగా పేరు పొందిన మహా గొప్ప నాయకురాల అన్నారు.దేశ ఐక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం ఇందిరా గాంధీ చేసిన సేవలను గుర్తు చేసుకున్నా రు. పేదల సంక్షేమం, మహిళా సాధికారత, దేశాభివృద్ధి కోసం ఆమె తీ సుకున్న నిర్ణయాలు చిరస్మరణీ యమని పేర్కొన్నారు.ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రేమ్ నాథ్ రెడ్డి, పతంగి కిషన్, అజీజ్, దిగంబర్, యాదవ్, గోవింద్ పటేల్ పల్లె నాగేష్ తోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

టాయిలెట్లను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత

-ప్రతి విద్యార్థి స్వచ్ఛ భారత్‌ను ఇంటి నుంచి పాఠశాల వరకు ఆచరించాలి డీఆర్డీఓ అధికారి



ధర్మసాగర్, నవంబర్ 19 (తెలంగాణ పత్రిక):

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో బుధవారం ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం (వరల్డ్ టాయిలెట్స్ డే) నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డీఆర్డీఓ అధికారి మాట్లాడుతూ విద్యార్థులు మరుగుదొడ్లను తప్పనిసరిగా వినియోగించుకోవాలని, వాటిని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో మలమూత్ర విసర్జన చేయరాదని, స్వచ్ఛ భారత్ కార్యక్రమ స్ఫూర్తిని ఇంటి నుంచి పాఠశాల వరకు ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులతో స్వచ్ఛ భారత్, పరిసరాల పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేయించారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఎం.డి. అష్టల్ పాషా, గ్రామపంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ మాచర్ల జ్యోతి ఏలియా, వార్డు సభ్యులు భానుచందర్ జిపి సిబ్బంది మహేందర్, పాఠశాల ఉపాధ్యాయులు గణేష్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఆశయాలే ప్రజా ప్రభుత్వానికి స్ఫూర్తి

-పేదల సంక్షేమమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తోంది : రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, నవంబర్, 19, తెలంగాణ పత్రిక.

భారత మాజీ ప్రధానమంత్రి, ఉక్కు మహిళ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా వేములవాడ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.భారతదేశ చరిత్రలో ఇందిరా గాంధీది చెరగని ముద్ర అని, పేదల సంక్షేమం, సామాజిక న్యాయం, దేశ అభివృద్ధి కోసం ఆమె తీసుకున్న నిర్ణయాలు నేటికీ ప్రజలకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అన్నారు. 1984లో ఉగ్రవాదుల కాల్పుల్లో ఆమె ప్రాణాలు కోల్పోయి 42 సంవత్సరాలు కావస్తున్నప్పటికీ, ఆమె ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలు, ప్రజాహిత నిర్ణయాలు నేటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు. గరీబీ హఠావో నినాదంతో పేదరిక నిర్మూలనకు కృషి చేసిన ఇందిరా గాంధీ.. బ్యాంకుల



జాతీయీకరణ, రాజభరణాల రద్దు, పేదలకు భూముల పంపిణీ, నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వంటి చారిత్రాత్మక నిర్ణయాలతో సామాన్య ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువచ్చారని గుర్తుచేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల అభ్యున్నతికి ఆమె చేసిన సేవలు మరువలేనివని అన్నారు.ఇందిరమ్మ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం తెలంగాణలో పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, అర్హులైన పేదలకు రూ.5 లక్షలతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, సన్నబియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల మంజూరు వంటి పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తోందని వివరించారు.ఇందిరమ్మ స్ఫూర్తితో రాష్ట్రంలోని కోటి ఐదు లక్షలకు పైగా కుటుంబాలకు భరోసా కల్పించే లక్ష్యంతో ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని, మహిళల ఆత్మగౌరవం, సాధికారతకు ప్రతీకగా ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభిస్తున్నారని తెలిపారు. పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడం, మహిళలకు గౌరవప్రదమైన జీవనాన్ని అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.ఇందిరా గాంధీ జీవిత చరిత్రను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని, ఆమె చూపిన ప్రజాసేవా మార్గంలో నడుస్తూ సామాజిక రుగ్మతలు, దురాచారాల నిర్మూలనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇందిరమ్మ ఆశయాలను కొనసాగిస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, పేద వర్గాల ప్రజలకు అండగా నిలబడటమే ఆమెకు మనం అందించే నిజమైన నివాళి అని అన్నారు.గరీబోళ్ల ప్రభుత్వం అంటే కాంగ్రెస్ ప్రభుత్వం.. పేదల సంక్షేమానికి చిరునామా ఇందిరమ్మ రాజ్యమని పేర్కొంటూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణను మరింత అభివృద్ధి పథంలో నడిపించడంతో పాటు అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఆది శ్రీనివాస్ తెలిపారు.

అన్నదాతలకు చట్టాలపై అవగాహన అవసరం

-జిల్లా న్యాయ సేవాధికారా సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక నవంబర్ 19

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, భద్రాద్రి కొత్తగూడెం ఆధ్వర్యంలో గురువారం ముల్కలపల్లి మండలంలోని రైతు వేదికలో న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, (సీనియర్ సివిల్ జడ్జి) ఎం. రాజేందర్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, విత్తన చట్టం (సీడ్స్ యాక్ట్) ప్రకారం నాణ్యమైన విత్తనాల ఎంపిక, నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తత, పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు రసీదులు భద్రపరచుకోవడం, పంట నష్టాలు లేదా నాణ్యతలేని విత్తనాల వల్ల నష్టం కలిగినప్పుడు చట్టపరంగా పరిహారం పొందే మార్గాల గురించి వివరించారు. రైతులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సలహాలు,



సహాయం పొందవచ్చని తెలిపారు.అనంతరం **బాల్య వివాహాల నిరోధక చట్టం** గురించి మాట్లాడుతూ, బాల్య వివాహాలు బాలల భవిష్యత్తును దెబ్బతీస్తాయని, బాల్య వివాహాల వల్ల ముఖ్యంగా బాలికల విద్య, ఆరోగ్యం, భద్రతపై తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపారు. 18 సంవత్సరాలు నిండని బాలికలకు, 21 సంవత్సరాలు నిండని బాలురకు వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని, బాల్య వివాహాలను ప్రోత్సహించకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అలాగే, పోక్సో చట్టం (ఫోక్సో యాక్ట్) గురించి వివరిస్తూ, పిల్లలపై జరిగే లైంగిక వేధింపులు, దాడుల నుంచి రక్షణ కల్పించేందుకు ఈ చట్టం రూపొందించ



బడిందని తెలిపారు. పిల్లల భద్రత పట్ల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పిల్లలకు సురక్షితమైన వాతావరణం కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ, అగ్రికల్చర్ ఆఫీసర్ అరుణ్ బాబు, అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్ సూరి బాబు, రాహుల్ గాంధీ, సుజాత, సీడీపీవో లలిత, ఎయిడ్ ఎన్జీవో జ్యోతి, మౌనిక, ముల్కలపల్లి సర్పంచ్ చంద్రలేఖ, మాధారం సర్పంచ్ సుజాత, వీకే రామావరం సర్పంచ్ ఊకే ఆదిలక్ష్మి, పారాలీగల్ వాలంటీర్లు వీరభద్రం, భిక్షమయ్య, జానకిరాం, రైతులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

టేకుమట్ల మండలంలో నూతన అంగన్వాడీ భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి(: తెలంగాణ పత్రిక) నవంబర్, 19

జయ శంకర్ భూపాలపల్లి నియోజకవర్గంలోని టేకుమట్ల మండల పరిధిలోని సుబ్బక్కపల్లి, పంగిడిపల్లి, రాఘవరెడ్డిపేట గ్రామాల్లో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ భవనాలను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు చిన్నారులకు పౌష్టికాహారం అందించడంతో పాటు వారి ఆరోగ్య పరిరక్షణ, ప్రాథమిక విద్యలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు అందిస్తున్న సేవలు ఎంతో విలువైనవని, వారి కృషిని ప్రభుత్వం గుర్తిస్తోందని పేర్కొన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఆశా వర్కర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి సేవలు అభినందనీయమని అన్నారు. గ్రామాల అభివృద్ధికి గ్రామ పంచాయతీలు కీలకమని, పారిశుధ్యం, తాగునీరు, వీధి దీపాలు, రహదారులు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం మహిళా సంక్షేమం, చిన్నారుల ఆరోగ్యం, గ్రామీణాభివృద్ధికి పెద్దపీట వేస్తోందని అన్నారు. గ్రామాల అభివృద్ధితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని, భూపాలపల్లి

నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, మండల పార్టీ అధ్యక్షుడు, మాజీ ప్రజా ప్రతినిధులు, మండల పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

ఘనంగా మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యం లో ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి : (తెలంగాణ పత్రిక) నవంబర్ 19



జయశంకర్ భూపాలపల్లి జిల్లామొగుళ్ళపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో భారత తొలి మహిళా ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.చిత్రపటానికి పూలమాలవేసి కేక్ కట్ స్వీట్స్ పంపిణీ చేశారు అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ మాట్లాడుతూ భారతదేశంలోని మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రిగా పరిపాలన అందించారు అలాగే ఆమె జననం19వ తారీకు 1917 వ సంవత్సరమున ఉత్తరప్రదేశ్ లోని అలహాబాద్ లో జన్మించారు ఇందిరాగాంధీ ని భారతదేశ ప్రజలు ఉక్కు మహిళగా పిలుస్తారు అలాంటి గొప్ప వ్యక్తి జన్మదిన వేడుకలు ఈ మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో జరుపుకోవడం ఎంతో సంతోషకరమన్నారు అలాగే ఈ మండల ప్రజలకు ఇందిరా గాంధీ 1వా9వ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇందిరాగాంధీ రాజ్యమంటేనే భారతదేశంలోని ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వెనుకబడిన ఓసీలలో కూడా ఆమె పేరు చిరస్థాయిగా గుండెల్లో ఉంటది ప్రజలకు ఆమె పేరు మీదనే ఇందిరమ్మ ఇల్లు అనేక సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందే విధంగా మరియు ప్రభుత్వ రంగ బ్యాంకులను జాతీయం చేసి ప్రతి పేదవాడికి బ్యాంకు రుణాలు అందే విధంగా చట్టాలను తీసుకువచ్చి రైతులకు రైతు రుణాలు అందించే విధంగా చేసినటువంటి గొప్ప వ్యక్తి అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తక్కలపల్లి రాజు, చాట్ల రవీందర్, సొసైటీ మాజీ చైర్మన్ నరహరి బక్కిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి నడికోడు రాము, మంగళపల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక భద్రత పని పరిస్థితుల కోడ్ -- 2020, కేంద్ర నిబంధనలు -- 2026 పై అవగాహన శిబిరం

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక నవంబర్ 19





సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో, భారత ప్రభుత్వ కార్మిక ఉపాధి మంత్రిత్వ శాఖకు చెందిన గనుల భద్రతా సంచాలక కార్యాలయం, దక్షిణ మధ్య మండలం, హైదరాబాద్ ప్రాంతం -- 1 వారి పర్యవేక్షణలో 2026 నవంబర్ 19వ తేదీన కార్మిక భద్రత పని పరిస్థితుల కోడ్ -- 2020, కేంద్ర నిబంధనలు -- 2026 పై అవగాహన శిబిరం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గనుల భద్రతా ఉప సంచాలకులు (దక్షిణ మధ్య మండలం), హైదరాబాద్ ప్రాంతం -- 1 ఐ. సత్యనారాయణ గౌరవ అతిథిగా డైరెక్టర్(ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమ అధ్యక్షులు కృష్ణ గోపాల్ తివారీ జనరల్ మేనేజర్ (సేఫ్టీ) కార్పొరేట్ వ్యవహరించారు. ఈ సందర్భంగా డిఎంఎస్ ఐ సత్యనారాయణ మాట్లాడుతూ ఈ అవగాహన శిబిరంలో నూతన కార్మిక భద్రతా నిబంధనలు, వాటి అమలు విధానం, ఉద్యోగుల భద్రత, ఆరోగ్య పరిరక్షణ, వ్యక్తిగత రక్షణ పరికరాల వినియోగం, గనులలో సురక్షిత పని వాతావరణం కల్పించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే, నూతన కార్మిక చట్టాల నిబంధనలు, డిజిటల్ విధానంలో రికార్డుల నిర్వహణ, ఉద్యోగుల భద్రతకు సంబంధించిన బాధ్యతలు మరియు నిబంధనల అమలుపై వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా ఉద్యోగులకు నూతన భద్రతా నిబంధనలపై అవగాహన పెంపొందించడంతో పాటు, గనులలో ప్రమాదాలను నివారించి సురక్షిత పని వాతావరణాన్ని కల్పించేందుకు అవసరమైన సూచనలు అందించారు. సురక్షిత సింగరేణి -- ప్రమాద రహిత సింగరేణి లక్ష్య సాధనలో ఇటువంటి అవగాహన కార్యక్రమాలు ఎంతో కీలకమైనవి.

అధికార ప్రతినిధి, కొత్తగూడెం ఏరియా.

ఈ కార్యక్రమంలో ఎస్. వెంకట చారి సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ సి.హెచ్. వెంకటరమణ ఉషా, ఏసీఎంఓ మెయిన్ హాస్పిటల్, కొత్తగూడెం, సత్తుపల్లి, ఎల్లందు, మణుగూరు కార్పొరేట్ ఏరియా ల నుండి గనుల / ఓపెన్ కాస్ట్ ల నుండి ఏజెంట్ లు/ ప్రాజెక్ట్ ఆఫీసర్స్ , ఏరియా ఇంజనీర్ లు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్స్ , గనుల మేనేజర్లు, పర్సనల్ , ఐఈడీ , వివిధ విభాగాల అధిపతులు , మైన్ ఓవర్మన్లు, మైనింగ్ సర్దార్లు పాల్గొన్నారు.

ఇందిరా గాంధీ 109వ జయంతి సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం







-వివో భవనాలు, నూతన గ్రామపంచాయతీ భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

-దామరచర్ల మండలంలో 150 నూతన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు భూమిపూజ..

మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 19: (తెలంగాణ పత్రిక):-

భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి, ఉక్కు మహిళగా పేరుగాంచిన స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ 109వ జయంతి సందర్భంగా మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా పలు అభివృద్ధి కార్యక్రమాలను శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ప్రారంభించి, నూతన నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ మండలంలోని కొత్తగూడెం గ్రామంలో, అడవిదేవులపల్లి మండలంలోని గోన్యా తండాలో, దామరచర్ల మండలంలోని కొండ్రపోల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాలు, మహిళా సంఘాల వివో భవనాలను ఎమ్మెల్యే ప్రారంభించారు..ఈ భవనాలు గ్రామీణ ప్రజలకు, మహిళా సంఘాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, గ్రామస్థాయి పరిపాలన మరింత సులభతరం కావడంతో పాటు మహిళా సంఘాల కార్యకలాపాలకు మెరుగైన వసతులు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. అనంతరం దామరచర్ల మండల కేంద్రంలో 150 నూతన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు భూమిపూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమాల అనంతరం ఆయా గ్రామాల్లో మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి ఇందిరా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ స్వర్గీయ ఇందిరా గాంధీ దేశ సమగ్రత, సమైక్యత, పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్న గొప్ప నాయకురాలని కొనియాడారు. మహిళా సాధికారతకు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆమె ఆశయాలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, మహిళా సంఘాల బలోపేతం, పేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు వంటి కార్యక్రమాల ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా, ప్రతి గ్రామానికి అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తూ ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందేలా నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే బిఎల్ఆర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్థులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 19





రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రంథాలయ వారోత్సవాలను నవంబర్ 14 నుండి 20వ తారీకు వరకు ఘనంగా నిర్వహిస్తున్నారు ఈసందర్భంగా విద్యార్థులకు పుస్తక పఠనంపై ఆసక్తిని పెంపొందించడం, గ్రంథాలయ వినియోగ ప్రాముఖ్యతను తెలియజేయడం, విజ్ఞాన సముపార్జనలో పుస్తకాల పాత్రను వివరించడం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి. విజయలక్ష్మి మాట్లాడుతూ, విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి గ్రంథాలయాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. పుస్తక పఠనం ద్వారా జ్ఞానం, ఆలోచనా శక్తి, విశ్లేషణాత్మక దృక్పథం, పెంపొందుతాయని తెలిపారు. ప్రతి విద్యార్థి గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకొని నిరంతరం పఠన అలవాటును పెంపొందించుకోవాలని సూచించారు. కళాశాల గ్రంథాలయ ఇంచార్జ్ డాక్టర్. ఎన్. ఆదివిష్ణు మాట్లాడుతూ, గ్రంథాలయం కేవలం పుస్తకాలు చదివే ప్రదేశం మాత్రమే కాకుండా విజ్ఞానాన్ని అందించే కేంద్రంగా నిలుస్తుందని తెలిపారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో పాటు పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు, దినపత్రికలు, మహనీయుల జీవిత చరిత్రలు, వివిధ విజ్ఞాన సంబంధిత పుస్తకాలను చదవాలని సూచించారు. గ్రంథాలయ వారోత్సవాల నిర్వహణ ద్వారా విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించడంతో పాటు గ్రంథాలయ సేవలపై అవగాహన కల్పించడమే ఈ వారోత్సవాల యొక్క ప్రధాన ఉద్దేశమని వివరించారు ఈకార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్. ఎం .ప్రభాకర్, ఐ క్యూ ఏసి కోఆర్డినేటర్ డాక్టర్. వై. ఆంజనేయులు, ఎన్ఎస్ఎస్ పిఓ పాక ధర్మపురి , డాక్టర్. కె. వి. భిక్షమయ్య, మనోహర్ , శ్రీనివాస్, సుచరణ్, కృష్ణ ప్రసాద్ , మహేష్, దీపికా, భార్గవి, శంకర్, విజయ, తదితర అధ్యాపక, అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

తలకొండపల్లి టి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు వద్దే సాయి కూతురు "రిత్విక" ను ఆశీర్వదించిన వివిధ పార్టీల నాయకులు

కల్వకుర్తి నవంబర్ 19 తెలంగాణ పత్రిక

.తలకొండపల్లి మండలం వెల్జల్ గ్రామానికి చెందిన టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వద్దే సాయి శశిరేఖ దంపతుల కుమార్తె రిత్విక జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి చిన్నారి పుట్టినరోజును పురస్కరించుకుని, గ్రామంలోని వివిధ పార్టీల నాయకులు వద్దే సాయి నివాసంలో స్వయంగా కేక్ కట్ చేయించి, చిన్నారికి మిఠాయి తినిపించారు.రిత్విక నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు.తమ కుమార్తె పుట్టినరోజు వేళ వచ్చిన నాయకులు ఆశీస్సులు అందడం ఎంతో సంతోషంగా ఉందని సాయి దంపతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శివ విజయ్ కుమార్ గుప్తా, ఎండి అజీజ్, ఎండి ఆరిఫ్, తిరుమణి రాఘవేందర్ గౌడ్, రిపోర్టర్ విజయ్ కుమార్, వార్డు సభ్యులు దుళ్ల శ్రీశైలం, యువకులు అంబేద్కర్, వి ఆర్ సాయి కిరణ్, వట్టేల రాఘవేందర్, పులిజాల విష్ణు,దుబ్బ గణేష్, సాయి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ ఆవరణలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా కార్యక్రమం

-గ్రామ సర్పంచ్ సొల్లు రంగమ్మ సుధాకర్ ఉప సర్పంచ్ రవీందర్ రెడ్డి

కల్వకుర్తి నవంబర్ 19 తెలంగాణ పత్రిక

తలకొండపల్లి మండల పరిధిలోని చంద్రదన గ్రామంలో రేపు 11 గంటలకు గ్రామపంచాయతీ ఆవరణలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా కార్యక్రమం ఉంటుందని గ్రామ సర్పంచ్ సొల్లు రంగమ్మ సుధాకర్ ఉప సర్పంచ్ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమానికి గ్రామ వార్డు సభ్యులు మహిళా సంఘాలు మాజీ ప్రజా ప్రతినిధులు యువజన సంఘాల నాయకులు గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలందరూ పాల్గొనాలని కోరారు.

చేయూత పింఛన్ల మంజూరు పత్రాలు పంపిణీ



ముధోల్: 19నవంబర్(తెలంగాణ పత్రిక)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా అర్హులైన వితంతువు లు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు చేయూత పిం ఛన్లను పంపిణి చేసింది.గురువారం మండలంలోని విట్టోలి గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో సర్పంచ్ రుచిత -దిగంబర్ చేతుల మీదుగా 14 పింఛన్ల మంజూరు పత్రాలను అందజేశారు. దీంతో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి మాట్లాడారు.సీఎం రేవంత్ రెడ్డి పేద ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు మంజూరు అవుతాయని పేర్కొన్నారు.మంత్రి జూపల్లి కృష్ణారావు,మాజీ ఎమ్మెల్యే గడ్డిగారి విట్టల్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఉప సర్పంచ్ శివరాజ్, పంచాయతీ కార్యదర్శి రాజు, వార్డు సభ్యులు, లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు : మేయర్ కొలగాని శ్రీనివాస్



కరీంనగర్ జిల్లా నవంబర్ 19 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

కరీంనగర్ నగర ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామనీ కొలగాని శ్రీనివాస్ తెలిపారు గురువారం ఈరోజు 32వ డివిజన్ హుస్సేన్పుర కార్పొరేటర్ యూసుఫ్ తో కలిసి 6 లక్షల రూపాయల నిధులతో చేపట్టనున్న తాగు నీటి పైపులైను నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు రాబోయే వేసవికాలం దృష్టిలో పెట్టుకొని నీటి సరఫరాకు అంతరాయం కలగకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందిస్తున్నామని అమృత్ 1, 2 పథకాల పనులను ప్రారంభిస్తున్నట్లు మేయర్ తెలిపారు ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్ల కార్పొరేటర్లు ప్రజలు పాల్గొన్నారు.

వైద్యరంగంలో ఉన్నతమైన స్థాయికి ఎదగాలి

- ఆసుపత్రి సూపర్డెంట్ అనిల్ కుమార్ జాదవ్



ముధోల్: 19నవంబర్(తెలంగాణ పత్రిక)

వైద్య రంగంలో డాక్టర్ సాయి సువర్ధన్ ఉన్నతమైన స్థాయికి ఎదగాలని ముధోల్ ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ అనిల్ కుమార్ జాదవ్ అన్నారు.ఇటీవల పీజీ ప్రవేశ పరీక్షల్లో ఉత్తమ ఫలితా న్ని సాధించి ఉస్మానియ మెడికల్ కాలేజీలో జనరల్ మెడిసిన్ విభాగం లో సీటును డాక్టర్ సాయి సువర్ధన్ సాధించాడు.దీంతో గురువారం మం డల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో సూపర్డెంట్ అనిల్ కుమార్ జాద వ్,ఆసుపత్రి సిబ్బందితో కలిసి ఘనంగా శాలువాతో సన్మానించా రు.ఈ సందర్భంగా డాక్టర్ సాయి సువర్ధన్ మాట్లాడుతూ పీజీ ప్రవేశ పరీక్షల్లో ఉస్మానియా మెడికల్ కాలే జీలో సీటు సాధించడం ఎంతో గర్వ కారణంగా ఉందన్నారు. దీనికి సహ కరించిన ఆసుపత్రి సిబ్బంది, గ్రామ పెద్దలు ప్రజలు ప్రోత్సాహంతోనే విజయం సాధించానని తెలిపారు. డా. మల్లికార్జున్, నర్సింగ్ ఆఫీసర్లు, జూనియర్ అసిస్టెంట్ దేవేందర్, టీబీ సూపర్వైజర్ లాలయ్య, ల్యాబ్ టెక్నీషియన్లు (ఎల్టీలు), పేషెంట్ కేర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బలం

సివిల్ సప్లై కమిషనర్‌ను కలిసిన తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



కల్వకుర్తి నవంబర్ 19 తెలంగాణ పత్రిక

ఈరోజు హైదరాబాద్‌లోని సివిల్ సప్లై కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి కమిషన్ సభ్యులతో కలిసి సివిల్ సప్లై కమిషనర్ వై. నాగిరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి ఆత్మీయంగా అభినందనలు తెలియజేశారు.

వేములవాడ మున్సిపల్ భూములను కాపాడాలి

– పోతు అనిల్ కుమార్ డిమాండ్



వేములవాడ, నవంబర్, 19, తెలంగాణ పత్రిక.

వేములవాడ పట్టణంలోని మున్సిపల్ భూములను కాపాడాలని పత్రిక ముఖంగా పోతు అనిల్ కుమార్ కోరారు.ఈ సంద ర్భంగా పోతు అనిల్ మాట్లాడుతూ. వేము లవాడ పట్టణంలో గతంలో గ్రామ పంచా యతీగా ఉన్నప్పుడు, నగర పంచాయతీగా మారిన తరువాత చాలా భూములు లెక్క లేకుండా పోయాయని అన్నారు.పట్టణం అభివృద్ధి చెందుతున్న తరుణంలో, భూకబ్జాదారులు లేఅవుట్ భూములను కబ్జా చేసి సొమ్ము చేసుకుం టున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.విలీన గ్రామాలైన కొనాయపల్లి, నాం పల్లి, శాత్రాజ్ పల్లిలో ఉన్న వెంచర్ల భూములను కమిషనర్ పరిశీలించి, ఒక కమిటీ వేసి వెంటనే కబ్జా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.కమిషనర్ వెంటనే వీటిపై చర్యలు తీసుకోని పక్షంలో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు.

ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలి

– ధర్మసాగర్ పీహెచ్‌సీ పరిధిలో 23 పోలియో బూత్‌ల ఏర్పాటుడ

–మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజ్‌కుమార్



ధర్మసాగర్, నవంబర్ 19 (తెలంగాణ పత్రిక):

ధర్మసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నవంబర్ 22న నిర్వహించనున్న ఎస్ఎన్ఐడీ పల్స్ పోలియో కార్యక్రమానికి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజ్‌కు మార్ తెలిపారు. పీహెచ్‌సీ పరిధిలో 50,343 జనాభా ఉండగా, ఐదు సంవత్సరాల లోపు పిల్లలు 4,391 మంది ఉన్నట్లు పేర్కొన్నారు. వీరి కోసం 23 పోలియో బూత్‌లు, మూడు రూట్లు, ఒక మొబైల్ టీమ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.అలాగే వ్యాక్సినేషన్ కోసం నాలుగు వాహనాలు, 175 ఓపీవీ వ్యాక్సిన్ వయల్స్ సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. వలస ప్రాంతాల్లోని ఏడు ప్రాంతాల్లో 93 వలస కుటుంబాలకు చెందిన 27 మంది చిన్నారులకు కూడా పోలియో చుక్కలు అందించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.గతంలో ఎన్ని పర్యాయాలు పోలియో చుక్కలు వేయించినప్పటికీ ఈ విడతలోనూ ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా రెండు పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని డాక్టర్ రాజ్‌కుమార్ కోరారు.

ముప్పారంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

– 3రోజుల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ సర్పంచ్ గుంటిపల్లి రేణుక



ధర్మసాగర్, నవంబర్ 19 (తెలంగాణ పత్రిక):

ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం గ్రామ సర్పంచ్ గుంటిపల్లి రేణుక ప్రారంభించారు. గ్రామ శివారులోని మార్కెటింగ్ గిడ్డంగుల సముదాయంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రానికి తొలిరోజే రైతులు పెద్ద సంఖ్యలో ధాన్యంతో తరలివచ్చారు.ఈ సందర్భంగా సర్పంచ్ రేణుక మాట్లాడుతూ రైతులు గ్రామంలోనే ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి మూడు రోజుల్లోనే రైతుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ అయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం మహేందర్, ఉపసర్పంచ్ తాళ్లపల్లి కుమారస్వామి గౌడ్, పంచాయతీ కార్యదర్శి ఆకారపు సురేష్, వార్డు సభ్యులు నరెడ్ల రాజేష్, ముంజ కృష్ణవేణి గౌడ్, శ్వేత సాగర్, హమాలీ సంఘం నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అందరిలోనూ ఆ నిజాయితీ ఉండాలి.. పర్సు యజమానికి అప్పగించి ఆదర్శంగా నిలిచిన వెంకటేష్

-రూ. 3,540 నగదుతో పాటు ఆధార్, ఇతర పత్రాలు సురక్షితంగా తిరిగి అప్పగింత

-వెంకటేష్‌ను శాలువాతో సత్కరించిన షాబాద్ ఎస్సై విజయ్ కుమార్



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 19 (తెలంగాణ పత్రిక)

నేటి సమాజంలో చిన్నపాటి వస్తువు దొరికినా సొంతం చేసుకోవాలనే ఆలోచన చేసే వారున్న తరుణంలో.. తనకు దొరికిన పర్సును యజమానికి చేరేలా చేసి నిజాయితీకి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు రంగారెడ్డి జిల్లా, షాబాద్ గ్రామానికి చెందిన తొంట వెంకటేష్. ఆయన చూపిన మానవత్వం, బాధ్యతాయుతమైన ప్రవర్తన పలువురి ప్రశంసలు అందుకుంటోంది. షాబాద్ మండల పరిధిలోని దామాలపల్లి గ్రామానికి చెందిన ఇటిక యాదమ్మ షాబాద్ బస్టాండ్ సమీపంలో తన పర్సును పొగొట్టుకున్నారు. అదే మార్గంలో వెళ్తున్న తొంట వెంకటేష్‌కు ఆ పర్సు కనిపించడంతో అందులోని వస్తువులను పరిశీలించి, వెంటనే షాబాద్ ఎస్సై విజయ్ కుమార్‌కు అప్పగించారు. పర్సులో లభించిన ఆధార్ కార్డు ఆధారంగా పోలీసులు యాదమ్మను గుర్తించి, ఆమెకు పర్సును తిరిగి అందజేశారు. అందులో రూ. 3,540 నగదుతో పాటు ఆధార్ కార్డు, ఇతర ముఖ్యమైన పత్రాలు ఉండటంతో బాధితురాలు ఊరట చెందారు. ఈ సందర్భంగా వెంకటేష్ ప్రదర్శించిన నిజాయితీని ఎస్సై విజయ్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. ఆయనను శాలువాతో సత్కరించి గౌరవించారు. ఇతరుల సొమ్ముపై ఆశపడకుండా బాధ్యతతో వ్యవహరించిన వెంకటేష్‌ను పలువురు కొనియాడారు. నిజాయితీకి మారుపేరుగా నిలిచిన వెంకటేష్ లాంటి వ్యక్తులు సమాజానికి స్ఫూర్తిదాయకమని, మానవత్వం ఇంకా సజీవంగానే ఉందని ఈ ఘటన మరోసారి నిరూపించిందని పలువురు అభిప్రాయపడ్డారు.

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షునిగా, బండారి రాజు ఏకగ్రీవ ఎన్నిక



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి: (తెలంగాణ పత్రిక) నవంబర్ 19



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి,ఎంఎంఎస్ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మొగుళ్లపల్లి మండల ఇన్చార్జి నోముల శ్రీనివాస మాదిగ తెలిపారు. బుధవారం రోజున మొగుళ్ళపల్లి అమ్మ గార్డెన్లో మండలంలోని అన్ని గ్రామాల ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల మాదిగలు హాజరై సమావేశాన్ని నిర్వహించుకుని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుగా బండారి రాజు మాదిగ, అధికార ప్రతినిధిగా పుల్యాల సంపత్ మాదిగ, ఉపాధ్యక్షుడిగా కుమ్మరి విజేందర్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా రేణికుంట్ల తిరుపతి మాదిగ, ఎంఎస్పి అధ్యక్షులుగా మిరపటి శ్రీనివాస్ మాదిగ, అధికార ప్రతినిధిగా జీడి రఘుపతి మాదిగ, ప్రధాన కార్యదర్శిగా రాజ్ కుమార్ ఎమ్మార్పీఎస్ మాదిగ మహిళా అధ్యక్షురాలుగా జన్నె సంధ్య మాదిగ,అధికార ప్రతినిధిగా వనపర్తి మరియమ్మ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా ఇన్చార్జి శ్యాంబాబు మండలంలోని నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మండలంలోని ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలను బలోపేతం చేస్తూ కృష్ణన్న పిలుపుమేరకు అన్న అడుగుదాడలో నడుస్తూ సంఘాలను బలపితం చేయాలని ఆయన కోరారు. ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు అంబాల చంద్రమౌళి మాదిగ మాట్లాడుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మండలాన్ని ముందు వరుసలో ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు దోర్నాల రాజేందర్ మాదిగ, మండల కో ఇన్చార్జి నేరెళ్ల ఓదెలు మాదిగ మాదిగమండలంలోని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మంగళపల్లి శ్రీనివాస్ మాదిగ మాదిగ దూడపాక భద్రయ్య మాదిగ రెంటాల సంపత్ మాదిగ అన్ని గ్రామాల మాదిగలు పాల్గొన్నారు

నూతన చేయూత పెన్షన్ మంజూరు పత్రాల పంపిణీ



మాడుగులపల్లి//నల్గొండ//నవంబర్ 19:(తెలంగాణ పత్రిక):-

మాడ్గులపల్లి మండల పరిధిలోని తోపుచర్ల గ్రామంలో గురువారం రోజు సర్పంచ్ నన్నెబోయిన పార్వతమ్మ రమేష్ చేతుల మీదుగా లబ్ధిదారులకు మంజూరైన చేయూత పెన్షన్ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన ప్రతి పేదవారికి సంక్షేమ ఫలాలు అందించాలనే లక్ష్యంతో పనిచేస్తోందని తెలిపారు. లబ్ధిదారులు ఈ పింఛన్లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పూసపాటి నరేష్, ఉప సర్పంచ్ వల్లపు నరేష్, వార్డు సభ్యులు వల్లభ దాస్ వేణు, మురుసు సతీష్, కనకయ్య, బిఆర్ఎస్ ఉపాధ్యక్షులు వల్లపు వీరన్న, రాచూరి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఓదెల మోడల్ స్కూల్ విద్యార్థుల ఎంపిక



ఓదెల. నవంబర్ 19 (తెలంగాణ పత్రిక)

ఇటీవల ఇల్లంతకుంట మండలంలోని గాలి పల్లి గ్రామంలో నిన్న జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ 17 కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మోడల్ స్కూల్ ఓదెల మండలం కు చెందిన శ్రీకృష్ణ పార్థ పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థుల రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి శిరీష ఫిజికల్ డైరెక్టర్ కుమారస్వామి ఉపాధ్యాయ బృందం మరియు తల్లిదండ్రులు అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

భారతదేశ ఉక్కు మహిళ ఇందిరాగాంధీ.



తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి శేర్లింగంపల్లి నియోజకవర్గం నవంబర్ 19.

బిహెచ్ఇఎల్ మెయిన్ గేట్ వద్ద ఉన్న ఇందిరా గాంధీ బొమ్మకు పూలమాలలు వేసి వారిని స్మరిస్తూ.తన పరిపాలన దక్షతతో భారత దేశ ఉక్కుమహిళగా పేరుగాంచిన వీరవనిత మాజీ ప్రధాని భారతరత్న ఇందిరా గాంధీ అని గురువారం ఇందిరాగాంధీ 109 వ జయంతి పురస్కరించుకొని బీహెచ్ఈఎల్ మెయిన్ గేట్ వద్ద ఇందిరా గాంధీ కి పూలమాలలు వేసి , పేదలకు ఆమె అందించిన సంక్షేమాని స్మరించుకుంటూ పూలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పెద్దలు మాట్లాడుతూ పేదలకు సంక్షేమం, అభివృద్ధిని దగ్గరికి చేసి భారతీయుల గుండెలో ఇందిరా గాంధీ పదిలంగా నిలిచిపోయారని తెలిపారు. ఆనాడు ఆ మహానేత ముందు చూపుతో చేపట్టిన సంక్షేమ పథకాల ఫలితంగా దేశం అభివృద్ధిలో వారి పాత్ర ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఈశ్వర్ సింగ్, నవీన్ ముదిరాజ్,ఎల్ రవీందర్,భాషా భాయ్, నరేష్,సామ్రాట్, పీటర్ పాల్,కాంగ్రెస్ పార్టీ మైనారిటీ చైర్మన్ హబీబ్ జాని,ఆఫీస్ జానీ తదితరులు పాల్గొన్నారు.

బాలికపై లైంగిక దాడి కేసులో నిందితుడికి ఏడేళ్ల కఠిన కారాగార శిక్ష

-రూ.20 వేల జరిమానా విధించిన ఫాస్ట్ ట్రాక్ పోక్సో కోర్టు

-కేసులో సమర్థవంతంగా పనిచేసిన పోలీస్ అధికారులు, సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 20నవంబర్

శంకరంపేట-ఎ పోలీస్ స్టేషన్ పరిధిలో 17 ఏళ్ల బాలికపై లైంగిక దాడికి పాల్పడిన వడ్డ సురేష్ అనే నిందితుడికి ఫాస్ట్ ట్రాక్ పోక్సో న్యాయస్థానం ఏడేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ. 20 వేల జరిమానా విధించినట్లు మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ తెలిపారు. కేసు వివరాల్లోకి వెళితే.. నిందితుడు సురేష్ బాలికకు ఇష్టం లేకపోయినా ప్రేమిస్తున్నానంటూ వెంటపడేవాడు. ఒకరోజు బాలిక పశువులను మేపేందుకు వెళ్లిన సమయంలో ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని నమ్మించి బలవంతంగా లైంగిక దాడికి పాల్పడ్డాడు. అనంతరం హైదరాబాద్‌కు వెళ్లిపోయిన నిందితుడు కొంతకాలం బాలికతో ఫోన్‌లో మాట్లాడాడు. 12.03.2022న పెళ్లి చేసుకుంటానని నమ్మించి హైదరాబాద్‌కు రావాలని బాలికను కోరాడు. దీంతో బాలిక శంకరంపేట-ఎ నుంచి అద్దె ఆటోలో హైదరాబాద్‌కు బయలుదేరింది. అయితే బాలిక ఒంటరిగా ప్రయాణిస్తుండటంపై అనుమానం వచ్చిన ఆటో డ్రైవర్ ఆమెను జోగిపేట పోలీస్ స్టేషన్‌లో అప్పగించాడు. పోలీసులు బాలికను ఆమె ఇంటి వద్దకు చేర్చారు. అనంతరం నిందితుడు పెళ్లి చేసుకోవడానికి నిరాకరిస్తున్నాడని బాలిక తన తల్లికి తెలపడంతో, ఆమె ఫిర్యాదు మేరకు 23.03.2022న శంకరంపేట-ఎ పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐ అశోక్ కుమార్ కేసు నమోదు చేశారు. ఈ కేసులో అప్పటి దర్యాప్తు అధికారి సీఐ జార్జ్ విచారణ చేపట్టి అవసరమైన సాక్ష్యాధారాలను సేకరించి న్యాయస్థానంలో సమర్పించారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాలయ్య సమర్థవంతంగా వాదనలు వినిపించారు. ఇరుపక్షాల వాదనలు, సాక్ష్యాధారాలను పరిశీలించిన ఫాస్ట్ ట్రాక్ పోక్సో న్యాయమూర్తి ఆర్.ఎం. సుభావళి నిందితుడికి ఏడేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ. 20 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన ఐఓ సీఐ జర్జ్, పీపీ బాలయ్య, శంకరంపేట ఎస్సై ప్రవీణ్ రెడ్డి, కోర్టు లైజన్ అధికారులు ఎస్సై విఠల్, కానిస్టేబుల్ కృష్ణ గౌడ్, సీడీఓ విటోబాలను జిల్లా ఎస్పీ అభినందించారు.



డిసెంబర్ 29 న దీక్షా దివస్ కు అధిక సంఖ్యలో తరలి రావాలి







-జగిత్యాల నియోజకవర్గ సన్నాహక సమావేశంలో

-బిఆర్ఎస్ నాయకులు పిలుపు

జగిత్యాల, నవంబర్ 19 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్ లో జగిత్యాల నియోజక వర్గ పరిధిలోని బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలతో డిసెంబర్ 29 న దీక్షా దివస్ సన్నాహక సమావేశం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి బీఆర్ఏస్ పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు శాసన మండలి ఉప నాయకుడు ఎల్. రమణ జగిత్యాల జిల్లా ప్రజా పరిషత్ మాజీ ఛైర్పర్సన్ దావా వసంత సురేష్ పాల్గొనీ మాట్లాడారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అలుగునూరు లో డిసెంబర్ 29 న దీక్షా దివస్ కు తరలి రావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష్యంగా కేసీఆర్ శాసన సభ పదవికి ఉప సభపతి పదవికి రాజీనామా చేసి ఉద్యమించారని తెలిపారు. రేవంత్ రెడ్డికి ప్రతి రోజు కెసిఆర్ కేటీఆర్ ను తిట్టంది నిద్ర పట్టడం లేదని ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడం చేతకాక బీఆర్ఎస్ నాయకులను తిట్టడం కోసమే బహిరంగ సభలు నిర్వహిస్తున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షా చేపట్టేందుకు వెళ్తున్న కారును అరెస్ట్ చేసిన అలుగునూరులో దీక్షాదివస్ నిర్వహించనున్నట్టు తెలిపారు. కేసీఆర్ దీక్షతో తెలంగాణ రాష్ట్ర ప్రకటన వచ్చిందని తెలంగాణ ఉద్యమ చరిత్రలో దీక్షా దివస్ ఒక చారిత్రక ఘట్టం అని అన్నారు. తెలంగాణ మలి దశ ఉద్యమంలో కేసీఆర్ త్యాగాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చి అందరిని ఏకతాటి పైకి తీసుకువచ్చి రాష్ట్ర సాధనకు బాటలు వేశారని తెలిపారు. సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు పెన్షన్ 2000 లకు పెంచి నీటి వనరులు చెరువులు పునరుద్ధరించి ప్రజల జీవన ప్రమాణస్థాయి పెంచారన్నారు. నేటి యువతకు బీఆర్ఎస్ అనాటి పోరాటం త్యాగాలు తెలిసే విదంగా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే అభివృద్ధి పేరిట పార్టీ మారి కాంట్రాక్ట్ ల కోసం బిల్లుల కోసం పనులు చేసుకుంటున్నారని చురకలంటించారు. బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని జగిత్యాలలో బీఆర్ఎస్ పార్టీ జెండ ఎగురవేయడం ఖాయం అన్నారు. కరీంనగర్ లోని అలుగునూరులో డిసెంబర్ 29 న కెటీఆర్ నిర్వహించబోయే దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయ వంతం చేసేందుకు వేలాదిగా తరలిరావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సర్పంచులు మున్సిపల్ మాజీ చైర్మన్లు మాజీ ప్రజా ప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మాజీ మండల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆక్స్ఫర్డ్ పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం





గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 19

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రం లోనీ ఆక్స్ఫర్డ్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం గురువారం రోజున ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులే ఒక రోజు ఉపాధ్యాయులుగా, అధికారులుగా బాధ్యతలు నిర్వహించి అందరినీ ఆకట్టుకున్నారు ఈసందర్భంగా మండల విద్యాశాఖ అధికారిగా ప్రధానోపాధ్యాయుడుగా పీఈటీగా విద్యార్థులు వ్యవహరించారు. ఈ సందర్భంగా ఎంఈవో వ్యవహరించిన విద్యార్థి పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల పని తీరు పై ఆరా తీసారు. విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు విద్యార్థులందరూ పాఠశాలకు ప్రతిరోజు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, ఉదయం నుంచి సాయంత్రం వరకు పాఠశాల నిర్వహణ, తరగతుల బోధన, హాజరు నమోదు, క్రీడా కార్యక్రమాలు తదితర బాధ్యతలను విద్యార్థులే స్వయంగా నిర్వహించారని పాఠశాలను ఎలా నడపాలి, బాధ్యత అంటే ఏమిటో ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు ప్రత్యక్షంగా తెలుసుకున్నారని తెలిపారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం పెంపొందించడమే ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశమని, విద్యార్థులు అద్భుతంగా బాధ్యతలు నిర్వహించారని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్కిరెడ్డి సంతోష్ రెడ్డి పంతుల వారి పద్మజ చేపూరి కిషన్ దేవరాజ్ తోపాటు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలకు మిక్కిలి ప్రాధాన్యత ఇస్తాం

- ఎన్ సి పి అధ్యక్షులు మద్దిశెట్టి సామేలు

-సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ జాతీయ బోర్డు సభ్యుడు తురక నరసింహను కలిసిన మద్దిశెట్టి

ఖమ్మం జిల్లా ప్రతినిధి: నవంబర్ 19 (తెలంగాణ పత్రిక)



సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండి పనిచేస్తామని నేషనల్ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ అధ్యక్షులు మద్దిశెట్టి సామెల్ అన్నారు. కేంద్ర సామాజిక న్యాయం సాధికారత మంత్రిత్వ శాఖకు సంబంధించిన నేషనల్ బోర్డు సభ్యులు తురక నరసింహని హైదరాబాద్‌లోని ఓ గెస్ట్ హౌస్‌లో మద్దిశెట్టి బృందం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మద్దిశెట్టి మాట్లాడుతూ భవిష్యత్తులో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో నిర్వహించనున్న సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని మద్దిశెట్టి బృందం తురక నరసింహని కోరింది. స్పందించిన ఆయన సేవా కార్యక్రమాల కోసం ఎప్పుడు పిలిచినా రావడానికి సిద్ధంగా ఉన్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి హరిబాబు, పలగాని శ్రీనివాస్ గౌడ్, సినీ హీరో సామాజిక సేవకుడు అప్సర్ ఆజాద్‌తో పాటు వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు చేరువ కావడమే లక్ష్యంగా ఈ సమావేశం జరిగినట్లు మద్దిశెట్టి సామేలు తెలిపారు.

పోరండ్ల గ్రామంలో 23 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ

-బండారి గార్డెన్స్‌లో లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలు అందజేత.



జగిత్యాల పట్టణం, (తెలంగాణ పత్రిక), నవంబర్ 19.

ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు పోరండ్ల గ్రామానికి చెందిన 23 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రొసీడింగ్ పత్రాలను బండారి గార్డెన్స్‌లో పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పోరండ్ల సర్పంచ్ నక్క హరీష్, ఎంపీడీఓ రమాదేవి, హౌసింగ్ ఏఈ సుధ, ఎంపీఓ రవిబాబు, ఉపసర్పంచ్ మల్లేశం, పీఏసీఎస్ డైరెక్టర్ నాగిరెడ్డి గంగారెడ్డి, జలేందర్, ఆరే రవి లబ్ధిదారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ఈ పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

కౌన్సిలర్ కోరుకంటి రాము చొరవతో కమలాకర్‌కు 4 వేల వికలాంగు పింఛన్



జగిత్యాల, నవంబర్ 19 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల పట్టణంలోని ఏడో వార్డుకు చెందిన అనుమల్ల కమలాకర్ ఎనిమిదేళ్ల క్రితం జరిగిన ప్రమాదంలో అంగవైకల్యానికి గురయ్యాడు. చికిత్స కోసం లక్షలాది రూపాయలు అప్పులు చేసి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. ఆయన పరిస్థితిని గుర్తించిన 7వ వార్డు కౌన్సిలర్ కోరుకంటి రాము చొరవ తీసుకుని నెలకు 4 వేల రూపాయల వికలాంగు పింఛన్ మంజూరు చేయించినట్లు గురువారం రాము ఓక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పింఛన్ మంజూరు పత్రాన్ని కమలాకర్‌కు అందజేశారు. రాష్ట్ర బీసీ సంఘం కార్యదర్శి ముసపట్ల లక్ష్మీనారాయణ దేవనపల్లి శంకర్ తదితరులు ఉన్నారు.

ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇంటి ఫినిషింగ్ కొరకు సిమెంటు అందజేత

కల్వకుర్తి నవంబర్ 19 తెలంగాణ పత్రిక

కడ్తాల్ మండలం మైసిగండి గ్రామ పంచాయతీ చెందిన బండారి శ్రీనివా స్ శ్రీరాములు కు తెలంగాణ మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ట్రస్టు ద్వారా ఇంటి ఫినిషింగ్ కొరకు సిమెంటు ఇప్పించడం జరిగింది ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ కు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రామన్న గిరి తదితరులు పాల్గొన్నారు.

ఓదెల మండల కేంద్రంలో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

ఓదెల, నవంబర్ 19: (తెలంగాణ పత్రిక)



ఓదెల మండల కేంద్రంలో భారత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న ఇందిరా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ ఐక్యత, సమగ్రత కోసం ఇందిరా గాంధీ చేసిన సేవలను స్మరించుకున్నారు. దేశ అభివృద్ధికి, పేద ప్రజల సంక్షేమానికి ఆమె తీసుకున్న నిర్ణయాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆమె ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మరియు సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పిట్టల రవికుమార్ ముదిరాజ్ గంగిశెట్టి ప్రభాకర్. కనికి రెడ్డి సతీష్. నిమ్మ నాయక్. ఆవాల ప్రసాద్ .చిట్ల రామ్ ముదిరాజ్ . పడాల భాగ్యలక్ష్మి రాజు . చొప్పరి సంధ్య కుమార్ ముదిరాజ్. భాస్కర్ రెడ్డి శంకర్. బొంగోని రమ శ్రీనివాస్ . పల్లె కనకయ్య. రాగిడి మంగా శ్రీనివాస్ రెడ్డి . గోలి లింగారెడ్డి. తంగేళ్ల నరసింహారెడ్డి . రంగు మల్లేష్ మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ నాయకులు చొప్పరి రాజయ్య ముదిరాజ్ గోపు నారాయణరెడ్డి తోపాటు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా బలం

GENERAL NEWS

గుడుంబా స్థావరంపై పోలీసుల దాడి



పాలకుర్తి నవంబర్ 19(తెలంగాణ పత్రిక):

పాలకుర్తి మండలం ముత్తారం దంతెలగడ్డ తండా వద్ద భూక్యా సోమ్లా తన చెలకలో గుడుంబా కాస్తుండగా పాలకుర్తి ఎస్ఐ సృజన్ కుమార్ ఆధ్వర్యంలో స్థావరంపై దాడి చేశారు.. ఈ సందర్భంగా బెల్లం పాకం గల కుండలని ధ్వంశీసం చేసి తన వద్ద నుండి 5 లీటర్ల గుడుంబాని స్వాదినం చేసుకొని కేసు నమోదు చేసారు..ఈ సందర్భంగా ఎస్ఐ ఊర సృజన్ కుమార్ మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ఎవరైనా పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు..

శ్రీసోమేశ్వర స్వామివారికి వెండి నాగా భరణం సమర్పించిన భక్తుడు

-రూ.1,80,000 విలువైన1 కేజీ22



గ్రాముల మిశ్రమ వెండి నాగాభరణం

పాలకుర్తి,నవంబర్ 19(తెలంగాణ పత్రిక):

పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన స్వయంభు శ్రీ సోమేశ్వర లక్ష్మినరసింహ స్వామి వారికి మిశ్రమ వెండి నాగాభరణం భక్తుడు సమర్పించి నట్లు ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న తెలిపారు. మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా మేడిచర్ల చెక్ పోస్ట్ కు చెందిన స్వామివారి భక్తుడు అనంతోజు రాజు-స్వర్ణలత దంపతులు రూ.1,80,000 విలువైన సోమేశ్వర స్వామికి 1022 గ్రాముల మిశ్రమ వెండి నాగాభరణం ఆలయానికి అందజేసినట్లు ఆమె తెలిపారు.

పెద్దవంగర లో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు!



పెద్దవంగర నవంబర్ 19:తెలంగాణ పత్రిక

భారతదేశ శ్రేయస్సు, ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా తన జీవితాన్ని అంకితం చేసి, దేశ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన ఉక్కు మహిళ, మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా పెద్దవంగర మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రంగు మురళి గౌడ్ ఆధ్వర్యంలోగురువారం ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశ ప్రజల సంక్షేమం, అభివృద్ధి, ఐక్యత కోసం ఆమె చేసిన విశేష సేవలను కాంగ్రెస్ నాయకులు స్మరించుకున్నారు. దేశం కోసం తన ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహోన్నత నాయకురాలిగా ఇందిరాగాంధీ సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పన్నీర్ వేణు, దాసరి శ్రీనివాస్, సీతారాం నాయక్, ముత్తినేని సోమన్న, ధరావత్ రమేష్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కల్వలో పాలం బడి పసుపు క్షేత్రాల పరిశీలన

నిర్మల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 10 (తెలంగాణ పత్రిక)



నిర్మల్ జిల్లా ఆత్మ సౌజన్యంతో దిలావర్పూర్ మండలం కల్వ గ్రామంలో నిర్వహించిన 'పొలం బడి' కార్యక్రమంలో భాగంగా వ్యవ సాయ, ఉద్యానవన అధికారులు, శాస్త్రవేత్త లు రైతులతో కలిసి పసుపు పంట పొలా లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్త డా.రాహుల్ విశ్వకర్మ, ఉద్యాన అధికారి మౌనిక, హెచ్ఈఓ పాల్గొని పసుపు పంటలో వచ్చే వివిధ తెగుళ్లు, పురుగుల నివారణ చర్యలు, పోషక లోపాల నివారణపై రైతులకు అవగాహన కల్పించారు. పసుపు పంటలో దుంప కుళ్ళు, దుంప ఈగ నివారణకు ఎకరానికి 2--3 కిలోల కార్బోఫ్యూరాన్ 3+, లీటరు నీటికి 2 మి.లీ. ఫిప్రోనిల్ వినియోగం, ఆకుమచ్చ తెగులు నివారణకు 0.4 గ్రాముల నేటివో, పోషక లోపాల నివారణకు 5 గ్రాముల 19:19:19 ఎరువును పిచికారీ చేయాలని సూచించారు. అనంతరం రైతులకు నీమ్ ఆయిల్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కల్వ ఉపసర్పంచ్, హరికృష్ణ ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీ బ్యాగారి శ్రీనివాస్ వార్డు మెంబర్ ప్రశాంత్ పాల్గొన్నారు.

గోదావరి పుష్కరాల పనులను సమన్వయంతో వేగవంతం చేయాలి

-భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

-పనులను నిర్దేశిత గడువులోగా నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలి

-బాసర ఆలయ పునర్నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

-జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా





నిర్మల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 19 (తెలంగాణ పత్రిక)

గోదావరి నది పుష్కరాల నిర్వహణకు సంబంధించి చేపడుతున్న అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన పనులను వివిధ శాఖల అధికారులు సమన్వయంతో వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు. పుష్కరాలకు తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేయాలని సూచించారు. గురువారం బాసర ఆలయ ఈఓ కార్యాలయంలో సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పుష్కరాల ఏర్పాట్ల పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పుష్కరాల కోసం చేపట్టిన పనులన్నింటినీ నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రతి శాఖాధిపతి తమ పరిధిలోని పనులను నిరంతరం పర్యవేక్షించాలని, నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. పుష్కర ఘాట్ల నిర్మాణం, భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, భూసేకరణ తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. గోదావరి నదిలో ప్రస్తుత నీటిమట్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న పనుల పురోగతిని ఎప్పటికప్పుడు ఫొటోల రూపంలో పంపించాలని ఆదేశించారు. పనులకు సంబంధించి అవసరమైన అనుమతులు, ప్రభుత్వపరమైన నిర్ణయాలు పెండింగ్‌లో ఉంటే వాటిని తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ పునర్నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు. ఆలయ నిర్మాణ పనులను నిర్దేశిత సమయంలోగా పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. పుష్కరాల సందర్భంగా వచ్చే ప్రముఖుల వసతి కోసం చేపడుతున్న భవన నిర్మాణ పనులపైనా పలు సూచనలు చేశారు. అనంతరం బాసరలో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని వివిధ అభివృద్ధి పనుల నిర్మాణాలకు అనువైన ప్రభుత్వ భూములను పరిశీలించారు. పరిసరాల్లో దంపింగ్ యార్డు ఏర్పాటుకు అనువైన స్థలాన్ని గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఇరిగేషన్ ఈఈ అనిల్, ఉద్యానవన శాఖ అధికారి రమణ, తహసీల్దార్ పవన్ చంద్ర, ఎంపీడీఓ రామకృష్ణ, సర్పంచ్ వెంకటేష్ గౌడ్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భైంసా గ్రీవెన్స్ డేలో ప్రజల సమస్యలు స్వయంగా విన్న ఎస్పీ జానకి షర్మిల

-ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు



నిర్మల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 19 (తెలంగాణ పత్రిక)

నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల గురువారం భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డేలో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. భైంసా సబ్‌డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదుపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, చట్టప్రకారం చర్యలు తీసుకొని సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. కుటుంబ సమస్యలకు సంబంధించి వచ్చిన ఫిర్యాదులపై షీ టీం సిబ్బంది ఇరువర్గాలతో మాట్లాడి కౌన్సిలింగ్ నిర్వహించారు. సమస్యలను పరస్పర అవగాహనతో పరిష్కరించుకునేలా సూచనలు చేశారు. భైంసాలోనే కౌన్సిలింగ్ సదుపాయం కల్పించడంతో బాధితులు సంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా గతంలో నిర్వహించిన గ్రీవెన్స్ డేలలో వచ్చిన ఫిర్యాదుల్లో ఇంకా పరిష్కారం కానివాటిపై ఎస్పీ సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులను ఆలస్యం చేయకుండా పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా పోలీస్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు గ్రీవెన్స్ డే మంచి అవకాశమని, ఈ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ తెలిపారు.

మిర్యాలగూడ జిల్లా ఏర్పాటుకు భాస్కరరావు చొరవ చూపాలి



మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ :(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడను జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చేందుకు మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు ప్రత్యేక చొరవ తీసుకోవాలని మిర్యాలగూడ జిల్లా సాధన సమితి కోరింది. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే భాస్కరరావును కలిసి జిల్లా ఏర్పాటు అంశంపై వినతిపత్రం అందజేసి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిసి ఎస్సి, ఎస్టీ జేఏసీ రాష్ట్ర నాయకులు తమ్ముడ బోయిన అర్జున్, మాజీ శాసనసభ్యులు తిప్పన విజయసింహారెడ్డి, దశరథ నాయక్, ఎండి షోయబ్, వీర కోటిరెడ్డి, తదితరులు పాల్గొని మిర్యాలగూడ జిల్లా ఏర్పాటు ఆవశ్యకతను వివరించి ఈ ప్రాంత అభివృద్ధి కోసం జిల్లా ఏర్పాటు ఎంతో అవసరమని పేర్కొన్నారు. మిర్యాలగూడ, నాగార్జున సాగర్, హుజూర్‌నగర్, నియోజకవర్గం కలుపుకొని సుమారు 8 లక్షలకు పైగా జనాభా 7లక్షల మంది ఓటర్లు ఉన్నారని సమితి పేర్కొంది, అదే విధంగా ఐదు మున్సిపాలిటీలు 17 మండలాలు రెండు రెవిన్యూ డివిజన్లో ఉన్నాయని వివరించారు. జిల్లా ఏర్పాటుకు అవసరమైన అన్ని వనరులు మిర్యాలగూడ ప్రాంతంలో అందుబాటులో ఉన్నాయని తెలిపింది. ఆసియా ఖండంలోనే పేరుగాంచిన రైస్ మిల్లర్లు, సిమెంట్ పరిశ్రమలు, నాగార్జునసాగర్ ప్రాజెక్టు, రైల్వే మార్గాలు మన జాతీయ రహదారులు, ఈ ప్రాంతంలో ప్రత్యేక గుర్తింపుగా ఉన్నాయని పేర్కొంది. 2016లో నూతన జిల్లాల పునర్వ్యవస్థీకరణ సమయంలో అప్పటి మాజీ శాసనసభ్యులు రేపాల శ్రీనివాస్ కు మిర్యాలగూడ జిల్లా ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేసింది అయినప్పటికీ నేటికి జిల్లా ఏర్పాటు అంశంపై విజ్ఞప్తి చేసిన విషయాన్ని జేఏసి గుర్తు చేసింది. మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి మిర్యాలగూడ జిల్లా ఏర్పాటు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని మిర్యాలగూడ జిల్లా సాధన సమితి విజ్ఞప్తి చేసింది.

ఝాన్సీ లక్ష్మీబాయి పోరాట స్ఫూర్తితో యువత దేశ నిర్మాణంలో ముందుండాలి

-TSSO రాష్ట్ర అధ్యక్షుడు వీ. లక్ష్మీనివాస్.



రాజేంద్రనగర్ ప్రతినిధి నవంబర్ 19 తెలంగాణ పత్రిక

తెలంగాణ సోషల్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ (ట్సూసా) రాజేంద్రనగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో రాజేంద్ర నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి వేడుకలను విద్యార్థులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్సూసా రాష్ట్ర అధ్యక్షులు వీ. లక్ష్మీనివాస్ హాజరై ఝాన్సీ లక్ష్మీబాయి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీ. లక్ష్మీనివాస్ మాట్లాడుతూ, ఝాన్సీ లక్ష్మీబాయి ధైర్యసాహసాలు, త్యాగనిరతి, దేశభక్తి నేటి యువతకు గొప్ప ఆదర్శమని అన్నారు. విద్యార్థి దశ నుంచే యువతలో దేశభక్తి, సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల చరిత్రను ప్రతి విద్యార్థి తెలుసుకోవాలని, వారి స్ఫూర్తితో దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థినులు ఆత్మవిశ్వా సంతో అన్ని రంగాల్లో రాణించాలని, మహిళా సాధికా రతకు యువత ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. విద్యార్థుల్లో చైతన్యం, దేశభక్తి, సామాజిక స్పృహ పెంపొందించడమే ట్సూసా ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్సూసా రాష్ట్ర అధికార ప్రతినిధి రమేష్ గౌడ్ రాజేంద్రనగర్ మండల కమిటీ నాయకులు, కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలి

-గురుకులాలు, హాస్టళ్లలో తనిఖీలు నిర్వహించి సమస్యలు పరిష్కరించాలి

-నిర్లక్ష్య అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాస్



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 19 (తెలంగాణ పత్రిక)

ప్రభుత్వ గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లు, మోడల్ స్కూళ్లు, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని బీఎస్పీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాస్ కోరారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం, పరిశుభ్రమైన వాతావరణం, మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ మేరకు గురువారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా రెవెన్యూ అధికారి శారదాదేవిని కలిసి బీఎస్పీ నాయకులతో వినతిపత్రం సమర్పించారు. అనంతరం దొడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ.. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ హాస్టళ్లు, గురుకులాలు, పాఠశాలల్లో అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించడంతో పాటు స్వచ్ఛమైన తాగునీరు, సరిపడా మరుగుదొడ్లు, స్నానపు గదులు అందుబాటులో ఉంచాలని కోరారు. హాస్టళ్లలో నాణ్యత లేని ఆహారం అందించే కాంట్రాక్టర్లపై, విధుల్లో నిర్లక్ష్యం వహించే వార్డెన్లు, అధికారులపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతి హాస్టల్‌లో విద్యార్థులతో ఫుడ్ కమిటీలు ఏర్పాటు చేసి భోజన నాణ్యతను పర్యవేక్షించాలని, విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు వైద్య శిబిరాలు నిర్వహించాలని కోరారు. హాస్టళ్లలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ ఇన్‌చార్జి పల్లాటి రాములు, జిల్లా నాయకులు అనంత రాములు, గ్యార మల్లేష్, కంబాలపల్లి శాంత, షాద్‌నగర్ అసెంబ్లీ ఇన్‌చార్జి తుప్పరి కుమార్, అసెంబ్లీ అధ్యక్షుడు శివగల ఆంజనేయులు తదితర బీఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

అనాధలకు వసతి కల్పించాలని వినతి



రెబ్బెన, నవంబర్ 19 (తెలంగాణ పత్రిక):

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండల కేంద్రంలో మండలంలోని గ్రామాలలో గల వృద్ధులు వికలాంగులు అనాధలకు వసతి కల్పించాలని ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు కు రెబ్బెన మండల నాయకులు గురువారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెబ్బెనలో అనాధలకు వసతి గృహం లేకపోవడంతో వారు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. స్పందించిన మాజీ ఎమ్మెల్యే సక్కు వసతి గృహం ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుంపుల విమలేష్ పూదరి సాయి పూదరి హరీష్ దుర్గం మహేష్ సంజీవని స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు దీకొండ సంజీవ్ కుమార్ పాల్గొన్నారు.

అర్హులైన వారందరికి పెన్షన్ అందించాలి



రెబ్బెన, నవంబర్ 19 (తెలంగాణ పత్రిక):

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలంలో పెన్షన్ కొరకు దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారందరికి పెన్షన్ అందించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. గురువారం ఆసిఫాబాద్లో డిఆర్డిఏ పిడి దత్తరామ్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వితంతు ఒంటరి మహిళ దివ్యాంగుల పెన్షన్ కొరకు దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారందరికీ పెన్షన్ అందించాలని కోరారు. అర్హత ఉండి దరఖాస్తు చేసుకున్న వారికి ఇప్పటి వరకు ప్రొసీడింగ్స్ అందక ఆన్లైన్లో పేర్లు కనిపించకపోవడంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారని అధికారులు స్పందించి అర్హులైన వారందరికి న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుంపుల విమలేష్ పూదరి హరీష్ ముంజం పురుషోత్తం దుర్గం మహేష్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పూదరి సాయి పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని మర్యాదపూర్వకంగా కలిసిన బీజేఎల్పీ నేత,ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



నిర్మల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 19 (తెలంగాణ పత్రిక)

నిర్మల్ నియోజకవర్గంలోని జాతీయ రహదారుల అభివృద్ధికి మరియు సిఆర్ఐఎఫ్ రోడ్ అండ్ నేషనల్ హైవే రోడ్ ప్రాజెక్ట్ లపై ఫండ్ నిధులు మంజూరు చేయాలని వినతి నిర్మల్: 85వ ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ కార్యక్రమంలో పాల్గొనేందుకు హైదరాబాద్కు విచ్చేసిన కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని బీజేఎల్పీ నేత,నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నిర్మల్ నియోజకవర్గంలోని రహదారుల అభివృద్ధికి సెంట్రల్ రోడ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ (సిఆర్ఐఎఫ్) రోడ్ మరియు నేషనల్ హైవే రోడ్ ప్రాజెక్ట్ ల నిధులు మంజూరు చేయాలని కోరుతూ చర్చించడం జరిగింది. దీనిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు.

మృతి చెందిన వెల్జాల్ గ్రామ గౌడ సంఘం సభ్యులు మురళీధర్ గౌడ్ కుటుంబానికి 10000ఆర్థిక సాయం అందజేత



కల్వకుర్తి నవంబర్ 19 తెలంగాణ పత్రిక

తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామానికి చెందిన ఆయిల్ మురళీ ధర్ గౌడ్ అకాల మరణం చెందడం జరిగింది వెల్జాల్ గ్రామ గౌడ సంఘం నాయకులు తిరుమణి రాఘవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఆయిల్ మురళీధర్ గౌడ్ అకాల మరణాన్ని చిందిస్తూ వారి కుటుంబానికి 10000 పదివేల రూపాయలు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తిరుమణి రాఘవేందర్ గౌడ్ అంజయ్య గౌడ్ సత్యనారాయణ గౌడ్ మల్లేష్ గౌడ్ యుగంధర్ గౌడ్ కిరణ్ కుమార్ గౌడ్ ప్రసాద్ గౌడ్ అవినాష్ గౌడ్ శ్రీశైలం గౌడ్ తదితరులు పాల్గొని ఆర్థిక సాయం అందజేయడం జరిగింది.

ఇందిరమ్మ బీమా అమలుపై సర్పంచులు, కార్యదర్శులకు అవగాహన



ఓదెల. నవంబర్ 19 (తెలంగాణ పత్రిక)

ఓదెల: ఇందిరమ్మ బీమా పథకాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా అమలు చేయడంపై సర్పంచులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పించారు. ఓదెల మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవో అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ బీమా పథకం అమలు విధానం, లబ్ధిదారుల వివరాల నమోదు, అవసరమైన పత్రాలు, ప్రభుత్వ మార్గదర్శకాలపై సర్పంచులు, కార్యదర్శులకు వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకం ప్రయోజనాలు అందేలా చూడాలని సూచించారు. బీమా పథకం అమలులో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పారదర్శకంగా విధులు నిర్వహించాలని, ప్రజలకు పథకంపై పూర్తి అవగాహన కల్పించాలని ఎంపీడీవో అనిల్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అనిల్ రెడ్డి తహసిల్దార్ మమ్మద్ షఫీ సూపర్డెంట్ తో పాటు మండలంలోని సర్పంచులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

భార్య ఆత్మహత్యకు కారణమైన భర్త అరెస్టు : నిరంజన్ రెడ్డి



కరీంనగర్ జిల్లా నవంబర్ 19 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

కరీంనగర్ రూరల్ మండలంలోని ఇరుకుల్ల గ్రామంలో ఈ నెల 9న వివాహిత స్రవంతి ఆత్మహత్యకు పాల్పడిన ఘటనలో ఆమె భర్త కు సంబంధం ఉందని కొత్తూరు సంపత్ ను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు మరో మహిళతో అక్రమ సంబంధం కొనసాగిస్తూ భార్యను వేధించడంతో ఆమె మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసుల విచారణలో వెళ్లడయింది కావున నిందితుడి పోను ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి తెలిపారుడ.

అర్హులైన వారందరికి పెన్షన్ అందించాలి



రెబ్బెన, నవంబర్ 19 (తెలంగాణ పత్రిక):

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలంలో పెన్షన్ కొరకు దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారందరికి పెన్షన్ అందించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. గురువారం ఆసిఫాబాద్లో డిఆర్డిఏ పిడి దత్తరామ్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వితంతు ఒంటరి మహిళ దివ్యాంగుల పెన్షన్ కొరకు దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారందరికీ పెన్షన్ అందించాలని కోరారు. అర్హత ఉండి దరఖాస్తు చేసుకున్న వారికి ఇప్పటి వరకు ప్రొసీడింగ్స్ అందక ఆన్లైన్లో పేర్లు కనిపించకపోవడంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారని అధికారులు స్పందించి అర్హులైన వారందరికి న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుంపుల విమలేష్ పూదరి హరీష్ ముంజం పురుషోత్తం దుర్గం మహేష్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పూదరి సాయి పాల్గొన్నారు.

ఖేలో ఇండియా యూత్ గేమ్స్ క్రీడాలు డిసెంబర్ 11 నుండి 22 కొనసాగుతాయి



జగిత్యాల, నవంబర్ 19 (తెలంగాణ పత్రిక):

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతున్న ఖేలో ఇండియా యూత్ గేమ్స్ 2026 వివిధ క్రీడా అంశాలలో డిసెంబర్ 11 నుండి 22, 2026 వరకు నిర్వహించబోతున్నారు. క్రీడల్లో భాగంగా జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ చేతుల మీదుగా నీలమణి లోగో ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లో కూడా ఆసక్తి పెంపొందించుకోవాలని క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ ఆత్మవిశ్వాసం పట్టుదలను పెంపొందిస్తాయని తెలిపారు. ఖేలో ఇండియా యూత్ గేమ్స్ వంటి జాతీయ స్థాయి క్రీడా కార్యక్రమాల్లో యువత భాగస్వామ్యం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవెన్యూ డివిజన్ అధికారి మధుసూదన్ జిల్లా విద్యాధికారి రాము జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్ మైనింగ్ శాఖ అధికారి జై సింగ్ జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి డాక్టర్ కోరుకంటి రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కొలనూరుకు పీఏసీఎస్ సొసైటీ మంజూరు..

ప్రభుత్వ విప్‌కు కాంగ్రెస్ నాయకుల పాలాభిషేకం

ఓదెల, నవంబర్ 19:(తెలంగాణ పత్రిక)



ఓదెల :మండలంలోని కొలనూరు గ్రామానికి నూతనంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) సొసైటీ మంజూరు కావడంతో గ్రామంలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. ఈ సందర్భంగా కొలనూరు రైతు వేదిక వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమావేశమై ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. కొలనూరు గ్రామానికి పీఏసీఎస్ సొసైటీ మంజూరు కావడం వల్ల స్థానిక రైతులకు వ్యవసాయ రుణాలు, ఎరువులు, విత్తనాలు తదితర వ్యవసాయ సంబంధిత సేవలు మరింత చేరువయ్యే అవకాశం ఉందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. రైతుల చిరకాల ఆకాంక్ష నెరవేరే దిశగా ఈ నిర్ణయం ఉపయోగపడుతుందని వారు హర్షం వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధికి, రైతుల సంక్షేమానికి కృషి చేసిన ప్రభుత్వ విప్ విజయరమణారావుకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మరియు సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి . గోపు నారాయణరెడ్డి ఆకుల సర్పంచులు మండల ఫోరం అధ్యక్షులు పిట్టల రవికుమార్ ముదిరాజ్ పల్లె కనకయ్య నిమ్మ నాయక్ గంగిశెట్టి ప్రభాకర్ నాయకులు బైరి రవి గౌడ్ తోపాటు ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు రెడ్డి రజనీకాంత్ గౌడ్ దొడ్డి శంకర్ గోలి లింగారెడ్డి రంగు మల్లేష్ చిట్ల రామ్ ముదిరాజ్ ఆవాల ప్రసాద్ పడాల రాజు మరియు కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రూ.5 లక్షల బీమాతో పేద కుటుంబాలకు అండగా ప్రభుత్వం

-ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై చేవెళ్లలో అవగాహన కార్యక్రమం.. రేపు కేజీఆర్ గార్డెన్‌లో నిర్వహణ

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 19 (తెలంగాణ పత్రిక)

పేద, బలహీన వర్గాల కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక సంక్షేమ పథకానికి శ్రీకారం చుట్టింది. కుటుంబానికి అండగా నిలిచే సంపాదనపరుడిని కోల్పోయినప్పుడు ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో పడకుండా ఆదుకునేందుకు రూ.5 లక్షల జీవిత బీమా భరోసాతో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నవంబర్ 19న ప్రారంభించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఈ పథకం ద్వారా రూ.5 లక్షల జీవిత బీమా అందించాలన్నది ప్రభుత్వ ప్రధాన సంకల్పం. కుటుంబానికి ప్రధాన ఆదాయ వనరుగా ఉన్న వ్యక్తి మరణించిన సందర్భంలో ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడం ఈ పథకం ప్రత్యేకత. పథకం నిబంధనల ప్రకారం 18 నుంచి 59 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన సంపాదించే వ్యక్తికి బీమా వర్తించనుంది. ఒక కుటుంబంలో ఒకరిని మాత్రమే ఈ పథకం కింద ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుంది. తద్వారా కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడంతో పాటు, విపత్కర పరిస్థితుల్లో బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవనుంది. ఈ పథకాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు చేవెళ్ల నియోజకవర్గంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆధ్వర్యంలో నవంబర్ 20వ తేదీ శుక్రవారం ఉదయం 10:30 గంటలకు చేవెళ్లలోని కేజీఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఈ కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమానికి చేవెళ్ల డివిజన్ పరిధిలోని అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని ఆహ్వానించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరాలనే లక్ష్యంతో అధికారులు సమన్వయంతో పనిచేయాలని, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు పథకంపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. పేద కుటుంబాలకు కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాకుండా, భవిష్యత్తుపై భరోసా కల్పించే దిశగా ఈ పథకం దోహదపడుతుందని సంబంధిత చేవెళ్ల డివిజన్ అధికారులు పేర్కొన్నారు.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా బిజినెస్

గోపనపల్లి తండాలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ

-పూజలో పాల్గొన్న రాగం హరి శంకర్ యాదవ్.



తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి శేర్లింగంపల్లి నియోజకవర్గం నవంబర్ 19.

గోపన్‌పల్లి తండాలో నిర్వహించిన మహా పడిపూజ కార్యక్రమానికి హాజరైన రాగం హరి శంకర్ యాదవ్. నల్లగండ్ల డివిజన్ పరిధిలోని గోపన్‌పల్లి తండాలో నిర్వహించిన మహా పడిపూజ కార్యక్రమానికి ఏ. శ్రీరాములు, ఏ. శేఖర్, ఏ. చరణ్ ఆహ్వానం మేరకు నల్లగండ్ల డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాగం హరి శంకర్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని, స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజు ముదిరాజ్, రవికుమార్, నరసింహ, రమేష్, యాదగిరి,ప్రవీణ్,అరుణ్,లోకేష్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

2012 బ్యాచ్‌కు చెందిన సబ్ ఇన్‌స్పెక్టర్లందరికీ ఒకేసారి సీఐ లుగా ప్రమోషన్లు కల్పించాలి

-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేసిన బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్

మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 19:(తెలంగాణ పత్రిక):-



2012 బ్యాచ్‌కు చెందిన కొంతమ ంది సబ్ ఇన్‌స్పెక్టర్లు ఇప్పటికే సీఐలుగా ప్రమోషన్లు పొంది మూడు సంవత్సరాలు గడుస్తున్నా, మరికొంత మందికి ఇప్పటికీ ప్రమోషన్లు కల్పించకపోవడం అన్యాయమని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అన్నారు. ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ ముఖ్యంగా వరంగల్ రేంజ్ పరిధిలోని 2012 బ్యాచ్‌కు చెందిన కొంతమంది ఎస్ఐలు సీఐలుగా ప్రమోషన్లు పొంది ఎనిమిది సంవత్సరాలు అయినప్పటికీ అదే బ్యాచ్‌కు చెందిన ఇతర ఎస్ఐలకు ప్రమోషన్లు కల్పించకపోవడం పట్ల ఓకే బ్యాచ్కు చెందినవారు సీనియర్ జూనియర్ ఆఫీసర్లుగా ఉండాల్సి వస్తుందన్నారు. ఒకే బ్యాచ్‌కు చెందిన పోలీస్ అధికారుల విషయంలో ప్రమోషన్లలో ఇంతటి వ్యత్యాసం ఎందుకు? ప్రమోషన్ల విషయంలో అందరికీ సమాన న్యాయం జరగాలి. ఒకే బ్యాచ్‌కు చెందిన అధికారుల మధ్య వివక్ష లేకుండా,రాష్ట్ర ప్రభుత్వం,డీజీపీ తక్షణమే స్పందించి 2012 బ్యాచ్‌కు చెందిన సబ్ ఇన్‌స్పెక్టర్లందరికీ ఒకేసారి సీఐలుగా ప్రమోషన్లు కల్పించాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి జేఏసీ చైర్మన్ బొల్లేపల్లి స్వామి గౌడ్,మాదిగ కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నకిరేకంటి సైదులు మాదిగ, జేఏసీ నాయకులు అంబేద్కర్,తెలంగాణ విద్యార్థి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు చెవిటి అర్జున్, గిరిజన సంఘం నాయకులు కొర్ర గోపాల్ నాయక్ తదితరులు ఉన్నారు.

డబుల్ రోడ్డు నిర్మాణానికి రూ.6.30 కోట్లు మంజూరు

-హర్షం వ్యక్తం చేస్తూ తండాలో సంబరాలు



ఓదెల. నవంబర్ 19 (తెలంగాణ పత్రిక)

ఓదెల: మండలంలోని తండా గ్రామానికి మరో అభివృద్ధి పనికి నిధులు మంజూరు కావడంతో గ్రామస్థుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. నాంసానిపల్లి నుంచి లంబాడి తండా మీదుగా కొలనూరు రోడ్డు వరకు డబుల్ రోడ్డు నిర్మాణం కోసం రూ.6.30 కోట్ల నిధులు మంజూరు కావడంతో గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ తండా గ్రామంలో సర్పంచ్ నిమ్మా నాయక్ ఆధ్వర్యంలో గ్రామస్థులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేసుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. డబుల్ రోడ్డు నిర్మాణం పూర్తయితే రాకపోకలు సులభతరమ వుతాయని, ప్రయాణ సమయం తగ్గడంతో పాటు గ్రామ ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని గ్రామస్థులు తెలిపారు. రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు కావడం పట్ల సర్పంచ్ నిమ్మా నాయక్‌తో పాటు గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో.మండల పార్టీ నాయకులు మరియు తండా సర్పంచ్ నిమ్మా నాయక్ ఉప సర్పంచ్ లింగేష్ నాంసానిపల్లి సర్పంచ్ గంగిశెట్టి ప్రభాకర్ ఉప సర్పంచ్ ఇరవేన శ్రీకాంత్ తోపాటు రెండు గ్రామాల పాలకవర్గ సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

జీవిత బీమా పథకం క్యాంపుల ప్రారంభం - కలెక్టర్ దివాకర టిఎస్

ఖమ్మం జిల్లా ప్రతినిధి: నవంబర్ 19 (తెలంగాణ పత్రిక)

ప్రతి కుటుంబానికి జీవిత బీమా భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో దశల వారీగా నెల రోజుల పాటు క్యాంపుల నిర్వహణ రేషన్ కార్డు ఆధారంగా కుటుంబ సభ్యులు, బీమా పొందే వ్యక్తి, నామినీ వివరాల నమోదు చేస్తారు. ఇతర ప్రభుత్వ బీమా పథకాలు ఉన్నా ఇందిరమ్మ కుటుంబ బీమాకు అర్హత ఉంటుంది. ప్రతి కుటుంబానికి జీవిత బీమా భద్రత కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం క్యాంపులు నేటి నుండి ప్రారంభం కానున్నాయని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రతి గ్రామం, మున్సిపాలిటీల పరిధిలోని వార్డులో దశలవారీగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం క్యాంపులు నిర్వహించడం జరుగుతు ందని, తెలిపారు. నెల రోజులలోగా అన్ని గ్రామాలు, వార్డుల్లో క్యాంపుల నిర్వహణ పూర్తి చేస్తామని కలెక్టర్ చెప్పారు. జిల్లా స్థాయిలో, మండలాల్లో ఎంపిక చేసిన గ్రామాల్లో శుక్రవారం నుంచి పథకం రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమవుతుందని అన్నారు. ప్రతి మండలంలోని అన్ని గ్రామాల్లో దశలవారీగా క్యాంపులు నిర్వహించి కుటుంబాల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామని అన్నారు. ప్రస్తుతం రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సంబంధించిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు మాత్రమే అవకాశం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. రేషన్ కార్డు ఉన్న కుటుంబాలు తమ రేషన్ కార్డును తీసుకుని సమీపంలోని క్యాంపునకు రావాలని సూచించారు. కార్డు నంబర్ ద్వారా కుటుంబ సభ్యుల వివరాలను తెలుసుకుని, కుటుంబంలో ఎవరి పేరు మీద బీమా చేయాలి, నామినీలు ఎంతమంది, వారి కి చెల్లించాల్సిన భీమా వివరాలను శాతాల వారిగా సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామని తెలిపారు. ప్రజలకు ఇప్పటికే రైతు బీమా, చేనేత బీమా, బీడీ కార్మికుల బీమా, భవన నిర్మాణ రంగ కార్మికుల బీమా మొదలగు ఇతర ప్రభుత్వ బీమా పథకాలు అమలులో ఉన్నప్పటికీ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చని స్పష్టం చేశారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు సమర్పించే ముందు నమోదు చేసిన వివరాలన్నింటినీ లబ్ధిదారులకు మరోసారి పూర్తిగా చదివి వినిపిస్తామని, వారి అంగీక ారం తీసుకున్న తర్వాతే దరఖాస్తును ఆన్‌లైన్‌లో సమర్పించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రిజిస్ట్రేషన్ సమయంలో అందించిన మొబైల్ నంబ ర్‌కు దరఖాస్తు ఐడీ, సంబంధిత సమాచారం ఎస్ఎం ఎస్ రూపంలో అందుతుందని పేర్కొన్నారు. క్యాంపు ల్లో భౌతికంగా దరఖాస్తులు సమర్పించడం, రసీదులు జారీ చేయడం ఉండదని కలెక్టర్ స్పష్టం చేశారు. క్యాంపు కౌంటర్ వద్ద ఏర్పాటు చేసిన రిజిస్టర్‌లో రేషన్ కార్డు వివరాలు, ట్రాన్సాక్షన్ ఐడీ, బీమా పొందే వ్యక్తి పేరు, నామినీ పేరు నమోదు చేసి సంబంధిత దరఖాస్తుదారుడి సంతకం తీసుకోవడం జరుగుతుం దని తెలిపారు. రేషన్ కార్డు లేని కుటుంబాల వివరాల నమోదుకు ఆన్‌లైన్‌లో అవకాశం అందుబా టులోకి వచ్చిన వెంటనే వారి దరఖాస్తులను కూడా



స్వీకరించి, అట్టి దరఖాస్తులను ఆన్ లైన్ లో నమోదు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి జీవిత బీమా భద్రత కల్పించా లన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఈ దిశగా జిల్లాలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం రిజిస్ట్రేషన్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపట్టామని కలెక్టర్ తెలిపారు. ప్రజలు తమ రేషన్ కార్డులతో సమీపంలోని క్యాంపులకు హాజరై రిజిస్ట్రేషన్ ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

బీఆర్ఎస్ కంచుకోటలో సీఎం రేవంత్ పంజా.. సిద్దిపేట వేదికగా తీవ్ర విమర్శలు..!

మాజీ మంత్రి హరీశ్‌రావు సొంత ఇలాకా సిద్దిపేట గడ్డపై నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ అగ్రనేతలపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. సిద్దిపేటలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో 'ఇందిరమ్మ కుటుంబ బీమా' పథకాన్ని ప్రారంభించిన అనంతరం సీఎం ప్రసంగిస్తూ.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి హరీశ్‌రావు బీఆర్ఎస్ పార్టీలో ఉండరని, ఆయన బీజేపీతో టచ్‌లో ఉన్నారని ఆరోపించారు. ఒకవేళ అది అబద్ధమైతే సిద్దిపేట ఎల్లమ్మపై ఒట్టు వేసి నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. 2029లో సిద్దిపేట గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తే నియోజకవర్గానికి మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చారు.

వైఎస్ఆర్ భిక్షతోనే హరీశ్‌రావుకు మంత్రి పదవి:

2004లో కనీసం వార్డు మెంబర్‌గా కూడా గెలవని హరీశ్‌రావుకు నాటి సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి తన తొలి కేబినెట్‌లో మంత్రి పదవి ఇచ్చి రాజకీయ భిక్ష పెట్టారని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. అయితే, మంత్రి అయ్యాక సిద్దిపేటలో కాంగ్రెస్ పార్టీ లేకుండా చేయాలని హరీశ్‌రావు కుట్ర పన్నారని ఆరోపించారు. గతంలో చైతన్య, నారాయణ విద్యాసంస్థలను వ్యతిరేకించిన ఆయన, నేడు ఆ కాలేజీలకే పాలు సరఫరా చేస్తున్నారని ఎద్దేవా చేశారు. అంతకుముందు సీఎం 2 కిలోమీటర్ల మేర భారీ ర్యాలీ నిర్వహించి, రూ. 550 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.

మెడికల్ కాలేజీకి మదన్‌మోహన్ పేరు:

తెలంగాణ తొలిదశ ఉద్యమంలో సిద్దిపేట నుంచి ఆత్మగౌరవాన్ని చాటిన దివంగత నేత అనంతుల మదన్‌మోహన్ పేరును తుడిచిపెట్టేందుకు కేసీఆర్, హరీశ్‌రావు ప్రయత్నిస్తున్నారని సీఎం మండిపడ్డారు. నాడు కేసీఆర్‌కు రాజకీయ జీవితం ఇచ్చిందే మదన్‌మోహన్ అని గుర్తుచేస్తూ, సిద్దిపేట మెడికల్ కాలేజీకి మదన్‌మోహ న్ పేరు పెట్టాలని అధికారికంగా ఆదేశాలు జారీ చేస్తామని ప్రకటించారు.

ఫామ్‌హౌస్‌లు, అవినీతిపై నిలదీత:

తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన శ్రీకాంతాచారి తల్లికి పదేళ్ల పాలనలో ఏ పదవీ ఇవ్వని కేసీఆర్.. తన కుటుంబ సభ్యులు, బంధువులకు మాత్రం ఉన్నత పదవులు కట్టబెట్టారని రేవంత్ విమర్శించారు. ఉద్యమకారుల కుటుంబాలు అప్పుల్లో ఉంటే.. రంగనాయక్ సాగర్, కొండపోచమ్మ సాగర్, జన్వాడ వద్ద కేసీఆర్, హరీశ్‌రావు, కేటీఆర్‌లకు వందల ఎకరాల ఫామ్‌హౌస్‌లు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. బతుకమ్మ చీరల కొనుగోలులోనూ అక్రమాలు జరిగాయని ఆరోపించిన సీఎం, నవంబర్ 26న కోటి మంది మహిళలకు నాణ్యమైన ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తామని వెల్లడించారు. ఆస్తి వాటా ఇవ్వాల్సి వస్తుందనే కారణంతోనే సొంత చెల్లి కవితను కేటీఆర్ బయటకు పంపారని విమర్శించారు. ఒక్క కుటుంబ ఆధిపత్యం నడవదు మహేశ్‌కుమార్‌గౌడ్, సీతక్క సిద్దిపేట ఎవరి జాగీరు కాదని, ఇక్కడ ఇకపై ఒక్క కుటుంబ ఆధిపత్యం సాగదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. సిరిసిల్లలో మొదలైన కాంగ్రెస్ జైత్రయాత్ర సిద్దిపేటకు చేరిందని పేర్కొన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ.. మహిళల సంక్షేమమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు చేస్తున్నామని, కొత్తగా 4.75 లక్షల పింఛన్లు మంజూరు చేశామని తెలిపారు..

గొప్ప రోడ్లే దేశాలను ధనిక దేశాలుగా మారుస్తాయి.. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం సహకరించాలి సీఎం రేవంత్ రెడ్డి

దేశంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆందోళన వ్యక్తం చేశారు. ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ ప్రారంభ కార్యక్రమంలో ఈ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో రహదారులతో పాటు ఇతర మౌలిక వసతులకు ప్రాధాన్యం ఇస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. 2047 వరకు రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఎకనామీగా చేయాలని ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు. హైదరాబాద్ హెచ్ఐసీసీలో ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ సదస్సును కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రారంభించారు. 'కనెక్టింగ్ రోడ్స్ క్రియేటింగ్ టుమారో' ఇతివృత్తంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. డిసెంబరు 7, 8, 9 తేదీల్లో ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నామని సీఎం పేర్కొన్నారు. దేశాభివృద్ధిలో పెట్టుబడుల సాధనలో ఈ సమ్మిట్ కీలకమని తెలిపారు. "మంచి రోడ్లు లేకుండా ఏ దేశం కూడా అభివృద్ధి చెందదు. ధనిక, అభివృద్ధి చెందిన దేశాలు గొప్ప రోడ్లను నిర్మించవు. గొప్ప రోడ్లే దేశాలను ధనిక, అభివృద్ధి చెందిన దేశాలుగా మారుస్తాయి. పారిశ్రామిక క్లస్టర్లను అనుసంధానించే బలమైన రోడ్ నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేయడంపై మా దృష్టి ఉంది. గడ్కరీ జీ, జాతీయ ప్రయోజనాలు, జాతీయ భద్రత, మౌలిక సదుపాయాలు, ప్రజల సంక్షేమం వంటి అంశాల్లో రాజకీయాలు ఉండవని నేను గట్టిగా నమ్ముతున్నా. సమయం వచ్చినప్పుడు మనం ఎన్నికల్లో పోరాడుదాం. కానీ మిగిలిన సమయంలో దేశ అభివృద్ధిపై దృష్టి పెడదాం. జాతీయ అభివృద్ధిలో తెలంగాణ తన వంతు పాత్ర పోషించేలా నేను చూస్తాను. ఇప్పుడు నా రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం కూడా మద్దతు ఇవ్వాలి" - రేవంత్ రెడ్డి, తెలంగాణ సీఎం రోడ్ కనెక్టివిటీలో ప్రపంచంలోనే భారత్ నంబర్ వన్‌గా ఉందని నితిన్ గడ్కరీ చెప్పారు. మౌలిక వసతుల కల్పనలో సాంకేతికత కీలక పాత్ర పోషిస్తోందన్నారు. జాతీయ రహదారుల నిర్మాణంలో నాణ్యత పాటిస్తున్నట్లు తెలిపారు. రోడ్లు మంచిగా ఉంటే భారీగా పెట్టుబడులు వస్తాయని వివరించారు. అయితే పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రోడ్డు భద్రత విషయంలో మనం ప్రజల ప్రాణాలను కాపాడాలన్నారు. రోడ్లపై ఎలాంటి బ్లాక్ స్పాట్లు ఏర్పడకుండా



ఉండేందుకు ప్రతి ఇంజినీర్ పూర్తి బాధ్యత తీసుకుని పనిచేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. "దేశంలో రోడ్డు ప్రమాదాలు కన్నీళ్లు తెప్పిస్తున్నాయి. ఈ మాటలు చెప్పడం కొంచెం ఇబ్బందిగా ఉన్నా.. చెప్పక తప్పని పరిస్థితి. ఏటా రోడ్డు ప్రమాదాల్లో లక్షల మంది చనిపోతున్నారు. వారిలో ఎక్కువ మంది యువకులే ఉంటున్నారు. ఈ రోడ్లపై ప్రమాదాలు ఎందుకు జరుగుతున్నాయి? డీపీఆర్‌లు ఎలా తయారవుతున్నాయి? ఒక్క డీపీఆర్ కూడా సరిగ్గా తయారు కావడం లేదు. ఈ పదం వాడుతున్నందుకు క్షమించండి. ఇకపై రోడ్లపై బ్లాక్ స్పాట్స్ కనిపించకూడదు. బ్లాక్ స్పాట్ ఉండకుండా చూడాల్సిన బాధ్యత ఇంజినీర్లదే" - నితిన్ గడ్కరీ, కేంద్ర మంత్రి ఎన్హెచ్-65ను ఆరు లైన్లుగా విస్తరించాలి త్రిపుల్ ఆర్ ఉత్తర భాగం పనులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలపాలని గడ్కరీకి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్-విజయవాడ ఎన్హెచ్-65ను ఆరు లైన్లుగా విస్తరించాలని కోరారు. హెచ్ఐసీసీలో జరుగుతున్న ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ సదస్సు ఈనెల 22 వరకు కొనసాగుతుంది. దేశవ్యాప్తంగా రోడ్లు, జాతీయ రహదారుల రంగానికి చెందిన నిపుణులు సహా సుమారు 3,500 మంది పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

శివసాగర్, సాబ్లే వాఫ్రే బీడీ యాజమాన్యం తో తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూచర్చ లుసఫలం

-ఆందోళన తక్కలికంగా విరమణ

కామారెడ్డి ,నవంబర్ 19, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



శివసాగర్, సాబ్లే వాఫ్రే బీడీ కంపనీ నిజామాబాదు హెడ్ ఆపిసు పరిధిలో,నిజామాబాదు, కామారెడ్డి, కరీంనగర్, సిరిసిల్ల, జగిత్యాల, ఆదిలాబాదు, నిర్మల్, మెదక్, తదితర జిల్లా ల్లో పనిచేయు బీడీ కార్మికులకు ,ప్యాకర్లకు, టేకేదార్లకు నెలలో 8,రోజు మాత్రమే పని కల్పిస్తుంది, నేల 26,రోజు ల చేతినిండా పని ఇవ్వాలని, నేలలో 26,హాజరు వేయాలని, బ్రాంచికి 48, పిఎఫ్నెంబర్లు తగ్గకుండా ఇవ్వాలని, ప్రతి నెల 5,తేదీ లోపు బట్వాడా (జీతాలు) ఇవ్వాలని, వెయ్యి బీడీ లకు నాణ్యమైన ఆకు,ఇవ్వాలని, తదితర సమస్య మా తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం ఆద్వర్యంలోతేదీ-10-11-2026,రోజు న నిజామా బాద్, లేబర్ ఆపిసులో,అసిస్టెంట్ లేబర్ కమిషనర్, ఇన్ చార్జ్, డిప్యూటీ లేబర్ కమిషనర్ శ్రావణి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది, అప్పటికే వివిధ బీడీ సెంటర్లలో కార్మికులు టేకేదార్లు,పని బందు చేయడం జరిగింది, మా ఆందోళన దిగివచ్చన పై యాజమా న్యం తో గురువారం నిజామాబాదు లేబర్ కార్యాల యం లో ఇన్ చార్జ్ డీసీఎల్ఓవణి సమక్షంలో 3,గంటలకు పైగా జరిగిన ఈ చర్చలకు కంపెనీ జనరల్ మేనేజర్, ధర్మేంద్ర గాంధీ, సుప్రవేదర్, అశోక్,లక్ష్మి కాంత్,తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ, రాష్ట్ర అధ్యక్షులు, యస్, సిద్దిరాములు, బిఎల్ టీయూ రాష్ట్ర అధ్యక్షులు, దండి వెంకట్,తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు,నాగారపు యెల్లయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, యం,ఆం జనేయులు, రాష్ట్ర నాయకులు,కమ్మరి సదానందం, రాష్ట్ర కోషదికారి,సైయ్యద్, బహుజన లెప్ట్,మహిళల సంఘం,రాష్ట్ర అధ్యక్షురాలు, లత,బీడీ కార్మికులు, ప్యాకర్లు, టేకేదార్లు, తదితరులు పాల్గొన్నారు, అనం తరం పై యాజమాన్యం దిగివచ్చి,8,రోజులకు,రెండు రోజు అదనంగా పెంపుదల ఒప్పుకున్నారు,అంటే నెలకు,పదిరోజుల పని ఇవ్వడానికి, ఒప్పుకున్నారు, మరియు, అందరికీ పి,యప్,నెంబర్లు, మరియు, నెలకు,26,రోజుల హాజరు, అకు సమస్య పై,రెండు రోజు ల్లో,పై యాజమాన్యం తో మాట్లాడి,లేదా సెట్ వచ్చిన తర్వాత మాట్లాడి పరిష్కారం చేస్తామని చెప్పారు,అందువల్ల చర్చలు,పక్షింగా విజయం ఆందోళన తక్కలికంగా,విరమించాడం జరుగుతుంది శుక్రవారం టేకేదార్లు తంబకు సెంటర్లు తీసుకుని కార్మికులకు పని కల్పించాలని కోరుతున్నారు.

పురుషుల సేవలు సమాజానికి ఆదర్శం





-దమ్మపేట పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ పురుషుల దినోత్సవ వేడుకలు

తెలంగాణ పత్రిక దమ్మపేట, నవంబర్ 19

సమాజ నిర్మాతీణంలో పురుషుల పాత్ర, కుటుంబం పట్ల వారి బాధ్యతలు, అభివృద్ధిలో వారు అందిస్తున్న సేవలను గుర్తిస్తూ దమ్మపేటలోని ప్రధానమంత్రి పాఠశాల పథకం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం అంతర్జాతీయ పురుషుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి శు భాకాంక్షలు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి. ఉషారాణి ఆధ్వర్యంలో పురుష ఉపాధ్యాయులతో కలిసి కేక్ కట్ చేసి వారికి దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు. మహిళా ఉపాధ్యాయినులు పురుష ఉపాధ్యాయులను అభినందిస్తూ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. వినోద కార్యక్రమాలు.. బహుమతుల ప్రదానం వేడుకల్లో భాగంగా పురుషుల బాధ్యతలు, సమాజంలో వారి ప్రాధాన్యతపై మాట్లాడారు. అనంతరం సరదా ప్రశ్నలు, వినోదభరిత పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. దీంతో పాఠశాల ప్రాంగణంలో సందడి నెలకొంది. పురుషుల సేవలకు గుర్తింపు కుటుంబ పోషణతో పాటు విధి నిర్వహణ, సామాజిక బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ సమాజ అభివృద్ధికి తోడ్పడుతున్న పురుషుల సేవలను గుర్తించి గౌరవించడమే ఈ వేడుకల ప్రధాన ఉద్దేశమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు టి. ఉషారాణి, ఉపాధ్యాయినులు, ఉపాధ్యాయులు పాల్గొని వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు.

భూముల ఠీ-సర్వే పనుల పరిశీలన -- రైతులు, పట్టాదారుల భూముల హద్దుల నిర్ధారణకు చర్యలు

-కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి ,నవంబర్ 19, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాబాన్సువాడ మండల పరిధిలోని వాసుదేవపల్లి రెవెన్యూ గ్రామంలో చేపట్టిన భూముల రీ-సర్వే, గ్రామ సరిహద్దుల నిర్ధారణ పనులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పరిశీలించారు. ఈ సందర్భ ంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి రైతు, పట్టాదారుడికి సంబంధించిన భూముల హద్దు లను క్షేత్రస్థాయిలో ఖచ్చితంగా గుర్తించి, భూముల విస్తీర్ణం, సరిహద్దులు తదితర వివరాలను సమగ్రంగా పరిశీలించి రికార్డుల్లో నమోదు చేయాలని అధికారు లను ఆదేశించారు. రీ-సర్వే ద్వారా భూముల వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా భూ రికార్డులను సరి చూసి, ఎలాంటి వ్యత్యాసాలు లేకుండా పారదర్శకం గా సర్వే ప్రక్రియను నిర్వహిం చాలని సూచించారు. రైతులు, పట్టాదారులు తమ భూములకు సంబం ధించిన హద్దులు, విస్తీర్ణం తదితర వివరాలను క్షేత్రస్థా యిలో పరిశీలించుకోవడానికి ఈ రీ-సర్వే ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపా రు. భవిష్యత్తులో భూ సంబంధిత వివాదాలకు తావు లేకుండా ప్రతి భూ మికి సంబంధించిన వివరాలను కచ్చితత్వంతో నమో దు చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్ర కారం రీ-సర్వే, గ్రామ సరిహద్దుల నిర్ధారణ పనులను పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులకు సూచి ంచారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవె న్యూ) విక్టర్, బాన్సువాడ రెవెన్యూ డివిజనల్ అధికారి రవీందర్ రెడ్డి, బాన్సువాడ తహసీల్దార్ రాజా నరే ందర్ గౌడ్, ఉప సర్వేయర్ తిరుమలేష్, సర్వేయర్ మ ధు, లైసెన్స్ పొందిన సర్వేయర్లు సాజిద్, అలీం ఖాన్, గిర్దావర్ రాజు, జూనియర్ సహాయకుడు, గ్రామ ప్ర ణాళిక అధికారి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తిరుపతి దేవస్థానాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి ,నవంబర్ 19, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలం తిమ్మాపూర్ గ్రామంలోని ప్రసిద్ధ తెలంగాణ తిరుపతి దేవస్థానాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్‌కు ఘన స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆలయ ప్రాంగణాన్ని, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించి ఆలయ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా స్వామివారి దర్శనానికి ప్రతిరోజూ ఎంతమంది భక్తులు వస్తున్నారు, అన్నదాన కార్యక్రమాలు ఎప్పుడు నిర్వహిస్తున్నారు, ప్రత్యేక పూజల సమయంలో భక్తుల రద్దీ ఎలా ఉంటుందనే అంశాలపై వేద పండితులు, ఆలయ కమిటీ సభ్యులతో చర్చించారు. అలాగే ఆలయంలో లడ్డూల తయారీ విధానం, ప్రసాదాల పంపిణీ, భక్తులకు అందిస్తున్న వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆలయ ప్రాంగణాన్ని మరింత పరిశుభ్రంగా, సౌకర్యవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రత్యేక పూజలు, పండుగలు మరియు ఇతర ముఖ్యమైన సందర్భాల్లో భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి అవసరమైన సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా వేద పండితులు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి వేద ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు అడిషనల్ కలెక్టర్ విక్టర్, ఆర్డీవో రవీందర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.

రూ.1.10 లక్షల ఎల్ వో సి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



నిర్మల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 19 (తెలంగాణ పత్రిక)

అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో మెరుగైన చికిత్స పొందుతున్న బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించేందుకు మంజూరైన ఎల్ వో సి చెక్కును బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అందజేశారు. సోన్ మండలం కడ్తాల్ గ్రామానికి చెందిన రాచ భూలక్ష్మి కుటుంబానికి మెరుగైన వైద్యం కోసం రూ. 1. 10లక్షల ఎల్ వో సి చెక్కును అందజేశారు. ఆపద సమయంలో తమ కుటుంబానికి అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు..

ప్రపంచ మత్స్యకారుల దినోత్సవా జెండాను వాడ వాడల ఎగర వెయ్యాలి

-వాడబలిజ సేవా సంఘం అధ్యక్షుడు దర్ర దామోదర్

వెంకటాపురం. (నూగురు) నవంబర్ 19: తెలంగాణ పత్రిక ::



ములుగు జిల్లా వెంకటాపురం మండలం లో ప్రపంచ మత్స్యకా రుల దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో ని వాడ బలిజలందరూ ప్రతి గ్రామంలో జెండా ను ఆవిష్కరించాలని కోరారు మత్స్యకారుల ందరూ ఐక్యంగా ముందుకు సాగాలని తమ ఐక్యత ను చాటి చెప్పేలా ముందుకు సాగాలని కోరారు.

అత్యవసరంలో రక్తదానం చేసిన యువకుడు



జగిత్యాల, నవంబర్ 19 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా మల్యాల మండలం మద్దుట్ల గ్రామానికి చెందిన నాగరాజు బండారి సర్జారి నిమిత్తం రక్తం అత్యవసరం ఉండడంతో మల్యాల మండలం మనాల గ్రామానికి చెందిన కండ్లే జగధీష్ అనే యువకుడు స్పందించి రక్తం అందించి మానవత్వాన్ని చాటుకున్నాడు.

లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేసిన సర్పంచ్



కామారెడ్డి, నవంబర్ 19 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో నూతనంగా మంజూరైన పింఛన్దారులకు గురువారం గ్రామ సర్పంచ్ ఐరన్ నరసయ్య గ్రామపంచాయతీ కార్యాలయంలో మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి తీగల తిరుమల్ గౌడ్, సింగల్ ఎండ్ చైర్మన్ అనంత రెడ్డి, చేనేత సహకార సంఘం చైర్మన్ సిద్ధ రాములు, పలువురు వార్డు సభ్యులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..

దోమకొండ కవి కి సన్మానం

కామారెడ్డి, నవంబర్ 19,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని గ్రం థాలయం లో 59 వ వారోత్సవాల్లో భాగంగా 18/11/26 బుధవారం సాయం త్రం 5 గంటల కు సామా జిక ఇతి వృత్తల పై నిర్వహించిన కవి సమ్మేళనం లోకవులుతమ కవితలను వినిపించారు.ఇట్టి కార్యక్రమంలో గ్రంథాలయదసంస్థ చెర్మెన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి,తెరవే అధ్యక్షుడు గఫుర్ శీర్షక్,ప్రముఖ సినీ గేయ రచ యిత రుద్రాంగి రమేష్అధ్య క్ష స్థానంవహించారు.గ్రంథాలయలు అనేఅంశం పై వచన కవిత వినిపించిన దోమకొండ ప్రభు త్వ జూనియర్ కళాశాల లెక్చరర్ ఉమాశేషారావు వైద్యను గ్రంథాలయ సంస్థ చెర్మెన్ మద్ది.చంద్రకాంత్ రెడ్డి కార్యదర్శి వంశీ ఘనంగా స న్మానించారు.ఈ కార్యక్ర మం లో గ్రంథాలయ సిబ్బంది పా ల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

గంభీరావుపేటలో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

-కాంగ్రెస్ మండల అధ్యక్షులు నిమ్మల తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో



గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 19

భారతదేశ శ్రేయస్సు ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా తన జీవితాన్ని అంకితం చేసి దేశ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన ఉక్కు మహిళ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా గురువారం రోజున కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నిమ్మల తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం దేశ ప్రజల సంక్షేమం అభివృద్ధి ఐక్యత కోసం ఆమె చేసిన సేవలను కాంగ్రెస్ నాయకులు దేశం కోసం తన ప్రాణాల సైతం త్యాగం చేసిన మహోన్నత నాయకురాలిగా ఇందిరాగాంధీ సేవలను తిరుపతి గౌడ్ కొనియాడారు ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు నిమ్మల తిరుపతి గౌడ్, ఉపాధ్యక్షులు జోగు సురేష్ పట్టణ అధ్యక్షులు నల్ల రాజుకుమార్ మరియు మండల కార్యవర్గ సభ్యులు బంగ్లా రాజా గౌడ్,రాగుల అంజిరెడ్డి, లక్ష్మీనారాయణ గౌడ్ గుర్రం రాజు ముచ్చర్ల సర్పంచ్ నక్క ప్రశాంత్, లక్ష్మీపురం ఉప సర్పంచ్ ప్రవీణ్ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు అల్లెపు రమేష్, అనిల్, మైపాల్,రాజిరెడ్డి, మహేందర్,భూక్య మోహన్ శివశీగి దేవేందర్, రుద్రోజు భాస్కర్, మల్లేష్ యాదవ్, నర్సవ్వ, సీనియర్ నాయకులు ఎల్ల బాలకృష్ణ, లింగన్నపేట వార్డు సభ్యులు మోతె వెంకటస్వామి, దుబాసి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి బాలబాలికల షూటింగ్ పోటీలు విజయవంతం

కరీంనగర్ నవంబర్ 19 తెలంగాణ పత్రిక



క్రీడాకారులను అభినందించిన జిల్లా ఎస్.జి.ఎఫ్. కార్యదర్శి బన్సీలాల్ కరీం నగర్: ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి బాలబాలికల షూటింగ్ పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా జిల్లా ఎస్.జి.ఎఫ్. కార్యదర్శి ఎల్. బన్సీలాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బన్సీలాల్ క్రీడాకారులను పరిచయం చేసుకుని, వారితో మాట్లాడి పోటీల ప్రాముఖ్యతను వివరించారు. క్రీడల్లో క్రమశిక్షణ, పట్టుదల, ఏకాగ్రత ఎంతో ముఖ్యమని, విద్యార్థులు క్రీడల్లో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ పోటీల్లో సుమారు 50 మంది బాలబాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారు. బాలికల విభాగం పోటీలు స్వదేశీ అకాడమీలో, బాలుర విభాగం పోటీలు రక్ష్ అకాడమీలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అరుణ్ తేజ, సత్యం, అన్వేక్, రమేష్‌తో పాటు వ్యాయామ ఉపాధ్యాయులు అశోక్, రాజశేఖర్, విజయ్ తదితరులు పాల్గొని పోటీల నిర్వహణలో సహకరించారు. జిల్లా స్థాయి షూటింగ్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడం పట్ల నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు.

ఖరీఫ్ 2026--27 ధాన్యం కొనుగోళ్లలో పాల్గొనేందుకు రైస్ మిల్లర్లతో సమావేశం



కామారెడ్డి, నవంబర్ 19 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ఖరీఫ్ 2026--27 ధాన్యం కొనుగోలు ప్రక్రియలో పాల్గొనే రైస్ మిల్లర్లతో సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియలో పాల్గొనే ఆసక్తి గల రైస్ మిల్లర్లు అవసరమైన బ్యాంక్ గ్యారంటీ సమర్పించాలని, అలాగే ధాన్యం కేటాయింపునకు సంబంధించి అవసరమైన ఒప్పందాలను పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు, నిర్దేశించిన గడువులోపు సంబంధిత పత్రాలు మరియు ఇతర విధివిధానాలను పూర్తి చేయాలని రైస్ మిల్లర్లకు సూచించారు. ఖరీఫ్ 2026--27 ధాన్యం కొనుగోళ్లను సమర్థవంతంగా నిర్వహించేందుకు రైస్ మిల్లర్లు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని అదనపు కలెక్టర్ కోరారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి

-కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి ,నవంబర్ 19, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డిజిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల్లో ప్రత్యేక క్యాంపుల నిర్వహణ నవంబర్ 20 నుంచి డిసెంబర్ 18 వరకు అర్హులైన కుటుంబాల వివరాల నమోదు నవీకరించిన వెబ్ అప్లికేషన్ ద్వారా అర్హులైన కుటుంబాల వివరాల సేకరణ ప్రతి అర్హత కుటుంబానికి బీమా భద్రత కల్పించేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి ప్రస్తుతం ప్రభుత్వంలో అమలులో ఉన్న ఇతర బీమా పథకాలు యథాతథంగా కొనసాగుతాయి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుకు సంబంధించి జిల్లాలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల పరిధిలో ప్రత్యేక క్యాంపులు నిర్వహించి, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి అర్హులైన కుటుంబాల వివరాలను సేకరించాలని సూచించారు. ఈ వివరాల నమోదు ప్రక్రియ నవంబర్ 20, 2026 నుంచి డిసెంబర్ 18, 2026 వరకు కొనసాగుతుందని తెలిపారు. ఇందు కోసం ప్రభుత్వం నవీకరించిన వెబ్ అప్లికేషన్‌ను అందుబాటులోకి తీసుకువచ్చిందని, సంబంధిత అధికారులు ఈ అప్లికేషన్ ద్వారా అర్హులైన కుటుంబాల వివరాలను సమగ్రంగా నమోదు చేయాలని ఆదేశించారు. జిల్లాలోని ప్రతి అర్హత కుటుంబానికి జీవిత బీమా భద్రత కల్పించడమే లక్ష్యంగా అధికారులు బాధ్యతా యుతంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. ఏ ఒక్క అర్హత కుటుంబం కూడా నమోదు ప్రక్రియలో మినహాయింపు కాకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల వారీగా సమన్వయంతో క్యాంపులు నిర్వహించి, ప్రజలకు పథకంపై అవగాహన కల్పించాలని తెలిపారు. అర్హులైన కుటుంబాల వివరాల నమోదు సమయంలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, నిర్దేశించిన గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా, ప్రభుత్వం ప్రస్తుతం అమలు చేస్తున్న ఇతర బీమా పథకాలు యథాతథంగా కొనసాగు తాయని, ఇందిరమ్మ



కుటుంబ జీవిత బీమా పథకం అమలుకు అవసరమైన చర్యలను సమన్వయంతో చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ టెలికాన్ఫ రెన్స్‌లో అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డీఓలు రవీందర్ రెడ్డి, ప్రభాకర్, ఇడియం ప్రవీణ్, మండల ప్రత్యేక అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మలిచేటి రాజీవ్ రెడ్డి ఆదేశాల మేరకు

(తెలంగాణ పత్రిక)19/11/16జోగులాంబ గద్వాల్ జిల్లా ప్రతినిధి



గద్వాల జిల్లా కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశ సమగ్రత, ఐక్యత, అభివృద్ధి మరియు ప్రజాసేవ కోసం ఇందిరా గాంధీ చేసిన విశేష కృషి, త్యాగాలు భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. ఆమె ధైర్యసాహసాలు, దృఢమైన నాయకత్వం, ప్రజల పట్ల అంకితభావం నేటి తరానికి ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. గతంలో ఇందిరాగాంధీ గారు దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని రోటి, కప్డా, అవుర్ మకాన్ అనే నినాదంతో ఎన్నో పథకాలను పేదలకు ఉపయోగపడేటట్టుగా తీసుకొచ్చి తన పాలనను విజయవంతంగా నడిపారు. ఇప్పుడు అదే క్రమంలోనే మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మరియు పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ రాష్ట్ర ప్రజల శ్రేయస్సే ధ్యేయంగా పనిచేస్తూ కొత్త పథకం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమాపథకాన్ని రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి 5 లక్షల రూపాయలను కుటుంబాన్ని పోషించే వ్యక్తి మరణించినప్పుడు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడం కోసమని ఆయొక్క కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా భరోసా కల్పించడం కోసమని ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమాఅనే కొత్త పథకాన్ని ఆమె జయంతి సందర్భంగా ప్రవేశ పెట్టడం జరిగింది. ఇంత మంచి పథకాన్ని ప్రవేశ పెట్టినందుకు రాష్ట్ర నాయకులకు ధన్యవాదాలు తెలియచేసారు. ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ ఎస్ సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్ల శ్రీనివాస్, జోగులాంబ జిల్లా ఎస్ సి సెల్ జిల్లా అధ్యక్షులు దినేష్, డీసీసీ జనరల్ సెక్రటరీ కుర్వ రాముడు, ఎండీ మొయినుద్దీన్ 28వార్డు ఇంచార్జి, జిల్లా మైనారిటీ సెల్ మాజీ అధ్యక్షులు కౌసర్ బేగ్, ప్రకాష్ యోనా రాష్ట్ర ఎన్ స్ యు ఐ జనరల్ సెక్రటరీ, ఇమా నుయేల్ జిల్లా ఎస్ సి సెల్ వైస్ ప్రెసిడెంట్, ఎండీ మెహబూబ్ జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ, డ్యాం సతీష్ కాంగ్రెస్ నాయకులు, ధరూర్ నర్సింహా డీసీసీ సేవాదళ్ ఉపాధ్యక్షులు, ఎండీ కిఫాయత్ ఉల్లా డీసీసీ మైనారిటీ సెల్ సభ్యుడు, రాముడు ఎస్ సి సెల్ సభ్యుడు, వంశీ జిల్లా ఎస్ సి సెల్ మీడియా వైస్ చైర్మన్, కొత్త గణేష్, ఉప్పేరు రవి కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భారత్ గౌరవ్ టూరిస్ట్ రైళ్ల ద్వారా ప్రత్యేక తీర్థయాత్ర ప్యాకేజీలు

-హైదరాబాద్ నుంచి డిసెంబర్ 5 నుంచి జనవరి 3 వరకు మూడు ప్రత్యేక యాత్రలు

కామారెడ్డి ,నవంబర్ 19,

(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

దేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలు, చారిత్రక , ఆధ్యాత్మిక ప్రదేశాలను సందర్శించాలనుకునే భక్తులు, పర్యాటకుల కోసం భారతీయ రైల్వే శాఖ ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన భారత్ గౌరవ్ టూరిస్ట్ రైళ్ల ద్వారా ఐ ఆర్ సి టి సి టూరిజం హైదరాబాద్ నుంచి మూడు ప్రత్యేక తీర్థయాత్ర ప్యాకేజీలను అందుబాటులోకి తీసుకొచ్చింది. తెలుగు రాష్ట్రాల ప్రయాణికుల సౌకర్యార్థం డిసెంబర్ 5, 2026 నుంచి జనవరి 3, 2027 వరకు ఈ ప్రత్యేక యాత్రలను నిర్వహించనున్నట్లు టూరిజం అసిస్టెంట్ మేనేజర్ శ్రీ పి.వి. వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్యాకేజీల వివరాలను వెల్లడించారు.

భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు ప్యాకేజీలు

అయోధ్య--కాశీ: బైద్యనాథ్ ధామ్ దర్శన యాత్ర (SCZB+70)

పర్యాటక ప్రాంతాలు: పూరి, కోణార్క్, బైద్యనాథ్ ధామ్, వారణాసి, అయోధ్య, ప్రయాగ్‌రాజ్.

యాత్ర తేదీలు: డిసెంబర్ 5 నుంచి 14, 2026 వరకు- సాధారణ తరగతి: రూ.17,000/- కూజ: రూ.26,400/- కూజ: రూ.34,400/-

బోర్డింగ్ స్టేషన్లు: సికింద్రాబాద్, చర్లపల్లి, కాజీపేట, వరంగల్, ఖమ్మం, విజయవాడ, గుడివాడ, భీమవరం, తణుకు, నిడదవోలు, రాజమండ్రి, సామర్లకోట, తుని, దువ్వాడ, పెందుర్తి, విజయనగరం.

2. సప్త జ్యోతిర్లింగ దర్శన యాత్ర

పర్యాటక ప్రాంతాలు: ఉజ్జయిని (మహాకాళేశ్వర్), ఓంకారేశ్వర్, ద్వారక (నాగేశ్వర్), సోమనాథ్, పుణే (భీమశంకర్), నాసిక్ (త్రయంబకేశ్వర్), ఛత్రపతి సంభాజీనగర్ (ఘృష్ణేశ్వర్).- యాత్ర తేదీలు: డిసెంబర్ 17 నుంచి 27, 2026 వరకు.

సాధారణ తరగతి: రూ.18,000- కూజ: రూ.27,400/-కూజ: రూ.35,500/-

బోర్డింగ్ స్టేషన్లు: సికింద్రాబాద్, కామారెడ్డి,



నిజామాబాద్, ధర్మాబాద్, ముద్ఖేడ్, నాందేడ్, పూర్ణ.

దివ్య దక్షిణ జ్యోతిర్లింగ యాత్ర

పర్యాటక ప్రాంతాలు: తిరువణ్ణామలై, రామేశ్వరం, మధురై, కన్యాకుమారి, చిదంబరం, తిరుచ్చి, తంజావూరు.- యాత్ర తేదీలు: జనవరి 3 నుంచి 11, 2027 వరకు- సాధారణ తరగతి: రూ.15,800/-

కూజ: రూ.23,200/- 2AC: రూ.29,600/-

బోర్డింగ్ స్టేషన్లు: సికింద్రాబాద్, చర్లపల్లి, జనగాం, కాజీపేట, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, మధిర, విజయవాడ, తెనాలి, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట.

ప్యాకేజీలో కల్పించే ప్రత్యేక సౌకర్యాలు

ప్రయాణికులకు సౌకర్యవంతమైన, సురక్షితమైన యాత్రను అందించేందుకు ప్యాకేజీలో భాగంగా కింది సదుపాయాలు కల్పించబడతాయి.- రైలు ప్రయాణ సౌకర్యం.

పర్యాటక ప్రాంతాల సందర్శనకు ఏసీ బస్సులు- హోటల్ వసతి- ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం- వాటర్ బాటిల్ సౌకర్యం- అనుభవజ్ఞులైన టూర్ ఎస్కార్ట్ సేవలు.

ప్రయాణ బీమా- రైల్వే స్టేషన్ నుంచి ఆలయాల వరకు రవాణా సౌకర్యం.

ప్రతి కోచ్‌కు సెక్యూరిటీ గార్డు.రైలులో సీసీ కెమెరాలతో భద్రతా ఏర్పాట్లు.

శీతాకాల ప్రత్యేక దేశీయ విమాన పర్యాటక ప్యాకేజీలు -- హైదరాబాద్ నుంచి

ఐ ఆర్ సి టిసిటూరిజం హైదరాబాద్ నుంచి దేశంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు ప్రత్యేక విమాన ప్యాకేజీలను కూడా అందిస్తోంది.

ప్యాకేజీ। వ్యవధి। ప్రయాణ తేదీ। ఒక్కొక్కరికి ధర

మిస్టికల్ కాశ్మీర్। 5 రాత్రులు / 6 రోజులు। డిసెంబర్ 31। రూ.41,120/-

అండమాన్। 5 రాత్రులు / 6 రోజులు। డిసెంబర్ 2। రూ.67,750/-

దండకారణ్య అన్వేషణ। 4 రాత్రులు / 5 రోజులు। డిసెంబర్ 2। రూ.34,800/-

ఓరియంటల్ ఒడిశా। 4 రాత్రులు / 5 రోజులు। డిసెంబర్ 3। రూ.34,050/-

దక్షిణ భారత దేవాలయ యాత్ర। 6 రాత్రులు / 7 రోజులు। ఫిబ్రవరి 7। రూ.41,450/-

అంతర్జాతీయ విమాన పర్యాటక ప్యాకేజీ

శ్రీలంక రామాయణ యాత్ర -- శంకరి దేవి శక్తిపీఠంతో- వ్యవధి: 5 రాత్రులు / 6 రోజులు. ప్రయాణ తేదీ: డిసెంబర్ 14- ప్యాకేజీ ధర: రూ.84,100/- ఒక్కొక్కరికి.

ఎల్టిసిసౌకర్యం భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు ప్యాకేజీలతో పాటు అర్హత కలిగిన ప్రభుత్వ ఉద్యోగులకు దేశీయ విమాన పర్యాటక ప్యాకేజీలపై కూడా నిబంధనల ప్రకారం ఎల్టిసిసౌకర్యం వర్తిస్తుంది.

బుకింగ్ సంప్రదింపు వివరాలు

ఈ ప్రత్యేక పర్యాటక ప్యాకేజీలలో పాల్గొనాలనుకునే వారు మరిన్ని వివరాలు , టికెట్ బుకింగ్ కోసం కింది నంబర్లను సంప్రదించవచ్చు.ఈ ప్రత్యేక పర్యాటక ప్యాకేజీలకు సంబంధించిన పూర్తి వివరాలు మరియు టికెట్ బుకింగ్ కోసం ప్రయాణికులు క్రింది నంబర్లను సంప్రదించవచ్చు.

సంప్రదింపు నంబర్లు:

9701360701,9281030711, 281495845.

మరిన్ని వివరాల కోసం www.irctctourism.com వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు.

ఈ వివరాలను ఐ ఆర్ సి టి సిటూరిజం అసిస్టెంట్ మేనేజర్ శ్రీ పి.వి. వెంకటేష్, నరేష్ బాబు ఓర్సు (టూరిజం మానిటర్) వెల్లడించారు.

వెబ్‌సైట్: www.irctctourism.com కామారెడ్డి జిల్లా ప్రజలు ఈ ప్యాకేజీని సద్వినియం చేసుకోవాలని వారు కోరారు.

ఘనంగా ఇందిరాగాంధీ 109వ జయంతి వేడుకలు

-మాడుగులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి

మాడ్గులపల్లి//నల్గొండ//నవంబర్ 19:(తెలంగాణ పత్రిక):-



భారత తొలి మహిళా ప్రధానమంత్రి ఉక్కు మహిళగా పేరుగాంచిన దివంగత ఇందిరాగాంధీ 109వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ విగ్రహానికి ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మాడుగులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో ఇందిరాగాంధీకి ప్రత్యేక స్థానం ఉందని పేర్కొన్నారు. దేశ తొలి మహిళా ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టి ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ దేశ పరిపాలనలో తనదైన ముద్ర వేశారని గుర్తుచేశారు. బ్యాంకుల జాతీయీకరణ ద్వారా బ్యాంకింగ్ సేవలను సామాన్య ప్రజలకు చేరువ చేయడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. హరిత విప్లవానికి ప్రోత్సాహం అందించడం ద్వారా దేశంలో వ్యవసాయ ఉత్పత్తుల పెరుగుదలకు దోహదపడ్డారని, ఆహార ధాన్యాల విషయంలో దేశం స్వయం సమృద్ధి సాధించే దిశగా కృషి చేశారని పేర్కొన్నారు. పేదరిక నిర్మూలన, సామాజిక న్యాయం, మహిళల సాధికారత వంటి అంశాలకు ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. 1971 యుద్ధ సమయంలో దేశానికి నాయకత్వం వహించి బంగ్లాదేశ్ ఆవిర్భావంలో కీలక పాత్ర పోషించారని, అంతర్జాతీయ స్థాయిలో భారతదేశానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారని గుర్తుచేశారు. దేశ ఐక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం ఆమె చేసిన సేవలు భారత ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. ఇందిరా గాంధీ ఆశయాలు, ప్రజాసేవా స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని నాయకులు పేర్కొన్నారు. ఆమె జయంతి సందర్భంగా దేశానికి ఆమె అందించిన సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సోహం ఆగ్రో ఇండస్ట్రీస్ కి అనుమతులు ఇవ్వొద్దు

-ఇథీనాల్ పరిశ్రమ ప్రజాభిప్రాయ సేకరణ నిలిపివేయాలి

-సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, పోలేపల్లి ఉదయ్ కుమార్ డిమాండ్.

మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 19:(తెలంగాణ పత్రిక):-



నల్గొండ జిల్లా దామరచర్ల మండలంలోని వీర్లపాలెం ముదిమాణికం పరిధిలో నూతనంగా నెలకొల్పోబోతున్న ఆగ్రోస్ సోహం విత్తనాల ఫ్యాక్టరీ వల్ల పర్యావరణం ప్రజల ఆరోగ్యంపై ముప్పు పొంచి ఉందని ఇట్టి ఫ్యాక్టరీ కి అనుమతులు ఇవ్వద్దనీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు మండల కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం దామరచర్ల మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ దామరచర్ల మండలం సమితి సమావేశం ధీరావత్ లింగ నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ దామరచర్ల మండలం వీర్లపాలెం శివారులో విత్తన శుద్ధి ఫ్యాక్టరీని నిర్మాణం చేపట్టేందుకు ఈనెల 20న ప్రజాభిప్రాయ సేకరణ జరుపుతున్నారు. విత్తన శుద్ధి ఫ్యాక్టరీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం పూర్తిగా వ్యతిరేకిస్తుందనీ ఆ ఫ్యాక్టరీ వలన ప్రతి రోజు 450టన్నుల కార్బన్ డై ఆక్సైడ్ నిత్యం ఫ్యాక్టరీ నుండి విడుదల అవుతుందనీ దాని వలన శ్వాసకోస వ్యాధులు చిన్నపిల్లలకు వృద్ధులకు ప్రజలకు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని అన్నారు. వ్యవసాయ భూములు పూర్తిగా ధ్వంసం అయ్యే పరిస్థితి ఉందని వారన్నారు ఈ జీవనది లో ప్రజలు పశువులు గొర్లు బర్లు ఆ జీవనది అంట ప్రతిరోజు వెళ్తాయని వారు అన్నారు. ఈ విత్తన శుద్ధి ఫ్యాక్టరీ కి ప్రతిరోజు 50 లక్షల లీటర్ల వాటర్ ను జీవనది కృష్ణా బేసిక్ నుండి వాడతారు దీనివలన నీటి ఎద్దడి ఏర్పడే పరిస్థితి ఉందని వారు అన్నారు. దామరచర్ల మండలంలో సుమారు 66000 వేల జనాభా కలిగినటువంటి ఈ ప్రాంతానికి ఫ్యాక్టరీ వాడే ఒక్కరోజు నీరు మండలంలోని ప్రజలందరికీ ఒక్కరోజు అన్ని అవసరానికి వాడుకోవచ్చునని వారన్నారు ఈ ఫ్యాక్టరీ నిర్మాణం జరగకుండా దామరచర్ల మండల ప్రజలు మొత్తం పూర్తిస్థాయిలో వ్యతిరేకించాలని ఇక్కడ నిర్మాణం జరగకుండా చూడవలసిన బాధ్యత మండల ప్రజల మీద ఉందని వారన్నారు ఈ ఫ్యాక్టరీ వలన వెలువడే పొల్యూషన్ చిన్నపిల్లలకు పెద్దలకు శ్వాస కోస వ్యాధి వచ్చే పరిస్థితి ఉందని పర్యావరణ శాస్త్రవేత్తలు కూడా చెప్పటం జరిగిందని వారు అన్నారు. ఈ ఫ్యాక్టరీ ద్వారా వచ్చే రసాయనాన్ని పెట్రోల్ లో కలపటేందుకు వారు వాడే ప్రయత్నంలో భాగంగానే ఏర్పాటు. చేసేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. దీనిని వ్యతిరేకించకపోతే భవిష్యత్తులో ఈ ప్రాంత ప్రజలు వ్యాధుల బారిన పడే పరిస్థితిని వారన్నారు దామరచర్ల మండలంలో గతంలో డక్కన్ క్రిమికల్ ఫ్యాక్టరీని పెట్టడం వలన పశువులు గోర్లు బర్లు అనేకం చనిపోయినటువంటి పరిస్థితి మనందరికీ తెలిసిన విషయమే అలాంటప్పుడు ఫ్యాక్టరీని వ్యతిరేకించవలసినటువంటి అవసరం ఉంది అని వారు అన్నారు. అంతేగాక. పెద్దదేవుల పల్లి నిర్మించిన రెడ్డి ల్యాబ్ ఫ్యాక్టరీ వలన ఆ ప్రాంత ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారని వారు అన్నారు భవిష్యత్తు తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే ఈ ప్రాంతంలో ఫ్యాక్టరీని వ్యతిరేకించవలసిన అవసరం ఎంతైనా ఉందని వారన్నారు ఈ సమావేశంలో సిపిఐ పార్టీ దామరచర్ల మండల కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్, జమ్ముల కోటయ్య, డి శాంత సీనియర్ పార్టీ నాయకులు గజ్జల లక్ష్మి నరసింహ రెడ్డి, లక్ష్మయ్య దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ,

కళాశాల భిక్నూర్ లో ఆహార భద్రతా అధికారి తనిఖీలు

కామారెడ్డి ,నవంబర్ 19, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి ఆహార భద్రతా అధికారి విక్రమ్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల , భిక్నూర్ లోని వంటగదిని గురువారం తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా ఆహార భద్రతా అధికారి మెస్ కాంట్రాక్టర్ కు ఆహారాన్ని తయారు చేసే వారు / కార్మికులు వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని సూచించారు. వంటగది ప్రాంగణాన్ని పరిశుభ్రమైన ఆరోగ్యకరమైన స్థితిలో నిర్వహించాలని ఆహార తయారీదారులకు ఆదేశాలు జారీ చేశారు. అనుమానిత ఆహార నమూ నాలను సేకరించారు. విద్యార్థుల మెస్ కమిటీతో ముఖాముఖి మాట్లాడి ఆహార నాణ్యతపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.హాస్టల్ లో బయటఆహార భద్రత గురించి విద్యార్థులలో అవగాహన కల్పించారు. విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. విద్యార్థులకు సురక్షితమైన మరియు పరిశుభ్రమైన ఆహారాన్ని అందించేందుకు ఆహార భద్రతా నిబంధనలను క్రమం తప్పకుండా పాటించాలని యాజమాన్యానికి మరియు మెస్ కాంట్రాక్టర్ కు ఆహార భద్రతా అధికారి సూచించారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా దరఖాస్తులు పకడ్బందీగా స్వీకరించాలి

తెలంగాణ పత్రిక నవంబరు 19 యాదాద్రి భువనగిరి:

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం దరఖాస్తుల స్వీకరణకు అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు.గురువారం బొమ్మలరామారం మండలం చీకటి మామిడి గ్రామ పంచాయతీని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, సందర్శించి ఏర్పాట్లు పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం దరఖాస్తుల నమోదు కోసం గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన వసతి సదుపాయాలను పరిశీలించారు. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ సజావుగా జరిగేలా అవసరమైన అన్ని ఏర్పా ట్లు చేయాలని, అర్హులైన కుటుంబాల వివరా లను పకడ్బందీగా నమోదు చేయాలని సంబంధిత అధికా రులకు సూచించారు.అనంతరం వివిజి రాంజీ పథకం కింద ఏర్పాటు చేసిన ఫామ్ పాండ్‌ను పరిశీ లించి, వర్షపు నీటిని నిల్వ చేసుకోవడం ద్వారా పంటలకు అవసరమైన సమయంలో నీటిని వినియో గించుకునేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ అభివృద్ధి, నీటి సంరక్షణ, రైతుల ఆదాయ వృద్ధికి దోహదపడే కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణా భివృ ద్ధి అధికారి నాగి రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటరమ ణారెడ్డి, జిల్లా ఉద్యానవన అధికారి హేమలత, ఎంపీడీఓ శ్యామల, తహసీల్దార్ రాధ, ఎంపీఓ శశికళ, వ్యవ సాయ అధికారి దుర్గేశ్వరి, , గ్రామ సర్పంచ్ తిరుమల నాగరాజు, ఉప సర్పంచ్ జూపల్లి భూమయ్య, వార్డు సభ్యులు, రైతులు, గ్రామ ప్రజలు, సంబంధిత శాఖల అధికా రులు, సిబ్బంది పాల్గొన్నారు.

8, 9వ వార్డుల లబ్ధిదారులకు చేయూత పెన్షన్ మంజూరు పత్రాలను పంపిణీ చేసిన



(తెలంగాణ పత్రిక)19/11/16జోగులాంబజిల్లా ప్రతినిధి

అయిజ వైస్ చైర్మన్ మాల నర్సింహులు 9వ వార్డు కౌన్సిలర్ ఏ శివ స్వామి జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గం, అయిజ పట్టణంలోని 8వ, 9వ వార్డులకు చెందిన అర్హులైన చేయూత పింఛన్ లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అయిజ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మాల నర్సింహులు గారు, 9వ వార్డు కౌన్సిలర్ ఏ. శివ స్వామి గారు పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు చేయూత పింఛన్ మంజూరు పత్రాలను అందజేశారు.

నాగసన్ పల్లి ఉమా కేదారేశ్వర స్వామీ ఆలయంలో శ్రీ శ్రీ మాధవానంద సరస్వతీ స్వామీ ప్రత్యేక పూజలు



పాపన్నపేట,నవంబర్ 19:(తెలంగాణ పత్రిక)

పాపన్నపేట మండల పరిధిలోనీ నాగసానిపల్లి గ్రామంలో వెలసిన శ్రీఉమా కేదారేశ్వర క్షేత్రంలో గురువారం రోజు రంగంపేట పీఠాధిపతి శ్రీ శ్రీ మాధవానంద సరస్వతీ స్వామీ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్రమైన కార్తీక మాసంలో ప్రతి ఒక్కరు దేవాలయాలలో దీపం వెలిగించడం వల్ల పరమేశ్వరునికి సంపూర్ణ కృప దక్కుతుందన్నారు. భక్తితో మనం చేసే పూజల వల్ల భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. కార్తీక మాసంలో నిత్యం పూజలు చేయడం వల్ల మనకు మనశ్శాంతి లభిస్తుందని తెలిపారు. స్వామివారికి శ్యాంసుందర్ శర్మ,రామ్ శర్మ దంపతులు పాదపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్దసంఖ్యలో స్వామివారి దర్శించుకుని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రాజశేఖర్ శర్మ,శ్యాంసుందర్ శర్మ రామ్ శర్మ,సందీప్ శర్మ, సంతోష్ కుమార్,ఆనంద్ కుమార్, చంద్రశేఖర్, సత్యనారాయణ,పార్శ నర్సింలు గుప్తా,మైపాల్ రెడ్డి,మాధవరెడ్డి పల్లె సాయిబాబా,మహేందర్ గుప్తా, పార్స శ్రీనివాస్ గుప్తా,ఎర్రం రమేష్ గుప్తా,తదితరులు పాల్గొన్నారు.

పాపన్నపేట మండలం నుండి సిద్దిపేట సీఎం సభకు భారీగా తరలివెళ్లిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు



పాపన్నపేట,నవంబర్ 19:(తెలంగాణ పత్రిక):

సిద్దిపేటలో గురువారం రోజు నిర్వహించనున్న సీఎం బహిరంగ సభకు పాపన్నపేట మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగంపేట నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభోత్సవం మరియు భారత మాజీ ప్రధానమంత్రి దివంగత ఇందిరా గాంధీ జయంతి వేడుకలు నేడు సిద్దిపేటలో ఘనంగా జరగనున్నాయి. ఈరెండు ప్రతిష్టాత్మక కార్యక్రమాలకు సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించనున్నారు. దీనితో పాపన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది.ఈసందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లింగంపేట నరేందర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు మద్దతుగా, సీఎం సభను విజయవంతం చేయడానికి మన మండలం నుండి అందరూ తరలి వెళ్లి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈబస్సు యాత్రలో మండల సర్పంచులు,ఉప సర్పంచులు,జిల్లా నాయకులు,కాంగ్రెస్ అనుబంధ సంఘాలు, ఎస్సీ సెల్ చైర్మన్,మైనార్టీ సెల్ చైర్మన్, మండల కార్యవర్గం,మండల యువజన సంఘాల నాయకులు,కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు భారీ సంఖ్యలో బయలు దేరి వెళ్ళారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

మాచారెడ్డి మండలంలో ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ సిబ్బంది దాడులు

కామారెడ్డి ,నవంబర్ 19 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



అసిస్టెంట్ కమిషనర్ ఎన్ఫోర్స్మెంట్ నిజామాబాద్ జాయింట్ రైడ్ ప్రణాళిక ప్రకారం నిజామాబాద్ ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది కామారెడ్డి ఎక్సైజ్ సిబ్బంది మరియు కామారెడ్డి టాస్క్ ఫోర్స్ సిబ్బంది కలిసి ఉమ్మడిగా మాచారెడ్డి మండలం నందు వివిధ గ్రామాలందు ఎక్సైజ్ నేరాలపై ఉధృతంగా గురువారం దాడులు జరపడం జరిగింది. ఈ దాడులందు మైసమ్మ చెరువు తండా నందు ఐదు లీటర్ల సారాయి స్వాధీనం చేసుకోవడం జరిగింది అలాగే సోమవారం పేట నందు ఐదు లీటర్ల సారాయిని జప్తు చేసుకొని ఒకరిపై కేసు నమోదు చేయడం జరిగింది అంతేకాకుండా సోమవారం పేట గ్రామ శివారు వద్ద 200 లీటర్ల బెల్లం పానకం నిలువను గుర్తించి వాటిని పూర్తిగా ధ్వంసం చేయడం జరిగింది ఈ దాడులందు కామారెడ్డి డిటిఎఫ్ సిఐ వి శ్రీనివాసులు ఎన్ఫోర్స్మెంట్ ఎస్సై రవి మరియు కామారెడ్డి ఎక్సైజ్ ఎస్సై శ్రీనివాసరావు సిబ్బంది పాల్గొన్నారు.

ఇందిరమ్మ జీవిత బీమా కరపత్రాలు విడుదల చేసిన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్



కరీంనగర్ జిల్లా నవంబర్ 19 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

రాష్ట్రంలో ఉన్న నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభిస్తుందని కరీంనగర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన కుమార్ అన్నారు కరీంనగర్ మున్సిపల్ కార్యాలయంలో కాంగ్రెస్ కార్పొరేటర్ల ఆధ్వర్యంలో జీవిత బీమా పథక కరపత్రాలను విడుదల చేశారు రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ పథకాన్ని రాష్ట్రంలోని పేద ప్రజలు ఒక కోటి 18 లక్షల మందికి ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని తను ప్రారంభించడం జరిగింది కావున ఈ పథకాన్ని కరీంనగర్ పట్టణంలో ఉన్న అన్ని డివిజన్లో మా కార్పొరేటర్ లశీదరం కలిసి ఈ పథకం యొక్క వివరాలను ప్రజలకు చెప్పి అందరు ఈ బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని గల్లి గల్లి తిరిగి ప్రజలకు అవేర్నెస్ కల్పించడం జరుగుతుందని చెప్పారు ఈ ప్రోగ్రాం లో కరీంనగర్ లోని కాంగ్రెస్ కార్పొరేటర్లు అందరూ పాల్గొన్నారు

నవంబర్ 21న అన్ని గ్రామాలలో ముదిరాజ్ జెండాలు ఎగురవేయాలి

-ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పున్న రాజేశ్వర్ ముదిరాజ్
-కామారెడ్డి జిల్లా అధ్యక్షులు గజ్జె బిక్షపతి ముదిరాజ్

కామారెడ్డి ,నవంబర్ 19, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం, తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈనెల 21 శనివారం రోజున కామారెడ్డి జిల్లాలోని అన్ని గ్రామాలలో ముదిరా సంఘాలు ముదిరాజ్ జెండాలు ఎగరవేయాలని రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు పున్న రాజేశ్వర్ ముదిరాజ్, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు న్యాయవాది గజ్జె బిక్షపతి ముదిరాజులు పిలుపునిచ్చారు. గురువారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని మత్స్యకారుల సంఘాలలో ముదిరాజు లకు సభ్యత్వం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ముదిరాజులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ బి సి డి నుంచి బిసి ఏకు మార్చాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం మాట నిలబెట్టుకుంటుందని, లేనిచో ముదిరాజుల ఐక్యత చాటుతామని తెలిపారు. ముదిరాజ్ మహాసభ ఆవిర్భావం సందర్భంగా పలు కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం ప్రతినిధులు, కామారెడ్డి సదర సంఘం ప్రతినిధులు కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి రెడ్డి వెంటే మా అడుగులు



-స్పష్టం చేసిన చెర్లపాలెం కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలు

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక)

ప్రతినిధి వున్నం సారయ్య : రాజకీయ పరిణామాల నేపథ్యంలో తాము అనుమాండ్ల తిరుపతి రెడ్డి వెంటే నడుస్తామని చెర్లపాలెం గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు స్పష్టం చేశారు. ఇటీవల చోటుచేసుకున్న రాజకీయ పరిణామాల్లో కొందరు నాయకులు తమ స్వప్రయోజనాల కోసం తిరుపతి రెడ్డిని వీడినప్పటికీ, గ్రామానికి చెందిన ఏ ఒక్క కార్యకర్త కూడా ఆయనకు దూరం కాలేదని తెలిపారు. ఈ మేరకు చెర్లపాలెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మార్కెట్ కమిటీ చైర్మన్, ఏఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి నివాసానికి వెళ్లి ఆయనకు తమ మద్దతు ప్రకటించారు. ప్రజల విశ్వాసం, కార్యకర్తల అభిమానం తిరుపతి రెడ్డి వైపే ఉన్నాయని పేర్కొన్నారు. తమ రాజకీయ ప్రయాణం ఆయనతోనే కొనసాగుతుందని వెల్లడించారు. ఈ



సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ.. రాజకీయాల్లో కొందరు నాయకులు నమ్మకద్రోహానికి పాల్పడినా, తనను నమ్ముకున్న కార్యకర్తలను మాత్రం ఎన్నటికీ వదులుకోనని అన్నారు. కార్యకర్తల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ, వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. వారి గౌరవాన్ని కాపాడటం, భవిష్యత్తుకు భరోసా కల్పించడం తన బాధ్యతగా భావిస్తానన్నారు. పదవులు, రాజకీయ ప్రయోజనాల కంటే కార్యకర్తల అభిమానం, నమ్మకమే తనకు ముఖ్యమని పేర్కొన్నారు. తన రాజకీయ ప్రస్థానం కార్యకర్తల అండదండలతోనే కొనసాగుతుందని, వారికి ఏ కష్టం వచ్చినా అండగా నిలుస్తానని స్పష్టం చేశారు. కష్టకాలంలో తనకు అండగా నిలిచిన చెర్లపాలెం గ్రామ ప్రజల అభిమానాన్ని ఎప్పటికీ మరిచిపోలేనని తిరుపతి రెడ్డి తెలిపారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, వారి



ఆశయాలకు అనుగుణంగా నిస్వార్థంగా సేవ చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు: మండల నాయకులు అనుమాండ్ల నరేందర్‌రెడ్డి, చిట్టిమల్ల మహేష్, గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు, యాదవ సంఘం అధ్యక్షుడు గజ్జి దర్గయ్య, అనుమాండ్ల యాకోబ్‌రెడ్డి, వార్డు సభ్యులు చిట్టిమల్ల సుమలత, కిరణ్, ధర్మారపు అలివేలు, సుధాకర్, గజ్జి యాకన్న, మాజీ ఉపసర్పంచ్ ధర్మారపు శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు చీకటి అజయ్, మాజీ వార్డు సభ్యుడు చిట్టిమల్ల వెంకన్న, కొండబత్తుల హరికృష్ణ, రూపురెడ్డి, బుచ్చిరెడ్డి, సింగారపు యాకన్న, మైనార్టీ గ్రామ అధ్యక్షుడు ఎండీ బషీర్, పులుగుజ్జ సత్తయ్య, సోషల్ మీడియా నాయకులు ఎద్దు మహేష్, గూడెల్లి శేఖర్, యూత్ నాయకులు ధర్మారపు రాజు, ప్రకాష్, శ్రవణ్‌తో పాటు గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దేశ చరిత్రలో ఇందిరాగాంధీది చెరగని ముద్ర ఆమె సేవలు చిరస్మరణీయం

-పేదల సంక్షేమం, దేశాభివృద్ధి కోసం ఇందిరమ్మ చేసిన కృషి ఆదర్శనీయం
కూచాడి శ్రీహరిరావు

నిర్మల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 19 (తెలంగాణ పత్రిక)

నిర్మల్: భారత మాజీ ప్రధానమంత్రి, ఉక్కు మహిళ స్వర్గీయ ఇందిరాగాంధీ 109వ జయంతి వేడుకలను గురువారం నిర్మల్‌లోని ఖూ= క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కూచాడి శ్రీహరిరావు ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కూచాడి శ్రీహరిరావు మాట్లాడుతూ.. భారతదేశ రాజకీయ చరిత్రలో ఇందిరాగాంధీ ఒక గొప్ప నాయకురాలిగా, ధైర్యసాహసాలకు ప్రతీకగా నిలిచారని కొనియాడారు. దేశంలో పేదరిక నిర్మూలన, సామాజిక న్యాయం, ఆర్థిక సమానత్వం లక్ష్యంగా ఆమె ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకున్నారని గుర్తు చేశారు.

పేదల అభ్యున్నతే లక్ష్యంగా చారిత్రాత్మక నిర్ణయాలు

'గరీబీ హటావో' నినాదంతో పేదల సంక్షేమానికి ప్రాధాన్యతనిచ్చారని, 1969లో 14 ప్రధాన బ్యాంకులను జాతీయీకరించి గ్రామీణ ప్రాంతాలు, రైతులు, పేదలు, సామాన్య ప్రజలకు బ్యాంకింగ్ సేవలు చేరువయ్యేలా చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని శ్రీహరిరావు వివరించారు. భూ సంస్కరణలు, బలహీన వర్గాల అభ్యున్నతికి చర్యలు, 20 సూత్రాల కార్యక్రమం ద్వారా పేదల జీవన ప్రమాణాలు మెరుగుపర్చేందుకు కృషి చేశారని అన్నారు.

రైతుల సంక్షేమం.. దేశ ఆహార భద్రతకు బాటలు

హరిత విప్లవానికి ప్రాధాన్యతనిస్తూ వ్యవసాయ రంగ అభివృద్ధికి, అధిక దిగుబడినిచ్చే వంగడాలు, సాగునీరు, ఎరువులు, వ్యవసాయ రుణాల విస్తరణకు ప్రభుత్వం ద్వారా ప్రోత్సాహం అందించారని గుర్తు చేశారు. దీంతో దేశం ఆహార



ధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించే దిశగా ముందడుగు వేసిందని పేర్కొన్నారు.

దేశ ఐక్యత, అంతర్జాతీయ స్థాయిలో భారత గౌరవం

1971లో బంగ్లాదేశ్ విముక్తి సమయంలో ఆమె చూపిన నాయకత్వం, దేశ రక్షణ విషయంలో తీసుకున్న ధైర్యవంతమైన నిర్ణయాలు భారతదేశ ప్రతిష్ఠను అంతర్జాతీయ స్థాయిలో పెంచాయని అన్నారు. శాస్త్ర సాంకేతిక రంగం, అణుశక్తి, అంతరిక్ష పరిశోధనలకు ఆమె అందించిన ప్రోత్సాహం దేశ ప్రగతికి బలమైన పునాది వేసిందని పేర్కొన్నారు. ఇందిరాగాంధీ జీవితం, ఆమె చేసిన త్యాగాలు, ప్రజల కోసం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని శ్రీహరిరావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆశయాలైన లౌకికవాదం, సామాజిక న్యాయం, పేదల సంక్షేమం, సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఇందిరాగాంధీకి ఘనంగా నివాళులర్పించారు.

రైతును ప్రత్యామ్ పంటల వైపు దిష్టి సాధించాలి



-జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

(తెలంగాణ పత్రిక) నవంబర్ 19 యాదాద్రి భువనగిరి:

ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో తక్కువ నీటి వినియోగంతో సాగు చేసే ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహిస్తూ, రైతులకు వాటిపై విస్తృత అవగాహన కల్పించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. గురువారం బొమ్మలరామారం మండలం చీకటి మామిడి గ్రామంలో ప్రత్యామ్నాయ పంటల సాగులో భాగంగా కూరగాయలు, ఆకు కూరల సాగును ప్రోత్సహించేందుకు నాబార్డు, గ్రామీణ మహిళా మండలి సహకారంతో దిశాలి ఎఫ్‌పీఓ ఆధ్వర్యంలో ఖేతి ఎంటర్‌ప్రైజెస్ సంస్థ తక్కువ ఖర్చుతో నిర్మించిన షేడ్‌నెట్ హౌస్‌ను జిల్లా కలెక్టర్ సందర్శించారు.ఈ షేడ్‌నెట్ హౌస్‌లో కూరగాయలు సాగు చేస్తున్న మహిళా రైతు సుజాతను కలెక్టర్ కలిసి సాగు విధానం, పెట్టుబడి ఖర్చులు, దిగుబడి, లాభాల వివరా లను అడిగి తెలుసుకున్నారు. తక్కువ ఖర్చుతో నిర్మించిన ఈ తరహా షేడ్‌నెట్ హౌస్‌ల ద్వారా మహిళా రైతులకు ఆదాయ అవకాశాలు మెరుగు పడతాయని పేర్కొంటూ, జిల్లాలో పెద్ద సంఖ్యలో లో కాస్ట్ షేడ్‌నెట్ హౌస్‌ల ఏర్పాటును ప్రోత్సహించాలని సంబంధిత అధికారులకు సూచిం చారు.అనంతరం ఉద్యాన శాఖ అమలు చేస్తున్న ఎంఐడీహెచ్ (ఎం ఐ డి హెచ్) పథకం కింద లబ్ధి పొందిన మహిళా రైతు మదిర మనమ్మ ఏర్పాటు చేసుకున్న నీటి కుంటను కలెక్టర్



సందర్శించి, నీటి నిల్వ సామర్థ్యం, సాగుకు దాని ద్వారా కలుగుతున్న ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు. నీటి వనరు లను సమర్థవంతంగా వినియోగించుకుంటూ పంట లకు అవసరమైన నీటిని అందించడంలో నీటి కుంటలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. అదేవి ధంగా రైతు సుధాకర్ రెడ్డి మల్చింగ్, డ్రిప్ ఇరిగేషన్ పద్ధతుల ద్వారా సాగు చేస్తున్న బెండ పంటను పరిశీలించి, సాగు వివరాలు, నీటి వినియోగం, పంట దిగుబడి గురించి తెలుసుకున్నారు. తక్కువ నీటితో అధిక దిగుబడులు సాధించే ఆధునిక సాగు పద్ధతులను రైతులు విస్తృతంగా అనుసరించాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు పంటల వైవిధ్యీకరణపై దృష్టి సారించాలని, నీటి పొదుపు పద్ధతులు, డ్రిప్ ఇరిగేషన్, మల్చింగ్, షేడ్‌నెట్ సాగు వంటి ఆధునిక విధానాలను అవలంబించేలా వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, ఉద్యానవన శాఖ అధికారి హేమలత , జిల్లా వ్యవసాయ అధికారి రమణా రెడ్డి,ఉద్యానవన శాఖ అధికారి, మండల వ్యవసాయ అధికారి ఎంపీడీఓ, తహసీల్దార్, గ్రామ సర్పంచ్ నాగరాజు, గ్రామీణ మహిళా మండలి అధ్యక్షురాలు విజయలక్ష్మి, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.